VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★ Regd No. H/VJ/..

విశాలాంధ్ర

706856

సంపుటి 24 సంచిక 339 | విజయవాడ 20—3—75 గురువారం | 6 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7.50	రు. 8.10
3 నెలలకు	22.50	24.30
6 నెలలకు	44.00	47.60
సంవత్సరమునకు	88.00	95.20

ఆదివారంలో సహా దినపత్రిక 25 పైసలు

నిరశనవ్రతులు ఆసుపత్రిలో చేరిక

రాజమండ్రి మార్చి 19

గత రెండు వారాలనుంచి నిరశనదీక్ష కొనసాగిస్తున్న ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్లుకు చెందిన నలుగురు కార్మికుల్లో ముగ్గురిని ప్రభుత్వఆసుపత్రిలో చేర్చారు. వారి ఆరోగ్య పరిస్థితి క్షీణించగా పోలీసులు వారిని ఆసుపత్రిలో చేర్చారు.

అధిక వేతనాలు, బోనస్, ఉద్యోగభద్రత డిమాండ్ చేస్తూ పేపర్ మిల్లు కార్మికులు నిరశనం కొనసాగిస్తున్నారు.

అమెరికా ఆయుధాల చేరవేతపై విమర్శ

అలీనదేశాలసభలో విదేశాంగమంత్రి శ్రీ చావన్ ప్రసంగం

శాంటికొరియా (హవానా), మార్చి 19

హిందూ మహా సముద్ర ప్రాంతంలోకి అమెరికా ఆయుధాలు చేరవేయటంవల్ల భారత విదేశాంగ మంత్రి శ్రీ వై.బి.చావన్ విచారాన్ని వ్యక్తం చేస్తూ డిగోగార్షియా దీవిని సైనిక స్థావరంగా అభివృద్ధి చేయటం చాలా ప్రమాదకరం, ఆందోళనకరమని చెప్పారు.

అలీన దేశాలబ్యూరో సమావేశంలో నిన్న ప్రసంగించేస్తూ అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితిని కూడ శ్రీ చావన్ సమీక్షించారు. అసంతృప్తికరమైన ఆర్థిక పరిస్థితికి కొన్ని దేశాల అర్థరహితమైన ఆయుధ పోటీకి నిధులు తరలించటం ఒక కారణమని చెప్పారు.

హిందూమహాసముద్రంపైనా, అమెరికా ఆయుధాల చేరవేతపైనా శ్రీ చావన్ అభిప్రాయాలను యుగోస్లావియా, శ్రీలంకలు బలపరిచాయి.

ఐక్యరాజ్యసమితి ప్రత్యేక జనరల్ అసెంబ్లిలో యిచ్చిన నూతన ఆర్థిక అంతర్జాతీయ విధానాన్ని అభివృద్ధి చెందిన దేశాలు తిరస్కరించటాన్ని శ్రీ చావన్ విమర్శించారు.

అలీన దేశాల మధ్య మరింత సంఘీభావం, పరస్పర సహాయం, సహకారం, అవసరమని సూచించారు. [illegible] అలాగే సాంకేతికపరిజ్ఞానాన్ని తమ మధ్య ఇచ్చిపుచ్చుకునే విషయాన్ని కూడ అలీన దేశాలు పరిశీలించాలని శ్రీ చావన్ కోరారు.

ప్రపంచ యుద్ధ ప్రమాదాన్ని తగ్గించిన సామరస్యవాతావరణం హర్షణీయమైనదని, అయితే యీ సామరస్యాన్ని అన్ని ప్రాంతాలకు విస్తరింప చేయాలని కోరారు.

పశ్చిమాసియాలో ఇజ్రాయిల్ దురహంకార, దురాక్రమణ పూరిత వైఖరి అవలంబించటం వల్ల శ్రీ చావన్ విచారం వ్యక్తం చేశారు.

జాతీయ వనరులపై పూర్తి సార్వభౌమాధికారాన్ని సంపాదించుకునేందుకు లాటిన్ అమెరికా దేశాలు చేస్తున్న ప్రయత్నాల పట్ల భారత్ సంఘీభావాన్ని ప్రకటించారు.

ఆఫ్రికాలో జాతీయ విముక్తి పోరాటాలకు భారత్ సహాయాన్ని కొనసాగిస్తుందని తెలిపారు.

ఇదీలోకం



“ఎవరికి తగినవి వారికి సప్లయి చేయగలగడమే మన 'సోషలిజం'లో ఒక పెద్ద ముందంజ”.

నాగాలాండ్‌లో తిరిగి ప్రభుత్వ పతనం?

కోహిమా, మార్చి 19

నాగాలాండ్‌లో ముగ్గురు మంత్రులతో సహా 10 మంది శాసనసభ్యులు అధికార నాగాలాండ్ నేషనలిస్టు ఆర్గనైజేషన్ నుండి ఫిరాయించారని ప్రతిపక్షయు.డి.ఎఫ్. నాయకుడు శ్రీ యస్.సి. జామీర్ వెల్లడించారు.

యు.డి.ఎఫ్.లో చేరేటట్టు 10 మంది శాసనసభ్యులు తెలియజేశారని యు.ఎన్.ఐ. కథనం.

కొత్త మంత్రుల జాబితాను గవర్నర్‌కు పంపానని శ్రీ జామీర్ చెప్పారు.

ప్రస్తుతం అధికారంలో వున్న ప్రభుత్వం మార్చి 10 న ఏర్పడింది. అప్పుడు యు.డి.ఎఫ్.కు చెందిన మంత్రులు, శాసనసభ్యులు 14 మంది పార్టీనుండి నిష్క్రమించి నాగాలాండ్ నేషనలిస్టు ఆర్గనైజేషన్‌లో చేరిన విషయం పాఠకులకు విదితమే.

బీహార్ కాంగ్రెస్ శాసనసభ్యుని సస్పెన్షన్

పాట్నా, మార్చి 19

ఇటీవల కేంద్ర మంత్రివర్గంనుండి తొలగించబడిన శ్రీ మోహన్ ధారియా వైఖరిని బలపరుస్తూ, అధిష్ఠానవర్గాన్ని విమర్శిస్తున్నందుకు బీహార్ కాంగ్రెస్ శాసనసభ్యులు శ్రీ వీరేంద్రకుమార్ పాండేను పార్టీనుండి నేడు సస్పెండ్ చేశారు.

రాయలసీమ ప్రాంత సమగ్ర అభివృద్ధికి చర్యలు

కమ్యూనిస్టుపార్టీ నాయకుల సమావేశం డిమాండ్

హైదరాబాద్, మార్చి 19

రాయలసీమ ప్రాంత సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతానికిచెందిన కమ్యూనిస్టుపార్టీ ముఖ్యనాయకుల సమావేశం డిమాండ్ చేసింది.

ఈనెల 15, 16 తేదీలలో కడపలో జరిగిన ఈ సమావేశానికి రాయలసీమజిల్లాల కమ్యూనిస్టు సమితుల కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం తరఫున శ్రీయుతులు తమ్మారెడ్డి సత్యనారాయణ (కార్యదర్శి) గిరిప్రసాద్ (సహాయ కార్యదర్శి) బి. ఎల్లమందారెడ్డి, వై. విజయకుమార్, దాసరి నాగభూషణరావు, ఎం.వి.ఎస్. చక్రవర్తి, కె. యల్. మహేంద్ర, వంకా సత్యనారాయణ హాజరయ్యారు. పార్టీ కేంద్రకార్యదర్శివర్గ సభ్యులు శ్రీ రాజశేఖరరెడ్డి, కార్యవర్గ సభ్యులు డాక్టరు రాజబహదూర్ గౌడ్ కూడా సమావేశానికి హాజరయ్యారు.

రైతు, యువజన సమస్యలను వివరించటానికి ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు పూల సుబ్బయ్య, ఎస్. సుధాకరరెడ్డి హాజరయ్యారు.

రాయలసీమ ప్రాంతంలో ఇరిగేషన్, పారిశ్రామిక తదితర రంగాల అభివృద్ధి సమస్యపై ప్రదేశ్ కార్యవర్గ సభ్యులు శ్రీ సి.కె. ఆదినారాయణరెడ్డి రూపొందించిన పత్రంపై సమావేశం చర్చించింది.

రాయలసీమ ప్రాంతంలో వర్షపాతం చాలా తక్కువగా ఉంటుంది. తరుచూ కరువులు సంభవిస్తుంటాయి. ప్రాముఖ్యతా ప్రాతిపదికపై ఈ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

శ్రీశైలం ప్రాజెక్టును బహుళార్థ సాధక ప్రాజెక్టుగా త్వరగా పూర్తి చేయాలి.

(మిగతా 6 వ పేజీలో)

శాసనమండలిలో స్టాంపులకుంభకోణం సమస్య ప్రస్తావన

హైదరాబాద్, మార్చి 19

భూగరిష్ట పరిమితి చట్టం నుండి తప్పించుకోడానికి జరిగిన నాన్-జ్యుడిషియల్ స్టాంపుల కుంభకోణాన్ని శాసనమండలిలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై.వి. కృష్ణారావు జీరో అవర్‌లో ప్రస్తావించారు.

ఇలాంటి కుంభకోణాలు గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్నట్లు తెలుస్తుందని, సమగ్ర విచారణ జరిపించాలనికోరారు.

రెవెన్యూ మంత్రి శ్రీ నరసారెడ్డి సమాధానమిస్తూ ఈ సంఘటనపై స్పెషల్ బ్రాంచ్ సి.ఐ.డి.తో సమగ్ర విచారణ గావిస్తామని తెలిపారు. జిల్లాలలో యిలాంటివి జరుగకుండా చర్యలు తీసుకుంటున్నామని, స్పెషల్ ఆఫీసర్లు ప్రతి జిల్లాలో పరిశీలన జరుపుతారని చెప్పారు.

జనసంఘ్ సభ్యులు శ్రీ ఎల్. ఎన్. రాజు కృష్ణానదిలో నిన్న జరిగిన బోటు ప్రమాదం గూర్చి ప్రస్తావించారు.

ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించి చనిపోయినవారి కుటుంబాలకు సహాయపడుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు సమాధానమిచ్చారు.

గుంటూరు మహిళా కాలేజీలో ఖాళీ పోస్టులు

హైదరాబాదు, మార్చి 19

గుంటూరు ప్రభుత్వ మహిళా కాలేజీలో ఐదు జూనియర్ లెక్చరర్ల పోస్టులు ఖాళీగా వున్నాయని నేడు శాసనసభలో శ్రీమతి డి. ఇందిరకు విద్యాశాఖామంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావు చెప్పారు.

ఈ ఖాళీలను పార్టుటైం లెక్చరర్లతో నింపామని, విద్యార్థులకు అసౌకర్యంలేదని ఆయన అన్నారు.

ఈ పోస్టులు ఖాళీగా వుండటానికి కారణాలు తెలుపుతూ యిందులో నియామకానికి ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజి అభ్యర్థులను పంపవలసి వుంటుందని కాని తమవద్ద అటువంటి అభ్యర్థులు లేరని ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజి తెలిపిందని మంత్రి వివరించారు.

అటువంటప్పుడు పార్టుటైమ్ లెక్చరర్లను పర్మనెంటు ఎందుకు చేయరని సభ్యులు ప్రశ్నించారు. ఈ పోస్టుల భర్తీ ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజి నుండి వచ్చిన అభ్యర్థుల ద్వారా మాత్రమే జరగాలని, మరోసారి ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజి నుండి అనుకూల సమాధానం వచ్చినచో సభ్యుల సూచనను పరిశీలిస్తానని మంత్రి చెప్పారు.

విశాఖ ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణానికి రాష్ట్రం కృషి

హైదరాబాదు, మార్చి 19

విశాఖ పట్టణం ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శాయశక్తులా కృషిచేస్తుందని ముఖ్యమంత్రి వెంగళరావు, పరిశ్రమల మంత్రి ఆసిరెడ్డి నేడు శాసనసభలో హామీ యిచ్చారు.

శ్రీ ఎస్. వెంకటరత్నం (సి.డి.) ఈ అంశాన్ని లేవనెత్తుతూ విశాఖ ఉక్కుఫ్యాక్టరీకి కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించటం జరగలేదన్నారు.

పరిశ్రమలమంత్రి సభను తప్పుతోవ పట్టిస్తున్నారన్నారు. విశాఖ ఫ్యాక్టరీకి 1974-75 లో రు. 2 కోట్లు, 1975-76 లో 90 లక్షలు కేటాయించటం జరిగిందని పరిశ్రమలమంత్రి ఆసిరెడ్డి తెలిపారు. తాను సభను తప్పుతోవ పట్టించలేదని ఆయన అన్నారు.

ప్రజాప్రతినిధులపై హింసాకాండకు ఖండన

రాష్ట్ర శాసనసభ తీర్మానం

హైదరాబాద్, మార్చి 19

ప్రజా ప్రతినిధులకు వ్యతిరేకంగా ఉద్దేశించిన హింసాకాండను ఆంధ్రప్రదేశ్ శాసనసభ నేడొక తీర్మానంలో ఖండించింది.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఈ తీర్మానాన్ని సభలో ప్రతిపాదించారు.

నిన్న ప్రధాని సాక్ష్యమిస్తున్న సందర్భంగా అలహాబాద్ హైకోర్టులోకి పిస్తోలుతో ఒక వ్యక్తి ప్రవేశించిన ఘటనను ప్రస్తావిస్తూ ప్రధాని శ్రీమతి గాంధీకి ఎలాంటి ప్రమాదం జరగనందుకు తీర్మానంలో హర్షం వ్యక్తంచేశారు.

అలహాబాద్ హైకోర్టు ఘటన దేశానికంతటికీ ఆందోళన కలిగిస్తున్నదని యిటీవల దేశంలో హింసాకాండ పెచ్చరిల్లిందని, మంత్రి మిశ్రాహత్య యిందుకు నిదర్శనమని శ్రీ వెంగళరావు అన్నారు. ప్రజాస్వామ్యంలో అభిప్రాయభేదాలుండడం సహజమేనని, వ్యక్తులపై హింసాకాండకు దిగడం ప్రమాదకరం. ఆ ధోరణులను ఖండించాలి అని ఆయన అన్నారు.

శ్రీ కృష్ణ

అంతకు ముందు ప్రశ్నోత్తరాల సమయం ముగియగానే కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ లేచి నిన్న అలహాబాద్ హైకోర్టులో జరిగిన ఘటనను స్పీకర్ దృష్టికి తెచ్చారు.

హైకోర్టు ఆవరణలో ఒక వ్యక్తి పిస్తోలుతో ప్రవేశించిన ఘటన యావత్ దేశాన్ని కలవర పరిచిందని ఇటువంటి ప్రారంభమైన రాజకీయ హత్యలు దేశ ప్రజాతంత్ర వ్యవస్థకే ప్రమాదకరమైనవని ఆయన హెచ్చరించారు.

ఈ ఫాసిస్టు ధోరణులను మొగ్గలోనే తుంచివేయాలన్నారు.

ఎ. శ్రీరాములు, ఎన్. శ్రీనివాసులురెడ్డి, ఓంకార్, ఎ. జనార్ధనరెడ్డి, సలావుద్దీన్ ఒవైసీ, శ్రీమతి ఈశ్వరీబాయి, టి.కె.టి. వరదరామానాయుడు, ప్రభృతులు ప్రసంగిస్తూ తీర్మానాన్ని బలపరచారు.

ప్రధాని సాక్ష్యం ముగింపు

అలహాబాదు హైకోర్టులో

అలహాబాదు, మార్చి 19

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అలహాబాదు హైకోర్టులో నేడు రెండవరోజు గం. 11.30 లకు తన వాఙ్మూలాన్ని ముగించారు. సరిగ్గా గం. 10.00 లకు ఆమె కోర్టుకు హాజరయ్యారు.

రాజ్‌నారాయణ్ తరఫు లాయరు శ్రీశాంతిభూషణ్ గంటన్నరసేపు క్రాస్ పరీక్ష జరిపారు. ఆమె నిన్న ఐదుగంటలు వాఙ్మూలం యిచ్చారు.

1971 ఏప్రిల్‌లో దాఖలు చేయబడిన ఈ ఎన్నికల కేసు యిప్పుడు ముగింపు దశకు చేరుకుంది.

కొన్ని పత్రాలను అడ్మిట్ చేసుకునే విషయమై శ్రీ జగన్ మోహన్‌లాల్ కోర్టు తిరిగి ఏప్రిల్‌లో జరగనున్నందున అప్పుడు పరిశీలిస్తారు.

తర్వాత తీర్పు ఎప్పుడు చెప్పేదీ తేదీలను కోర్టు ప్రకటిస్తుంది.

రాజ్‌నారాయణ్ తరఫున 60 మంది సాక్షులను శ్రీమతి ఇందిరాగాంధీ తరఫున 37 మంది సాక్షులను కోర్టు విచారణ జరిపింది.

ఈ నాలుగు సంవత్సరాలలో ముగ్గురు న్యాయమూర్తులు 1972 ఏప్రిల్‌లో పదవీ

(మిగతా 2 వ పేజీలో)

బెనారస్ యూనివర్శిటీ వ్యవహారాలపై

పార్లమెంటరీ కమిటీ విచారణకు ప్రభుత్వ తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 19

బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం వ్యవహారాలపై పార్లమెంటరీ కమిటీ విచారణ జరిపించాలని పార్లమెంటు ఉభయ సభలలో ప్రతిపక్షాలు చేసిన డిమాండ్‌ను ప్రభుత్వం తిరస్కరించింది.

విద్యార్థుల ఆందోళన కారణంగా మార్చి 14 నుండి విశ్వ విద్యాలయాన్ని మూసివేసినందువల్ల ఏర్పడిన పరిస్థితులపై ఉభయ సభలలో సావధాన తీర్మానాలపై చర్చ సందర్భంగా సభ్యులు పై విధంగా డిమాండ్ చేశారు.

రాజ్యసభలో విద్యాశాఖ మంత్రి శ్రీ నూరుల్ హసన్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం వ్యవహారాలలో రాజకీయ పార్టీలు జోక్యం చేసుకుంటున్నాయని అన్నారు. రాజకీయాలనుండి విద్యా సంస్థలను దూరంగా వుంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సాధారణ పరిస్థితులు ఏర్పడటానికి విద్యార్థులపై తమపలుకుబడిని ఉపయోగించాలని పార్లమెంటు సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ ప్రకాశవీరశాస్త్రి మరి ఐదుగురి సావధాన తీర్మానానికి సమాధానం చెబుతూ ఆయన పైవిధంగా అన్నారు.

యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ నియంతృత్వ వైఖరిని, పక్షపాతం వైఖరిని అవలంబిస్తున్నారని, అందుచేత ఆయనను తొలగించాలని కమ్యూనిస్టేతర ప్రతిపక్ష సభ్యులు కోరారు.

వైస్ ఛాన్సలర్ శ్రీ కె. యల్. శ్రీమాలి ప్రముఖ విద్యావేత్త అని మంత్రి సమాధానం చెప్పారు. క్రమశిక్షణను కాపాడే విషయంలో, సక్రమంగా చదువును కొనసాగించటానికి ఆయన తీసుకొనే చర్యలను ప్రభుత్వం పూర్తిగా బలపరుస్తున్నదని అన్నారు.

వైస్ ఛాన్సలర్‌ను తొలగించాలని శ్రీయుతులు ప్రకాశవీరశాస్త్రి (జనసంఘ్), లోక్‌నాథ్ మిశ్రా (బి.యల్.డి.), మాథ్యూ కురియన్ (మార్క్సిస్టు)లు కోరారు.

కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ భూపేష్ గుప్తా మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో అల్లర్లకు మతతత్వ శక్తులే కారణమని అన్నారు.

జనసంఘ్, ఆర్.యస్.యస్.లు విద్యార్థులలో అశాంతిని, మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నాయని అన్నారు. ఈ విషయంలో మార్క్సిస్టుపార్టీ, జనసంఘ్, ఆర్.యస్.యస్.లతో చేతులు కలుపుతున్నదని విమర్శించారు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ హెచ్.డి. మాలవ్యా మాట్లాడుతూ యూనివర్శిటీలో అల్లర్లకు ఆర్.ఎస్.ఎస్, జనసంఘ్‌లే కారణమని అన్నారు.

లోక్‌సభలో

లోక్‌సభలో విద్యాశాఖ స్టేట్‌మంత్రి శ్రీ డి.పి. యాదవ్ విశ్వవిద్యాలయ వ్యవహారాలపై పార్లమెంటరీ దర్యాప్తును తిరస్కరించారు.

శ్రీయుతులు వాజపేయ్, జగన్నాథరావు జోషి (జనసంఘ్), నూరుల్ హుదా (మార్క్సిస్టు)లు వైస్ ఛాన్సలర్ చర్యలను విమర్శించారు.

పోలీసు కస్టడీకి గోవిందమిశ్రా

అలహాబాద్, మార్చి 19

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి సాక్ష్యం యివ్వటానికి వచ్చిన సందర్భంగా నిన్న అలహాబాద్ హైకోర్టు వద్ద అరెస్టు చేయబడిన స్థానిక జర్నలిస్టు శ్రీ గోవింద మిశ్రాను నాలుగు రోజులపాటు పోలీసు కస్టడీలో వుంచవలసిందిగా అడిషనల్ జుడిషియల్ మేజిస్ట్రేటు ఉత్తర్వు చేశారు.

ఇది ఇలా వుండగా శ్రీ గోవిందమిశ్రాను సి.ఐ.డి. అధికార్లు సి.బి.ఐ. అధికారులు యితరులు విచారిస్తున్నారు.

నేటి మధ్యాహ్నం యిక్కడికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ హెచ్.ఎన్. బహుగుణ పోలీసు ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా సంప్రదింపులు జరిపారు.

మిశ్రా యింటిని, ఆయన ప్రెస్‌ను నేడు సోదా చేసి అనేక పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మిశ్రా యింటిలో వున్న టెలిఫోనిక్ ట్రాన్స్‌మిషన్ సెట్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు.

ఆత్మ రక్షణ కోసమే తాను పిస్తోలును వుంచుకున్నానని శ్రీ మిశ్రా తెలియజేస్తున్నారు.

సీనియర్ పోలీసు సూపరింటెండెంటు శ్రీ బి.ఎస్. బేడి విలేకరులతో మాట్లాడుతూ లక్నోనుండి ప్రత్యేక విచారణ బృందం వస్తున్నదని అన్నారు.

శ్రీ మిశ్రా పిస్తోలు లైసెన్సుకోసం దరఖాస్తు చేశారని, అయితే లైసెన్సు తిరస్కరించడంతో స్థానిక "గూండామండి" రు. 60 లకు పిస్తోలును కొనుగోలు చేశారని అన్నారు.

తనకు ప్రెస్‌కార్డు లేదని, పత్రికలో ప్రచురించటానికి ప్రధాని సాక్ష్యాన్ని వినేందుకు కోర్టుకు వెళ్ళానని శ్రీ మిశ్రా చెప్పాడని ఆయన అన్నారు.

నేడు కోర్టువద్ద పెద్దఎత్తున భద్రతా ఏర్పాట్లు చేశారు.

కోర్టులో ప్రవేశించేముందు ప్రతి ఒక్కరిని భద్రతా సిబ్బంది పరీక్షించింది.

ప్రధాని ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, మార్చి 19

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అలహాబాద్ నుండి నేడిక్కడికి తిరిగి వచ్చారు.

శ్రీ అచ్యుత మీనన్ తిరస్కృతి

ప్రతిపక్షాల వాదనకు

తిరువనంతపురం, మార్చి 19

కేరళ శాసనసభలో ప్రభుత్వం మెజారిటీని కోల్పోయిందన్న, శాసనసభ సమావేశాలను బహిష్కరిస్తున్న అయిదు ప్రతిపక్షాల వాదనను ముఖ్యమంత్రి శ్రీ అచ్యుత మీనన్ తిరస్కరించారు.

శాసనసభలో అన్ని ఎత్తుగడలను అవలంబించి విఫలమైన ఈ పార్టీలు ప్రస్తుతం దయనీయమైన, హాస్యాస్పదమైన పరిస్థితిలో పడ్డాయని అన్నారు.

అయిదు పార్టీలు గవర్నర్‌ను కలుసుకొని మెమొరాండం అందచేసిన తరువాత కొద్ది గంటలలోనే శ్రీ అచ్యుతమీనన్ ఒక ప్రకటనచేస్తూ పై విధంగా తెలిపారు.

నంబూద్రిపాద్ శాశ్వత వివాదం

మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీనంబూద్రిపాద్ శాశ్వత వివాదాన్ని తిరిగి కల్గిస్తున్నారని అన్నారు. శాసనసభలో ఓటింగులో ప్రభుత్వానికి అనుకూలంగా 59 ఓట్లు, వ్యతిరేకంగా 8 ఓట్లు వచ్చాయని, ఇక మంత్రివర్గం రాజీనామాచేయాలన్న డిమాండ్‌కు ఎలా ప్రాతిపదిక అయిందో బోధపడటంలేదని అన్నారు.

నేడు శాసనసభకు హాజరుకాని ఆరుగురు ముస్లిం లీగ్ సభ్యులను, ముగ్గురు సిండికేట్ సభ్యుల ఓట్లను ఈ అయిదు ప్రతిపక్షాల సభ్యుల ఓట్లతో కలపాలని శ్రీనంబూద్రిపాద్ కోరుతున్నారని అన్నారు.

ఇది చాలా వింత సూత్రమని అన్నారు. ప్రభుత్వాన్ని ఓడించగలమన్న ధైర్యం వుంటే సభకు హాజరై బలాబలాలను ఎందుకుతేల్చుకోరు అని అచ్యుతమీనన్ ప్రశ్నించారు.

గవర్నరుకు ప్రతిపక్షాల మెమోరాండం

మెజారిటీ కోల్పోయినందున శ్రీ అచ్యుత మీనన్ మంత్రి వర్గాన్ని రద్దు చేయాలని అయిదు ప్రతిపక్ష పార్టీలు గవర్నర్‌కు

(మిగతా 2వ పేజీలో)

రైతుకు గిట్టుబాటు ధర చెల్లింపుపై

ప్రత్తి కార్పొరేషన్ అధికారితో చర్చలు నేడే

శాసనసభలో వ్యవసాయమంత్రి వెల్లడి

హైదరాబాద్ మార్చి 19

ప్రత్తి పండించిన రైతులకు గిట్టుబాటైన ధరను చెల్లించటానికి వ్యవసాయశాఖ అధికారులు రేపు ముఖ్యమంత్రిసమక్షంలో ప్రత్తి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌తో చర్చలు జరుపబోతున్నట్లు వ్యవసాయశాఖామంత్రి శ్రీ చొక్కారావు నేడిక్కడ శాసనమండలిలో తెలియజేశారు.

కమ్యూనిస్టుసభ్యులు శ్రీ వై.వి. కృష్ణారావు, కాంగ్రెస్ సభ్యులు శ్రీ ప్రగడ కోటయ్య ప్రవేశ పెట్టిన తీర్మానానికి సమాధానంగా మంత్రి పై విషయం వెల్లడించారు.

గత ఆదివారంనాడే కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ సమక్షంలో ప్రత్తి కార్పొరేషన్ అధికారులతో చర్చించవలసి ఉండిందని, అనివార్య కారణాలవల్ల మంత్రి హైదరాబాద్ కార్యక్రమం వాయిదాపడిందని తెలిపారు.

ప్రత్తి రైతులకు అధిక ధరను చెల్లించటానికై చర్చలు జరుపటానికి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బొంబాయి నుండి విచ్చేస్తున్నట్లు, తర్వాత ముఖ్యమంత్రి కూడా ఢిల్లీ వెళ్ళి అక్కడి వారితో సంప్రదిస్తారని శ్రీ చొక్కారావు తెలిపారు.

అంతకుముందు శ్రీ వై.వి. కృష్ణారావు ప్రసంగిస్తూ మార్కెట్ రేటుతో ప్రత్తి కార్పొరేషన్ ప్రత్తిని కొనుగోలు చేస్తే కార్పొరేషన్ [illegible] స్థానిక వర్తకుల లేదా అని ఆయన ప్రశ్నించారు.

గోల్డెన్ టుబాకో కార్మికుల సమ్మె

గుంటూరు, మార్చి 19

ఆంధ్రప్రదేశ్ గోల్డెన్ టుబాకోవర్కర్స్ అండ్ స్టాఫ్ యూనియన్ ఆధ్వర్యాన ఈనెల 14 నుండి గుంటూరు, కందికర్ల, గణపవరం, చిలకలూరిపేట, మార్టూరు, మేదరమెట్ల, సింగరాయకొండ బ్రాంచీలలో 7 వేలమంది కార్మికులు, ఉద్యోగులు సమ్మె కొనసాగిస్తున్నారు.

కార్మికులు గతంలో సాధించుకున్న హక్కులను హరించేందుకు కంపెనీ మేనేజిమెంటు ప్రయత్నిస్తున్నందున యీసమ్మెకు పూనుకున్నారు.

మేనేజిమెంటు 75 సీజన్‌లో ఫిబ్రవరి 24 నుండి పనిని కొన్ని బ్రాంచీలలో ప్రారంభించింది. వారం రోజుల తర్వాత సింగరాయకొండ, మేదరమెట్ల, చిలకలూరిపేట బ్రాంచీలలో నిలుపుదల చేసింది.

మార్టూరు బ్రాంచీలో మార్చి 18 వరకు పనిని ప్రారంభించలేదు. గతంలోసాధించుకున్న పండుగ సెలవుల కూలి ఎగవేయ పెట్టేందుకు శివరాత్రి ముందు రోజున కొన్ని బ్రాంచీలు కట్టివేశారు.

మొదటనుండి పండుగ సెలవుగా పరిగణించబడుతున్న గోల్డెన్ టుబాకో కంపెనీ 'ఫౌండేషన్ డే'కు యాజమాన్యం స్వస్తి చెప్పింది.

ఇది గాక సింగరాయకొండ గణపవరం, గ్రీడింగ్ ఫ్యాక్టరీల్లో చేయవలసిన పనిని ఇతర కంపెనీల గ్రీడింగ్ ఫ్యాక్టరీలలో చేయిస్తున్నారు.

కార్మికులకు పనిరోజులు తగ్గించేందుకు వ్యాపారులవద్ద గ్రేడ్ చేసిన పొగాకును 74 సంవత్సరపు బేళ్ళను కొంటున్నారు.

పేరుభొట్లపాలెం డిప్‌కట్ కుంభకోణం

సి.బి.ఐ. విచారణకు శాసనమండలిలో మంత్రి తిరస్కృతి

హైదరాబాద్, మార్చి 19

పేరుభొట్లపాలెం డిప్‌కట్ కుంభకోణంపై సి.బి.ఐ. విచారణకై శాసనమండలిలో కాంగ్రెస్ వారితోసహా అనేక మంది సభ్యులు చేసిన డిమాండ్‌ను నేడు నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ పి. కృష్ణమూర్తి నాయుడు తిరస్కరించారు.

విచారణ నివేదికపై జరిగిన చర్చకు ఆయనే సమాధానమిస్తూ విచారణ కమిషన్ ఎవరి మీద కొన్ని అపకీర్తులు బైట పెట్టిందో అలాంటి అధికారుల నుండి సమాధానాల కోసం ప్రభుత్వం వేచివుందన్నారు. సమాధానాలు రాగానే చర్య తీసుకోబడుతుందన్నారు.

విచారణ కమిషన్ చూపించిన లోపాలను, సూచనలను ప్రభుత్వం గుర్తించిందని, తిరిగి అవి జరగకుండా చూస్తుందని ఆయన సభ్యులకు హామీ యిచ్చారు.

చర్చ సందర్భంగా, నిజమైన నేరస్తులను బైటపెట్టేందుకు సభా కమిటీ, లేదా సి.బి.ఐ. విచారణ జరగాలని సభ్యులు డిమాండ్ చేశారు.

బాధ్యతతమదేనని శ్రీసిద్దారెడ్డి

చర్చలో పాల్గొంటూ పేరుభొట్లపాలెం డిప్‌కట్ పనుల బాధ్యత తనదేనని మాజీ నీటి పారుదల మంత్రి శ్రీ ఎస్. సిద్దారెడ్డి అన్నారు.

ప్రకాశంజిల్లా దర్శికి సాగర్ నీరు అందించే లక్ష్యంతోనే పేరుభొట్లపాలెం డిప్‌కట్ పనిని ప్రభుత్వం చేపట్టిందని ఆయన అన్నారు.

అలాంటి కరువు ప్రాంతానికి నీటి సరఫరా చేసేందుకు నిర్ణయం జరిగిందని గర్వంగా చెబుతున్నానన్నారు

డిప్‌కట్‌కు సంబంధించి తీసుకున్న నిర్ణయాలకు పూర్తి బాధ్యతతానే వహిస్తున్నానని, ఈ విషయంలో మరొకరిని బలిపశువును చేయాలని ప్రభుత్వం ప్రయత్నించడంలేదని అన్నారు.

బోటు ప్రమాదంపై దర్యాప్తు కమిషన్

ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 19

గత సోమవారం గుంటూరువద్ద కృష్ణా నదిలో జరిగిన బోటు ప్రమాదంపై రెవెన్యూ బోర్డు సభ్యునితో దర్యాప్తు కమిషన్‌ను నియమించామని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు శాసనసభలో వెల్లడించారు.

మార్క్సిస్టు సభ్యులు శ్రీ ఓంకార్ 311 నిబంధనక్రింద యిచ్చిన నోటీసుకు సమాధానమిస్తూ ఆయన పై విషయంతెలిపారు.

ప్రమాదం సమాచారం తెలుపుతూ బోటు సరైన కండిషన్‌తో లేకపోవడం, ఓవర్ లోడు, ఏమైపోతుందోనన్న భయోత్పాతం కారణాలుగా ప్రమాదం సంభవించిందన్నారు.

తనకి, వార్త తెలియగానే ప్రమాదస్థలానికి వెళ్ళి సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించవలసిందిగా ఎక్సైజ్ మంత్రి పురుషోత్తమరెడ్డిని కోరానన్నారు. చనిపోయిన వ్యక్తుల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రు.1000 ఎక్స్‌గ్రేషియా చెల్లించవలసిందిగా ఆయన జిల్లా కలెక్టరును కోరానన్నారు.

ప్రమాద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సాధ్యమైనంత సహాయం చేస్తుందన్నారు.

వెంటనే విచారణ ప్రారంభించవలసిందిగా సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటును కోరడం జరిగిందని అయితే అన్ని అంశాలను క్షుణ్ణంగా తెలుసుకునేందుకుగాను రెవిన్యూబోర్డు సభ్యునితో దర్యాప్తు కమిషన్‌ను నియమించామని శ్రీ వెంగళరావు అన్నారు.

శ్రీ వాగిరెడ్డి విజ్ఞప్తి

గురజాల, మార్చి 19

గొట్టిముక్కలవద్ద పడవ ప్రమాదంలో మరణించినవారి కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని శాసనసభ్యులు శ్రీ యం. వాగిరెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రమాదంలో మరణించిన 33 మందిలో ఎక్కువమంది వ్యవసాయకూలీలే. పల్నాడు తాలూకాలో మిరపకాయల కూలిచేసుకొని తెలంగాణా వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలను చేపట్టాలని ఆ ప్రకటనలో శ్రీ వాగిరెడ్డి కోరారు.

మృతుల సంఖ్య 33 కు పెరుగుదల

హైదరాబాద్, మార్చి 19

సోమవారంనాడు కృష్ణానదిలో బోటు మునిగిన విషాద సంఘటనలో మృతిచెందిన వారి సంఖ్య 33 కు పెరిగినట్లు విచారణకు వెళ్ళిన ఎక్సైజ్ మంత్రి శ్రీ పి. పురుషోత్తం రెడ్డి ముఖ్యమంత్రికి సమాచారం అందజేశారు.

విదేశాలకు భారత్ ఇంజనీర్‌చే అణుకర్మాగార డిజైన్ల అమ్మకం

లోక్‌సభలో ఇంధనశాఖ మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 19

అణు కర్మాగార డిజైన్లను అమెరికా, పశ్చిమ జర్మనీలవంటి దేశాలకు అమ్ముతున్న భారతీయ యువ ఇంజనీర్ శ్రీ వీరేంద్ర కుమార్ భల్లాతో అణుశక్తి కమిషన్ ఇంజనీర్ సంప్రదిస్తున్నారని ఇంధనశాఖ మంత్రి శ్రీ కె.సి. పంత్ నేడు లోక్‌సభకు తెలియ చేశారు.

శ్రీ భల్లాతో కమిషన్ ఇంజనీరు మాట్లాడిన తర్వాతనే ఆయన చేస్తున్న పని స్వభావాన్ని, అమ్ముతున్న వాటిని తెలుసుకోవటం సాధ్యమవుతుందని శ్రీ పంత్ తెలిపారు.

పత్రికల వార్త ప్రకారం ఢిల్లీలో నివసిస్తున్న శ్రీ భల్లా అణుశక్తి కమిషన్‌లో ఎప్పుడు పని చేయలేదన్నారు ఆయాదేశాలకు ఆసక్తిలేని సమాచారంపై ఆధారపడి శ్రీ భల్లా పని చేస్తున్నట్లు పత్రికలు ప్రకటించాయి.

అమెరికాలో ఇంటి అద్దెలు విపరీతంగా వున్నందున ఢిల్లీలో వుండే పనిచేయటం లాభసాటి అని శ్రీ భల్లా స్వయంగా చెప్పారని పత్రికలు తెలిపాయి.

కొత్త పోస్టాఫీసులపై నిషేధం పరిశీలన

కొత్త పోస్టాఫీసులను ప్రారంభించటంపై ప్రస్తుతం వున్న నిషేధాన్ని సమీక్షించటం జరుగుతుందని కమ్యూనికేషన్ల శాఖ మంత్రి శ్రీ యస్. డి. శర్మ లోక్‌సభలో చెప్పారు.

ఈనెల ఆఖరులోగా సమీక్ష కమిటీ నివేదిక అందవచ్చునన్నారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ కొండ ప్రాంతాలకు, వెనుకబడిన ప్రాంతాలకు యీ నిషేధం వర్తించదని తెలిపారు.

అనేక పోస్టాఫీసులకు పెద్ద మొత్తంలో వచ్చిన నష్టాన్ని దృష్టిలో వుంచుకొని యీ సమీక్ష చేయటం జరుగుతుంది.

ప్రజలు ఎక్కువ ఉత్తరాలు రాసే విధంగా ప్రోత్సహించటంద్వారా, సేవింగ్స్ అకౌంట్లను ప్రారంభించేటట్లు చేయటం ద్వారా మాత్రమే నష్టం పూడ్చుకోవటం సాధ్యమవుతుందన్నారు.

విశాలాంధ్ర

1975 మార్చి 20 గురువారం

స్టాంపుల కుంభకోణం

నీతి, అవినీతి, ధర్మం, అధర్మం, న్యాయం అన్యాయం మంచి, చెడుల మధ్య తారతమ్యాలు అంటూ ఎంత ప్రచారం చేసినా వర్గ ప్రయోజనాలు పరిరక్షించుకోవలసి వచ్చినప్పుడు భూస్వామ్య శక్తులు వాటి విలువలను మార్చుకుంటారో, చట్టాలను సైతం ఉల్లంఘించేందుకు ఎంతటి నీచకృత్యాలకు పాల్పడగలవో ఎన్ని ఉదాహరణలైనా పేర్కొనవచ్చు. స్టాంపుల కుంభకోణం ఒక తాజా ఉదాహరణ.

భూసంస్కరణల చట్టం 1971 జనవరి 24 వ తేదీ నుంచి అమలులోకి వచ్చింది. చట్టం పరిధినుండి తప్పించుకోవాలి. ఆస్తి దక్కించుకోవాలి. మార్గం ఏమిటి? ఏ పద్ధతి అనుసరించాలి?

భూసంస్కరణలను వమ్ము చేయటం భూస్వామ్య శక్తుల తొలి నాటి లక్ష్యం. చట్టంలో ఏమైనా లోపాలు ఉన్నవేమో పరిశీలించారు. ఆ తరువాత రాజ్యాంగంలోని అంశాలకు భూసంస్కరణల చట్టంలోని అంశాలకు మధ్య వైరుధ్యాల కొరకు గాలించారు. రాజ్యాంగరీత్యా చట్టాన్ని చెల్లకుండా చేసేందుకు కోర్టులకు ఎక్కారు. కోర్టుల తతంగం ఎప్పటికి ముగుస్తుందో, తీర్పు ఎలా ఉంటుందో ఉండే అనుమానాలు [illegible] అందుచేత ఇంకా ఏ ఇతర పద్ధతులు అనుసరించాలి. ఆస్తి అయినా భూమి కోల్పోవటం భూస్వామ్య శక్తులకు ఊహించలేని విషయం. ఊహించినా భరించ శక్యంకానిది. కనుక భూస్వాములు కొంతమంది తమ భార్యలకు విడాకులు ఇచ్చారు. స్త్రీ గౌరవం, స్త్రీ పాతివ్రత్యం, శీల సౌశీల్యం, సుగుణాలు అన్నింటిని మంటగలిపే వాఙ్మూలాలు ఇచ్చుకున్నారు. ఏమైనా విడాకులు పుచ్చుకున్నారు. కావలసిన ఆస్తి దక్కింది. బిడ్డలను దత్తు తెచ్చుకున్నారు. బినామీ ట్రాన్సఫర్లు చేశారు. పంట భూములను ఉప్పుకొటార్లుగా మార్చారు. ఇదంతా భూమిని దక్కించుకునేందుకు. అయినా సమాజంలో వీరే పెత్తందార్లు గౌరవనీయులుగా పరిగణింపబడుతున్నారు. ఇంత చేసినా వారి ముఖాలలో ఎక్కడా సిగ్గుపడిన లక్షణం ఒకటీ కన్పించదు.

ఇప్పుడు స్టాంపుల కుంభకోణం బయటపడింది. 1971 జనవరి 24 నుండి భూసంస్కరణల చట్టం అమలులోకి వచ్చింది. కనుక అంతకుముందు తేదీ వేసి పొలాల విక్రయం, బదలాయింపులకు సంబంధించిన ఒప్పందాలు జరిపినట్లుగా చూపి భూమి దక్కించుకోవాలి దీనికి గాను స్టాంపు అమ్మకందార్లు దొంగ సంతకాలు, రిజిస్ట్రేషన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ దొంగ స్టాంపులు, దొంగ నాన్-జ్యుడిషియల్ స్టాంపులు అమ్మకం ఒక పెద్ద వ్యాపారంగా జరిగింది. రు 2-50 పై విలువచేసే స్టాంపులను వెయ్యి రూపాయల వరకు అమ్మి రు 20 లక్షల సొమ్ము చేసుకున్నట్లు తెలుస్తోంది. భూస్వాములకు కావలసింది వెనక తేదీలు వేసిన స్టాంపులు దానికి కొన్ని వందలు, వేలు ఖర్చు పెట్టటం సమస్యగాదే కాదు.

ఇది చట్టాన్ని ఘాతుకంగా ఉల్లంఘించటమే. ఏ పదవిలో ఉన్నా, సమాజంలో ఎంతటి ప్రతిష్టతో బ్రతుకుతూవున్నా ఎవరైనా యీ నీచకార్యంలో పాల్గొన్నారని రుజువయితే నిర్దాక్షిణ్యంగా శిక్షించవలసిందే. నిందితులు నిందితులే.

భూసంస్కరణల చట్టం అమలు వాయిదా పడుతూ వచ్చింది. డిక్లరేషన్ ఫైలు చేసేందుకు కాలపరిమితి పెంచటం జరిగింది. వీటన్నింటిని భూస్వామ్యశక్తులు, వారి ఏజెంట్లు వినియోగించుకొంటున్నారు. ప్రభుత్వానికే చిత్తశుద్ధి ఉంటే నిందితులు ఏ స్థాయిలో ఉన్నా వారిని చట్టం ప్రకారం శిక్షించటానికి తక్షణ చర్యలు తీసుకోవాలి.

వికారాబాదు విద్యార్థుల ప్రదర్శన

హైదరాబాదు, మార్చి 8

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాల సరఫరాను నిరసనగా ఈనెల 18న వికారాబాదు కాలేజి విద్యార్థులు 1300 మంది నిరసన సమ్మె చేశారు.

ఈ నిరసనసమ్మె అఖిలభారత విద్యార్థి, యువజన సమాఖ్యల ఆధ్వర్యాన జరిగింది. జనసంఘ్ ఆధ్వర్యాన గల అఖిల భారత విద్యార్థి పరిషత్ ఈ సమ్మెను తీవ్రంగా ప్రతిఘటించినప్పటికీ విద్యార్థులు తరగతులను బహిష్కరించారు.

'అమెరికా చర్యలను వమ్ము చేయండి'

మహేంద్ర పిలుపు

హైదరాబాద్, మార్చి 19

భారత దేశాన్ని బెదిరించటానికి, ఉపఖండంలో యుద్ధాన్ని సృష్టించటానికి అమెరికా సామ్రాజ్యవాదులు కొనసాగిస్తున్న దుర్మార్గాలను భారత ప్రజలు వమ్ము చేయాలని శ్రీ కె. ఎల్. మహేంద్ర (ఎం.ఎల్.సి.) పిలుపు ఇచ్చారు.

అఖిలభారత యువజన, విద్యార్థి సమాఖ్యల సంయుక్త ఆధ్వర్యాన పాటించబడిన సామ్రాజ్యవాద వ్యతిరేక దినం సందర్భంగా సుల్తాన్‌బజార్ చౌక్ బజార్ వద్ద ఏర్పాటైన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా పిలుపిచ్చారు.

విద్యార్థి నాయకుడు శ్రీ రామ్ నరసింహ మాట్లాడుతూ పాకిస్థాన్‌కు అమెరికా ఆయుధ సరఫరా నిర్ణయించినట్లు [illegible] ప్రజల [illegible] ఆ నిర్ణయం వెనుక భారత దేశాన్ని గద్దె దిగిపోవాలని [illegible] చేస్తున్నారన్నారు.

మూడో కంపెనీలు, [illegible] కంపెనీలు పాటించే [illegible] నినాదాలు చేశారు.

[illegible] సభకు ముందు సమాఖ్య కార్యకర్తలు [illegible] ప్రదర్శన జరిపారు.

రైతుల ఆందోళన

కలెక్టరు హామీపై విరమణ

[illegible], మార్చి 19

కడెం ప్రాజెక్టు ఆయకట్టు సమస్యలపై జిల్లా రైతు సంఘం ఆధ్వర్యాన ఆయకట్టుదారులు నిరాహారదీక్షలు ఈనెల 14 న ప్రారంభం చేశారు.

తక్షణ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకొని ఎండిపోతున్న పంటను రక్షించ వలసిందిగా జిల్లా కలెక్టరుకు తాలూకా రైతుసంఘం విజ్ఞప్తి చేసింది.

దీక్షలతో ఆందోళన కొనసాగిస్తున్న రైతులను అభినందిస్తూ, కోర్కెలు వెంటనే పరిష్కరించాలని [illegible] ఆందోళనను తీవ్రతరం చేయాలని జిల్లా అధికారులను తాలూకా రైతు సంఘం హెచ్చరించింది.

గుంటూరు, కృష్ణాజిల్లాల్లో ముమ్మర రాబీపథకం

గత ఏడాది ఖరీఫ్‌పంట సరిగా చేతికి అంది రాకపోవటంతో రైతులు నానా ఇక్కట్లూ పడ్డారు. దాని ప్రభావం పట్టణ ప్రాంత ప్రజలమీద పడింది కాని ఇప్పటి పరిస్థితి అప్పటిలాగా లేదు. కొంతమార్పు ఉంది.

గత ఏడాది ఖరీఫ్ ఉత్పత్తిలో 3 లక్షల టన్నుల దిగుబడి తగ్గింది. ఆ లోటును పూడ్చాలి మరింత ప్రాంతంలో వరి పండించాలి. అందుచేత ప్రత్యేక రాబీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ప్రధానంగా డెల్టాలు, ప్రాజెక్టుల కింద ఉన్న భూముల్లో ఈ కార్యక్రమం కింద దీనిని విస్తరింపచేసినట్లు వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ వీరరాఘవన్ చెప్పారు.

డెల్టా ప్రాంతాల్లో ఎర్లీ నార్లు గురించి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడింది. ప్రస్తుత నదీ జలాలను సక్రమంగా వినియోగించటం, ముందుగానే నాట్లు వేయటం అధిక దిగుబడి పొట్టి వంగడాలు వాడటం వల్ల అధిక ప్రయోజనం ఉంటుంది. అయితే ఒక దశలో పంటకు [illegible] తెగులు వచ్చే ప్రమాదముంది దానికి తగు ముందు జాగ్రత్తల గురించి కూడా ప్రచారం చేశారు. ఈ సీజన్‌లో పొడి వాతావరణం ఉంటుంది కనుక దాని దిగుబడి ఎక్కువ వస్తుంది.

రాబీ కార్యక్రమ లక్ష్యాలు

1974-75 లో సాధారణ రాబీ కార్యక్రమం కింద 3.8 లక్షల హెక్టార్లలో అధిక దిగుబడి వంగడాలు వేయాలన్నది మొదటి లక్ష్యం. అయితే 1973-74 లో సాధించిన దానికంటే ప్రస్తుత రాబీ సీజన్‌లో 3.246 లక్షల హెక్టార్ల అదనపు ప్రాంతంలో పంట వేయాలన్నది ప్రత్యేక రాబీ కార్యక్రమ ఉద్దేశం.

గుంటూరుజిల్లాలో, కృష్ణా పశ్చిమ డెల్టాలో 28,880 ఎకరాలు, సాగర్ ప్రాజెక్టు క్రింద 89540 ఎకరాలు మొత్తం 3,11,900 ఎకరాల ప్రాంతంలో అధిక దిగుబడి వంగడాలు నాటాలన్నది ప్రస్తుత పథకం ఉద్దేశం. ఇంతవరకు పశ్చిమ డెల్టాలో 2,51,930 ఎకరాల్లోనూ, సాగర్ క్రింద 1,62,360 ఎకరాల్లో మొత్తం 4,14,840 ఎకరాల్లో పంటలు వేయటం జరిగింది.

అయితే గుంటూరుజిల్లా రైతులు ఖరీఫ్ తర్వాత కాయధాన్యాలు వేసే అలవాటుంది. కాని, రాబీ వరివేసే సాంప్రదాయం లేదు. గత సీజను కృష్ణా పశ్చిమ డెల్టాలో 80 వేల ఎకరాలకు [illegible] జరిగింది దాని 20 వేల ఎకరాలు మాత్రమే రాబీ వరి వేయటమైంది. సాగర్ ప్రాజెక్టు ప్రాంతంలో రాబీ పంటకు ఎన్నడూ నీరివ్వలేదు. కనుక ఎర్లీ నార్లు వెయ్యాలని రైతులను ఒప్పించటం వ్యవసాయశాఖకు చాలా క్లిష్టమైన సమస్యగా తయారయింది.

తగినన్ని ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారకాలు ఇస్తామని రైతులకు హామీ ఇవ్వటం జరిగింది. కృష్ణా, గుంటూరుజిల్లాల రైతులను గోదావరిజిల్లాలకు తీసుకువెళ్ళి నార్ల ప్రయోజనాల గురించి ప్రత్యక్షంగా చూపారు. మొత్తంమీద డిసెంబరు చివరినాటికి కృష్ణా, గుంటూరు డెల్టాప్రాంతాల్లో నాట్లు మొదలయి, ఫిబ్రవరి ప్రథమ పక్షానికి దాదాపు పూర్తి అయాయి.

గుంటూరుజిల్లాలో 1.10 లక్షల ఎకరాల్లో నాట్లు పడ్డాయి. కృష్ణాజిల్లాలో ఈ లక్ష్యం 0.70 లక్షలు కాగా 1.53 లక్షల హెక్టార్లలో వరినాట్లు పడ్డాయి. వంగూరు కొన్నిమూడి చుట్టుపట్ల ప్రాంతాల్లో [illegible] క్రిమి సంహారకాలను హెలికాప్టర్‌ద్వారా చల్లించాలని రైతులు అంటున్నారు. ఫాస్ఫేటు ఎరువు కొరతగా ఉన్నదని ఒక రైతు అన్నాడు. ఆ ప్రాంతంలో కేవలం 10 శాతం రైతులకే స్ప్రేయర్లున్నాయని కనుక సబ్సిడీలద్వారా స్ప్రేయర్లు అందించాలని మరికొందరు రైతులు చెప్పారు. అయితే అలాచేయటం అతికష్టమని అధికార్లు అంటున్నారు. ఈ ప్రాంతంలో కొన్నిచోట్ల అగ్గి తెగులు కనిపించింది.

సంతృప్తి

సామ్నాలు సమితి వెల్లటూరు గ్రామ రైతులు రాబీ పంట కొత్త కాదని ఎరువు సమయానికి అందడం వల్ల అదును తప్పలేదన్నారు. కొన్నిచోట్ల ప్రైవేట్ డీలర్లు ఇచ్చిన క్రిమి సంహారకాలతో కల్తీలున్నాయని ఫిర్యాదులు వచ్చాయి.

శ్రీ టి. మోహన్
(విశాలాంధ్ర ప్రతినిధి)

కార్యక్రమ పద్ధతిపై ఎరువులు సరఫరా చేయబడ్డాయి వ్యవసాయ డిపోలద్వారా క్రిమిసంహారకాలు పంపకం చేశారు. ప్రతి బ్లాకులోనూ ప్రత్యేక నిపుణులు రైతులకు ఎప్పటికప్పుడు సలహాలిచ్చారు. రాబీ పంటకు గుంటూరుజిల్లా రైతులకు రుణాలిచ్చే నిమిత్తం కేటాయించిన రు. 40 లక్షలలో రు. 30.88 లక్షల పంపకం జరిగింది.

బ్యాంకు రుణాలు

కోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంక్ కూడా రుణాలిచ్చింది. ఉత్తమ వ్యవసాయం చేసిన రైతులు, తదితర అధికార్లకు నగదు బహుమతులిస్తామన్న ప్రకటన కూడా కొంత పోటీని పెంచి ప్రోత్సాహకంగా పనిచేసింది.

క్రిమిసంహారకాల సకాలంలో వినియోగించేందుకు [illegible] జాగ్రత్త తీసుకున్నామని పత్రికా ప్రతినిధులతో ఈ జిల్లాల్లో పర్యటించిన వ్యవసాయశాఖ డిప్యూటీ జాయింట్ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసన్ చెప్పారు. ఈ క్రిమిసంహారకాలను విక్రయించి అమ్మేందుకు రాష్ట్రంలో 3000 మందికి పైగా డీలర్లకు లైసెన్సులివ్వటం జరిగింది. కొంతమంది డీలర్ల వద్ద కొన్ని మందులు కల్తీ వల్ల తక్కువ పంట రావటం, తెగుళ్ళు తగలటం జరిగిందని కొన్ని గ్రామాల రైతులు అన్నారు.

నత్రజని సరఫరా

కృష్ణాజిల్లాలో 2.37 లక్షల ఎకరాల లోతట్టు ప్రాంతంలో 2 లక్షల ఎకరాల్లో అధిక దిగుబడి వంగడాలు నాటాలన్నది లక్ష్యం. జయ, ఐ ఆర్ 8, 4.14 ఎం.టి.యు 1028, రత్న తదితర వంగడాలను జిల్లాలో రైతులు అత్యధికంగా వినియోగించారు. జిల్లాలో 4.5 లక్షల టన్నుల కార్టుకాలు పండే ఆ ప్రాతిపదికపై ఎకరానికి 40 కిలోల "ఎన్" సరఫరా చేశారు. '40 ఎన్' పూర్తిగా సరిపోతుందని అధికారులు చెప్పగా, 10 నుండి 15 కిలోల వరకూ తాము అదనంగా వాడామని పలువురు రైతులు తెలిపారు. మొత్తంమీద 10 సబ్ డిపోలు, 150 సహకార సంఘాలద్వారా జరిగిన ఎరువుల సరఫరావల్ల [illegible] ప్రకటించారు.

ఎర్లీ నార్లు - ఎరువులు, తదితరాల ముందు పెట్టుబడి చాలా అవుతుందని అయితే ఇది లాభసాటిగా ఉన్నట్టుందని పెంగాపురం రైతు చెప్పాడు.

రు. 25 లక్షల స్వల్పకాలిక రుణాలు పంపిణీ చేశారు. అక్కడికక్కడే రుణం కేటాయించే అధికారం అసిస్టెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్‌కు ఇవ్వబడింది.

గుడ్లవల్లేరు చుట్టుపట్ల అక్కడక్కడ పంటకు కోడుపురుగు పుట్టినట్లు ఫిర్యాదులు వచ్చాయి, ముదినేపల్లిలో ఆలస్యంగా నాటుకొన్న పొలాల్లో పంట దెబ్బతిన్నది.

డిసెంబర్‌లోనాటు వేసినపొలాలు మార్చి తర్వాత కోతకు వస్తాయి ఈ ప్రాంతంలో తమకు ఎరువులుగాని, క్రిమిసంహారకాలుగాని తగిన కాలంలో అందలేదని కొంత రైతాంగం అన్నారు.

ఈ రాబీ సీజన్‌లో అదనపు పంటల లక్ష్యం వివరాలు :

నీటి వనరు	1973-74 రాబీ ప్రాంతం (లక్షల హెక్టార్లలో)	1974-75 రాబీలో ఉద్దేశించిన ప్రాంతం	1973-74 నాటి కంటె అదనంగా ఉద్దేశించినది
కృష్ణా డెల్టా	0.48	2.14	1.66
సాగర్ ప్రాజెక్టు :			
(1) కుడికాల్వ	0.08	0.40	0.32
(2) ఎడమ కాల్వ	—	0.15	0.15
గోదావరి డెల్టా	—	0.70	0.70
ఇతర జిల్లాల వనరులు	—	0.416	0.416
మొత్తం	0.56	3.806	3.246

మినీకిట్ ప్రయోగాలు

కొత్తరకం విత్తన పద్ధతులు, పెరుగు ఎరువుల వినియోగాన్ని రైతులకు తెలియ జెప్పి ఒప్పించేందుకు మినీకిట్ పథకం దోహదపడింది. ఇవి ఉత్సాహపూరితంగా సాగాయని చెప్పవచ్చు.

గుడ్లవల్లేరులో ఒకే ప్లాటులో నాలుగు రకాల వరి వంగడాలు వేసి వివిధ యాజమాన్య పద్ధతుల్లో పెంచటం చేశారు. వీటిలో అధిక దిగుబడినిచ్చేది ఏదో రైతు అవగాహనలో తెలుసుకుని తదుపరి పంటలో అనుసరించడానికి అవకాశం ఉంటుంది.

అలాగే ముదినేపల్లిలో ఒకే ప్లాటులో వివిధ రకాల ఎరువులను వివిధ స్థాయిల్లో వేసి ఏది ప్రయోజనకరమో పరిశీలించే పద్ధతిని ప్రయోగాత్మకంగా చూపారు.

తెల్లగడప (బందరు తాలూకా) అవనిగడ్డ తాలూకాలో మొత్తం రైతులంతా అనువైన యాజమాన్య పద్ధతులు అనుసరించారు. ఎర్లీ నార్ల ప్రయోజనాల గురించి రైతుల్లో ఉన్న అనుమానాలు, అపోహలు తొలగించేందుకు వ్యవసాయశాఖ పెద్ద ఎత్తున ప్రచారం సాగించింది. ముఖ్యంగా, ప్రాంతంలో వాడిన నినాదాన్ని ప్రమాణంగా రూపొందించి గ్రామాల్లో ప్రదర్శించారు, ప్రతిచోటా బొమ్మలతో పథకాలు విశదీకరించే యత్నం జరిపించింది. ఇంకా రేడియో, సినిమా, కళ ప్రదర్శనల ద్వారా ఆ ప్రచారం సాగింది.

హరిజనుల ఇళ్ళు

శాసనసభలో తిరిగి ప్రస్తావన

హైదరాబాదు, మార్చి 19

రాష్ట్రంలో హరిజనుల ఇళ్ళ నిర్మాణ సమస్య నేడు మరోసారి శాసనసభలో ప్రస్తావనకు వచ్చింది.

యస్.జి.పి. రుణాలతో నిర్మించిన ఈ ఇళ్ళు నివాసయోగ్యంగా లేవని, చాలా చోట్ల అందులో ప్రవేశించటానికి హరిజనులు, ఇతర షెడ్యూల్డ్ కులాలవారు నిరాకరిస్తున్నారని ప్రభుత్వ, ప్రతిపక్ష సభ్యులు ఫిర్యాదు చేశారు.

గతంలో జరిగినదానిపై విచారణ జరుపుతానని యస్.జి.పి. రుణాల చెల్లింపుకు ప్రభుత్వం హామీగా నిలిచినందువల్ల గతంలో జరిగిన పని తీరు బాధ్యతను కూడా ప్రభుత్వం వహించవలెనని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ ఇళ్ళపై దాదాపు రు. 10 కోట్లు ఖర్చు అయిందని, ఈ ఇళ్ళ వల్ల లాభం పొందిన వారినుండి యిప్పటివరకు వసూలు కొన్నివేల రూపాయల్లో మాత్రమే వున్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ ఇళ్ళకు చెల్లించాల్సిన రు. 1500, మరియు వడ్డీ చెల్లించలేమనే భయంతో కొన్ని చోట్ల హరిజనులు అందులో ప్రవేశించడానికి భయపడుతున్నారని, శ్రీ వెంగళరావు వివరించారు.

భూగరిష్ఠపరిమితి క్రిందికివచ్చే భూములను ఇళ్ళస్థలాలకు ఉపయోగించాలనే అనుమానంతో రాష్ట్రపతిపాలనసమయంలో ఇళ్ళ స్థలాల సేకరణపై ఆంక్ష విధించబడిందని, అయితే భూగరిష్ఠ పరిమితి చట్టం అమలు జరిగేవరకూ ఈ కార్యక్రమాన్ని నిలిపివేయాల్సిన అవసరం లేదని, అందువల్ల ఆంక్షలు ఎత్తివేయటం జరిగిందని ఇళ్ళ స్థలాల సేకరణకు రు. 1.6 కోట్లు కేటాయించటం జరిగిందని ముఖ్యమంత్రి తెలిపారు.

1973-74 లో షెడ్యూల్డు కులాల వారికి ఇళ్ళ స్థలాల సేకరణకు రు. 120 లక్షలు కేటాయించటం జరిగిందని, అందులో నుండి రు.99,03,411 యస్. జి. పి. రుణాలు తిరిగి చెల్లింపుకు వినియోగించామని శ్రీ శ్రీనివాసులు రెడ్డికి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి సమాధానమిచ్చారు.

ప్రకాశం జిల్లాకు 1494 ఇళ్ళు కేటాయించటం జరిగిందని, అందులో 1310 ఇళ్ళు నిర్మించబడ్డాయని, మిగిలినవానికి కేవలం కప్పులు వేసే పని మాత్రమే మిగిలివుందని మంత్రి చెప్పారు.

శాసనమండలిలో వాగ్వివాదం

హైదరాబాద్, మార్చి 18

భూగరిష్ఠ పరిమితిచట్టం అమలుకై భూముల వివరాలను ప్రకటించటానికి సంబంధించిన విషయాలపై నేడు శాసన మండలిలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు, జనసంఘ్ నాయకులు శ్రీ యజ్ఞనారాయణ మధ్య కొంతసేపు ఆవేశంతో తీవ్ర వాగ్యుద్ధం జరిగింది.

సభ్యులు ఆవేశంతో ఉపయోగించిన కొన్ని పదాలను సభ రికార్డులనుండి తొలగించాలన్న కొంతమంది సభ్యుల సూచనతో సభాధ్యక్షులు శ్రీ వి. వి. వెంకట సుబ్బయ్య ఏకీభవిస్తున్నట్లు ఆ తర్వాత ప్రకటించారు.

శ్రీ కృష్ణారావు, శ్రీ యజ్ఞనారాయణల మధ్య జరిగిన వాగ్వివాదం ప్రశ్నోత్తరాల సమయంలో జరిగినందున వారు ఉపయోగించిన పదాలు తాను ఎవరికీ [illegible] రికార్డును పరిశీలించి [illegible] అభ్యంతరకర పదాలుంటే తొలగిస్తామని అధ్యక్షులు తెలియజేశారు.

అంతకుముందు కాంగ్రెసు సభ్యులు శ్రీ రాజగోపాలనాయుడు ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన ప్రశ్నకు రెవెన్యూ మంత్రి సమాధానమిచ్చారు.

భూముల పరిమితి వీటి పొందుపరచవలసిన వివరాలు రైతులకు తెలియక ప్రకటనలు నింపటంలో ఇబ్బంది జరుగుతున్నదని, ప్రభుత్వం వీటిపై వివరమైన ప్రకటన చేయాలని జనసంఘ్ నాయకులు శ్రీ యజ్ఞనారాయణ కోరారు.

మంత్రి శ్రీనరసారెడ్డి జవాబిస్తూ దీనిలో రైతులు ఇబ్బందిపడవలసిన అవసరమేమీ లేదని, అవసరమైన వివరాలన్నీ తాలూకా కేంద్రంలో, జిల్లా కేంద్రంలో తెలియచేయటం జరుగుతున్నదన్నారు.

శ్రీ వై. వి. కృష్ణారావు మాట్లాడుతూ ఒకవేళ తప్పుడు అఫిడవిట్లు దాఖలు చేసిన భూస్వాముల భూమి గరిష్ట పరిమితికన్న ఆ భూమి అధికంగా వుందని ప్రకటనలు పరిశీలించి అధికారులు తెలియచేసినప్పుడు ట్రిబ్యునల్ ముందు వివరించుకునే అవకాశం వుందని చెప్పారు.

వెంటనే శ్రీ యజ్ఞనారాయణ మధ్యలో కల్పించుకుని కొన్ని రాజకీయ పార్టీల పెత్తనానికి ప్రభుత్వం లొంగరాదని అన్నారు.

శ్రీ వై. వి. కృష్ణారావు ప్రసంగాన్ని కొనసాగిస్తూ కొంతమంది దళారీలు ప్రకటనలు నింపడానికి డబ్బులు వసూలుచేస్తున్నట్లుగా చెప్పారు. తిరిగి యజ్ఞనారాయణ కల్పించుకుని కమ్యూనిస్టుపార్టీపై ఏవో ఆరోపణలు చేశారు.

అప్పటికే కృష్ణారావుకి వారి సంభాషణలు చేరాయి.

వెంటనే శ్రీ వై. వి. కృష్ణారావు కమ్యూనిస్టుపార్టీపై చేసిన ఆరోపణలకు జవాబిస్తూ కొన్ని రాజకీయ పార్టీల నాయకులు అడ్వొకేట్లు అయివుండి ప్రకటనలు నింపి ఫీజుతో డబ్బులు గడిస్తున్నట్లు తెలిపారు.

అప్పుడు జనసంఘంచెందిన మరొకసభ్యులు శ్రీ యల్. యస్. రాజా లేచి శ్రీ వై. వి. కృష్ణారావు సభలో లేని వ్యక్తులపై ఆరోపణలు చేస్తున్నారని, అడ్వొకేట్లను దగా అన్నారని ఆరోపించారు. యజ్ఞనారాయణ కూడా శ్రీ రాజాతో కలసి కమ్యూనిస్టు పార్టీపై ఆరోపణలు చేస్తున్నట్లు శ్రీ వై. వి. కృష్ణారావు, శ్రీ మహేంద్రలు ప్రత్యారోపణలు చేస్తున్నట్లు వినిపించింది. కాని అల్లరిలో ఏమీ విన్పించలేదు.

శ్రీ వై. వి. కృష్ణారావు, శ్రీ యజ్ఞనారాయణలు కేకలు వేసుకుంటూ సభాస్థలంలో ముఖాముఖి చేతులు చూపుకుంటూ వాగ్వివాదం చేస్తున్న తరుణంలో చైర్మన్ శ్రీ వెంకట సుబ్బయ్య అధ్యక్ష స్థానంనుండి లేచి [illegible] వారించవలసిన స్థితి ఏర్పడింది.

తిరిగి ఏదో చెప్పడానికి సభ్యులు ప్రయత్నించినా చైర్మన్ అనుమతించకుండా ఎజెండాలోని మరో అంశానికి వెళ్ళారు.

'ఉద్యోగిని ఆత్మహత్యలో అధికార్ల పాత్రలేదు'

లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 19

గత సోమవారం వ్యవసాయ మంత్రిత్వ శాఖ భవనం ఆరవ అంతస్తునుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటనను ప్రస్తావిస్తూ ఆత్మహత్యకు పాల్పడిన కుమారి జ్యోతిని పై అధికారులెవరూ వేధించలేదని మంత్రి శ్రీ షిండే నేడు లోక్‌సభలో వెల్లడించారు.

నిన్నటి ఘటనపై సభ్యులు కోరగా ఆయన నేడు ప్రకటన చేశారు.

ఆమెను ఆ ఉద్యోగంలో నియమించిన నాటినుంచి ఆ దుర్ఘటన జరిగేదాకా ఆమెను ఏ అధికారి వేధించటం కాని జరగలేదన్నారు.

రాజ్యసభలో భూపేష్ డిమాండ్

రాజ్యసభలో కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా మాట్లాడుతూ కుమారి జ్యోతి ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులను పరిశీలించేందుకు పార్లమెంటరీ కమిటీ దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు.

జనసంఘ సభ్యులు శ్రీ ప్రకాశవీరశాస్త్రి, మార్క్సిస్టుపార్టీ సభ్యులు శ్రీ మాథ్యూ పరిస్థితులను గురించి మాట్లాడుతూ కుమారి జ్యోతి ఆత్మహత్య, మంత్రి తెలియజేసినంత చిన్న విషయం కాదని అన్నారు.

సోషలిస్టుపార్టీ సభ్యులు శ్రీ యస్. జి. గోరే మాట్లాడుతూ కుమారి జ్యోతి ఆత్మహత్యకు ప్రేరేపించిన పరిస్థితి కారణాలు ఏమిటో తెలుపాలని అన్నారు.

ప్రధాని సాక్ష్యం

(1 వ పేజీ తరువాయి)

విరమణ చేసేవరకు శ్రీ [illegible] ఖాన్, 1974 జూలైలో పదవీ విరమణ చేసేవరకు శ్రీ కె. యస్. పర్వతా, అప్పటినుండి శ్రీ జె. యం. యస్. సిన్హా ఎన్నికల పిటిషన్‌పై వాదనలు విన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధీ, రాజ్‌నారాయణ్, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం యీ ఎన్నికల పిటిషన్ కోర్టులో వుండగానే, యిదే విషయంలో ఒకరితర్వాత ఒకరు యిదే సమస్యను సుప్రీంకోర్టుకు తీసుకువెళ్ళారు.

1971 జనవరిలో రాయబరేలికి శ్రీ యశపాల్ కపూర్‌ను ఎందుకు తీసుకువెళుతున్నట్లు అప్పటి కేంద్రమంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా తనకు చెప్పలేదని ప్రధాని శ్రీమతి గాంధీ రాజ్‌నారాయణ్ తరపు వకీలు చేసిన క్రాస్ పరీక్షకు సమాధానంగా చెప్పారు.

కొందరు ఇతర మంత్రులు కపూర్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలకు తీసుకొని వెళ్ళి వుండవచ్చునని మరొక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ప్రశ్న: 1971 జనవరి 13 వ తేదీన యశ్‌పాల్‌కపూర్ ఢిల్లీ విడిచి వెళ్ళిన తరువాత, ఆయనను మీరు మళ్ళీ ఎప్పుడు ఎక్కడ కలుసుకున్నారు.

శ్రీమతి గాంధీ: 1971 ఫిబ్రవరి 1 వ తేదీన రాయబరేలీలో తిరిగి ఆయనను చూసి వుండవచ్చును. అదేరోజున ఆయన లక్నోలో విమానాశ్రయానికి కూడా వచ్చి వుండవచ్చును.

1971 జనవరి 21 వ తేదీనుండి జనవరి 28 వ తేదీవరకు తాను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని ఢిల్లీలో రెండుసార్లు కలిసినట్లు యశ్‌పాల్‌కపూర్ యిచ్చిన ప్రకటనను ఆమెకు చూపగా, ఆ ప్రకటన నిజమైతే అయి వుండవచ్చునని తాను ప్రతిరోజూ కనీసం 600 మంది ప్రజలను కలుసుకుంటూ వుంటాననీ, అందుచేత తనకు ఆ విషయం గుర్తు వుండక పోవచ్చునని ఆమె అన్నారు.

మరో ప్రశ్నకు సమాధానంగా, 1971 జనవరి 13వతేదీ ఫిబ్రవరి 1వ తేదీల మధ్య కపూర్‌ను తాను కలుసుకుని వుండవచ్చునని కాని అదికూడా దృఢంగా చెప్పలేనని ఆమె తెలిపారు.

తాను నిన్న కోర్టులో చెప్పినట్లు ఈ విషయం పై కపూర్‌తో తాను మాట్లాడినపుడు, తనవద్ద ఎలక్షన్ పిటిషన్ కాపీ వున్నట్లు లేదని [illegible] కపూర్‌తో ఒకే ఒకసారి మాట్లాడినట్లు తనకు జ్ఞాపకం వున్నదని అన్నారు. తాను కపూర్‌తో 1971 లో మాట్లాడారా 1972 లో మాట్లాడారా అన్న విషయం జ్ఞాపకం చేసుకోలేకపోతున్నానని ఆమె తెలియజేశారు.

ఇందిరాగాంధీ వ్రాసిన ఒక స్టేట్‌మెంటును ఆమెకు చూపించగా, కపూర్‌తో ఆ సమస్యపై తాను ఒకసారి మాట్లాడారా లేక ఎక్కువసార్లు మాట్లాడారా అన్న విషయం ఆమెకు గుర్తు రాలేదు.

శ్రీ యశ్‌పాల్‌కపూర్ కోర్టులో సాక్ష్యం ఇచ్చేందుకు వచ్చినపుడు కోర్టులో చేసిన ప్రకటనను తాను చూశానని ఆమె చెప్పారు. ఆయన కోర్టులో చేసిన ప్రకటన పంపించింది వార్తాపత్రికలలో వచ్చిన వార్తలు కూడా చూసివుండవచ్చునని ఆమె తెలిపారు.

తాను ఏ నియోజకవర్గం నుండి పోటీ చెయ్యాలి అనే అంశంపై కాంగ్రెసు పార్టీ నిర్ణయం తీసుకోలేదనీ, ఆ విషయం [illegible] పెట్టిందనీ, 1971 ఫిబ్రవరి [illegible] తేదీన [illegible] నియోజకవర్గం నుండి [illegible] తాను నిర్ణయించుకున్నాననీ ఆమె చెప్పారు.

1971 జనవరి 29 వ తేదీన ఎ.ఐ.సి.సి. తన నియోజకవర్గం విషయంలో తుది నిర్ణయం తీసుకున్నట్లు ఆమె చేసిన మరొక ప్రకటనను ఆమెకు చూపించారు. 1971 ఫిబ్రవరి 1 వ తేదీనే తన నియోజకవర్గం విషయంలో ఆమె నిర్ణయానికి వచ్చినట్లు చేసిన ప్రకటనకు, యిప్పుడు చూపించిన ప్రకటనకు సమన్వయం ఎలాకుదురుతుందని ప్రశ్నించారు.

శ్రీమతి గాంధీ: అనవసరంగా వ్రాయించిన ప్రకటనలో ఏదో తప్పు కనబడుతోంది. తను పోటీచేసే నియోజకవర్గం విషయంలో 1971 జనవరి 29 వ తేదీన ఎ. ఐ. సి. సి. ఎటువంటి ప్రకటన చెయ్యలేదన్న విషయం నాకు తెలుసు, అందుచేతనే పై నిర్ణయం తీసుకున్నాను.

ప్రశ్న: ఎ. ఐ. సి. సి. పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ కె. యస్. జోషీ వద్ద నుండి 1971 జనవరి 29 వ తేదీన మీ నియోజకవర్గం విషయమై తుది ప్రకటన చేసినట్లు మీకు సమాచారం ఏమైనా అందిందా?

ప్రధాని: నాకు జ్ఞాపకం వున్నంతవరకు అటువంటి సమాచారం అందలేదు.

తన అభ్యర్థిత్వం విషయం మినహా మిగతా అభ్యర్థుల అంశాలవిషయమై ఎ. ఐ. సి. సి. ప్రకటన చేసినట్లు ఆమె చెప్పారు.

1971 జనవరి 29 వ తేదీన ఎ.ఐ.సి.సి. నియోజకవర్గం విషయంలో తుదినిర్ణయం ప్రకటించిందని శ్రీ జోషీ అందచేసిన సమాచారం తాను వ్రాసిన అదనపు స్టేట్‌మెంట్‌లో పొందుపర్చబడినట్లు శ్రీమతి గాంధీ తెలిపారు. అయితే ఆ విషయం యిప్పుడు తనకు గుర్తుకురావడంలేదని కూడా చెప్పారు.

ప్రశ్న: 1971 జనవరి 29 వ తేదీన ఎ. ఐ. సి. సి. అటువంటి ప్రకటన ఏదీ చెయ్యలేదని మీరు నమ్ముతున్నారా?

ప్రధాని: ఎ. ఐ. సి. సి. అటువంటి ప్రకటన ఏదీ చేసినట్లు నాకు జ్ఞాపకంలేదు.

తాను సంతకం చెయ్యడానికి ముందు అదనపు వ్రాత ప్రకటనను తాను చదివాననీ, ఆ ప్రకటనలో వున్న విషయాలు అన్నీ వాస్తవం అవునా, కాదా అనే విషయంలో జాగ్రత్త వహించాననీ, కాని అందులో వాడిన భాష కోర్టుభాష అవుతుందని అందుచేత అది అర్థం చేసుకోవటం కష్టం అవుతుందని ఆమె చెప్పారు.

ఎలక్షన్ పిటిషన్, దానికి సంబంధించిన ఇతర విషయాలను చూసేందుకు శ్రీ [illegible] దూబేకి అధికారం ఇవ్వటం జరిగిందని అటార్నీగా దూబేకి అధికారం ఇచ్చేటప్పుడు, ఆయన [illegible] సమాధానాల విషయంలో ప్రత్యేక అధికారం ఇచ్చినదీ లేనిదీ తనకు గుర్తులేదని ఆమె చెప్పారు.

తన నియోజకవర్గం విషయంలో ఎ. ఐ. సి. సి. అప్పటికప్పుడు ఏదైనా నిర్ణయం తీసుకుందేమో తనకు తెలియదని చెప్పారు.

తుది నిర్ణయం తాను చేయవలసి వుండగా ఏదైనా తాత్కాలిక నిర్ణయం చేసినా, దానికి ప్రాధాన్యత అంతగా వుండదని చెప్పారు.

అచ్యుతమీనన్

(1 వ పేజీ తరువాయి)

నేడు అందజేసిన మెమోరాండంలో కోరారు.

నేడు అసెంబ్లీలో అప్రొప్రియేషన్ బిల్లుపై ఓటింగులో ప్రభుత్వానికి 69 ఓట్లు వచ్చాయని, ఇది మంత్రివర్గం మెజారిటీ కోల్పోయిందన్న తమ వాదనను రుజువు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఎన్నికలు జరపాలని కోరారు.

ముస్లింలీగ్ అభ్యర్థులు నలుగురు హాజరు కాకపోవటాన్ని మంత్రివర్గానికి తోడ్పాటును ఉపసంహరించినట్లుగా భావించరాదని గవర్నర్ ప్రతినిధి వర్గానికి తెలిపినట్లు తెలుస్తున్నది. మంత్రివర్గానికి మెజారిటీ లేదని భావిస్తే సభను సమావేశపరచి ఆ విషయాన్ని రుజువు పరచటానికి ఎందుకు ప్రయత్నించరాదని ఆయన అడిగినట్లు తెలుస్తున్నది.

అంకెల గారడి

గవర్నర్‌కు మెమోరాండం అందజేసిన తరువాత శ్రీ నంబూద్రిపాద్ విలేకరులతో మాట్లాడుతూ అయిదు ప్రతిపక్షపార్టీల సభ్యులు 60 మంది, వారి మద్దతుదారులు. అదుగురు ముస్లింలీగ్ సభ్యులు అసెంబ్లీని బాయ్‌కాట్ చేశారని అన్నారు. ముగ్గురు సభ్యులు బిల్లుకు వ్యతిరేకంగా ఓటుచేశారు, అంటే ప్రభుత్వానికి అనుకూలంగా 69 ఓట్లు రాగా, వ్యతిరేకంగా 64 ఓట్లు వచ్చినట్లేనని ఆయన చెప్పుకున్నారు.

ఒకవేళ ప్రభుత్వంలో వున్న పార్టీల సభ్యులు అనుకున్న కారణాలవల్ల హాజరుకాలేకపోవడంతో, ముగ్గురు ఇండిపెండెంట్ సభ్యులు సమావేశాన్ని బాయ్‌కాట్ చేసిన విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. అంటే ప్రభుత్వానికి అనుకూలంగా 69 మంది వుంటే వ్యతిరేకంగా 67 మంది వున్నట్లేనని చెప్పుకున్నారు.

హుజూరునగరంలో మహిళా ప్రదర్శన

హుజూరునగరు, మార్చి 19

నల్లగొండజిల్లా హుజూరునగరు పట్టణంలో అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా ప్రదర్శన జరిగినది.

శ్రీ ఎల్క రాంరెడ్డి ఇంటివద్దనుండి 100 మంది మహిళలు బయలుదేరి పురవీధుల గుండాపోయి తహసీల్ కార్యాలయానికి చేరుకున్నారు.

ప్రదర్శన అనంతరం మహిళా ప్రతినిధి వర్గం తహసీల్దారుకు మెమొరాండం అందజేశారు.

ఈ ప్రదర్శనకు శ్రీమతులు పళ్ళ కన్నమ్మ, బండారు పెద్దమ్మ, [illegible] రుక్మిణమ్మ, [illegible] నాయకత్వం వహించారు.

జగ్గయ్యపేట, బందరు ఆర్. టి. సి. కార్మికుల ప్రదర్శన

విజయవాడ, మార్చి 19

ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ కేంద్ర యూనియన్ ఆదేశానుసారం జగ్గయ్యపేట, బందరు డిపో కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి డిస్ట్రిక్ట్ ఆఫీసరు కార్యాలయాల ముందు ప్రదర్శన జరిపారు. పే కమిటీని వెంటనే నియమించాలని, అక్రమ ట్రాన్స్‌ఫర్లను, సస్పెన్షన్ ఆర్డర్లను రద్దు చేయాలని, అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని మెమొరాండం సమర్పించారు.

మున్సిపల్ కార్మికుల కోర్కెల దినం నేడే

విజయవాడ, మార్చి 19

ఈ నెల 20 వ తేదీ జరిగే కోర్కెల దినంలో పాల్గొనాలని విజయవాడ మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ జనరల్‌బాడీ పిలుపు ఇచ్చింది.

యూనియన్ అధ్యక్షులు శ్రీ తుమ్మల [illegible] అధ్యక్షతన [illegible] సెంటరులో యీ జనరల్‌బాడీ సమావేశం జరిగింది.

యూనియన్ సహాయ కార్యదర్శులు శ్రీయుతులు తూమాటి నాగేశ్వరరావు, కగ్గా వెంకటేశ్వర్లు, తూమాటి యర్లారావు ప్రదేశ్ కమిటీ నిర్ణయాలను వివరించి కార్మికుల కోర్కెలను ప్రభుత్వ దృష్టికి, ప్రజల దృష్టికి తీసుకొచ్చి కోర్కెల సాధనకు పోరాటం చేసేందుకు సిద్ధం కావాలని, అందుకు నాందిగానే యీ కార్యక్రమం జరుగుతోందని కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్, మార్చి 18

మూడు తరాల నుంచి [illegible] మిల్లులు విద్యుత్‌ను దొంగతనంగా వాడిన [illegible] మొత్తం రు. 6.91 లక్షల జరిమానా విధించింది.

తక్కిన మిల్లులో రెండు శ్రీకాకుళం, ఒకటి విశాఖజిల్లాకు చెందినవి. విద్యుత్ మిల్లులు రెండు నెల్లూరుజిల్లాలోని కావలి [illegible]. ఈ పరిశ్రమలకు విద్యుత్ కనెక్షన్లు రద్దుచేశారు.

బ్లాకుమార్కెటీర్ల బ్లడ్ గ్రూప్

న్యూఢిల్లీ, మార్చి 10

బ్లాకుమార్కెటీర్లు, స్మగ్లర్లు, లంచగొండులు, గుత్తపెట్టుబడిదారుల రక్తదానం, దానివల్ల పొందే అనారోగ్యకరమైన ప్రభావం ఆరోగ్యవంతుల స్వభావంలో మార్పు తెస్తుందా?

ఈ ప్రశ్నను నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా లేవనెత్తారు.

దీనిపై ప్రభుత్వం ఇంతవరకు పరిశీలన జరపలేదని ఆరోగ్యశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎ. కె. ఎం. ఇషాక్ సమాధానమిచ్చారు. కాని అటువంటి వ్యక్తులు రక్తదానం చేయరు కదా అని వెంటనే మంత్రి చమత్కరించారు.

నగరంలో నేటి సినిమాలు

శ్రీనివాస్	రామాంజనేయ యుద్ధం
శ్రీ పార్వతి	ఎవరికివారే యమునాతీరే
రాజకుమారి	దేవుడు చేసిన పెళ్ళి
శ్రీ మారుతి	పాండురంగ మహత్మ్యం
శేష్‌మహల్	దునియా కా మేలా
[illegible]	కథానాయకుని కథ
అలంకార్	యశోద కృష్ణ
శ్రీరామా	[illegible]
లిబర్టీ	టోరా టోరా టోరా
[illegible]	రాజ్యంలో రాబందులు
శ్రీ కనకదుర్గ	ప్రేమ కానుక
[illegible]	[illegible]
[illegible]	[illegible] గారి అమ్మాయి
లక్ష్మీ టాకీస్	[illegible]
అప్సర	చిన్ననాటి కలలు
[illegible] హింద్	[illegible]
నటరాజ్	అభిమానవతి
శ్రీ [illegible]	హాత్ కీ సఫాయి
వెంకటేశ్వర	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]

పురుషునితో సమంగా స్త్రీకి ఆస్తిపై హక్కు

తెనాలి సభలో శ్రీమతి కృష్ణవేణి సంజీవయ్య విజ్ఞప్తి

తెనాలి, మార్చి 13

స్త్రీకి పురుషునితో సమానంగా ఆస్తిపై హక్కు ఇవ్వాలని ఈ నెల 16న జరిగిన తెనాలి తాలూకా మహిళా మహాసభలో శ్రీమతి కృష్ణవేణి సంజీవయ్య అన్నారు.

అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా యువజనశాంతి మహిళామండలి, ప్రదేశ్ మహిళా సమాఖ్యలు ఏర్పాటు చేశారు.

పురుషులతో పాటు స్త్రీకి సమానవేతనం ఇవ్వాలని, ఒక సమాజం యొక్క ప్రగతి, నాగరికత అది స్త్రీ పట్ల ప్రవర్తించే విధానం మీద ఆధారపడి ఉంటుందని ఆమె అన్నారు.

శ్రీ వెన్నవనేని వెంకట్రావు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనారాయణ ప్రభుత్వం చేసిన శాసనాలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. భూగరిష్ట పరిమితి చట్టాల అమలును ఆలిండియా వుమెన్స్ కాన్ఫరెన్స్ వ్యతిరేకించినందుకు ఆయన విచారం వ్యక్తం చేశారు.

స్త్రీ సంక్షేమం పట్ల కమ్యూనిస్టేతర దేశాలకన్నా కమ్యూనిస్టు దేశాలలో ఇతోధిక శ్రద్ధ వహిస్తున్నారని ప్రదేశ్ మహిళా సమాఖ్య కార్యదర్శి శ్రీమతి గుజ్జుల సరళాదేవి అన్నారు.

ప్రస్తుత భూపరిమితి చట్టాలు ఏవిధంగాను కూడా మహిళల హక్కులకు భంగకరంగా వుండబోవని తెనాలి అర్బన్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ ఆలపాటి ధర్మారావు అన్నారు.

వరకట్న దురాచారాన్ని నిర్మూలించడానికి సంపూర్ణ సహకారం ఇవ్వాలని అన్ని వర్గాల ప్రజలను వి.ఎస్.ఆర్. కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీమతి అంగెలా సాలమన్‌రాజు కోరారు.

శ్రీమతి కె. అన్నపూర్ణ (తెనాలి మహిళా మండలి అధ్యక్షురాలు) డాక్టర్ కె.వి. కృష్ణకుమారి, శ్రీమతి జి. రాజేశ్వరి, శ్రీమతి యన్. రాజకుమారి, శ్రీమతి టి. రాజమ్మలు కూడా ప్రసంగించారు.

సభకు శాంతి మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి పి. కోటేశ్వరమ్మ అధ్యక్షత వహించారు.

శ్రీమతి కె. కృష్ణకుమారి కృతజ్ఞతాభివందనలతో సభ ముగిసింది. తొలుత సభికులకు శ్రీమతి కె. ఆంధ్రభారతి (కోశాధికారి) స్వాగతం చెప్పారు.

అసోసియేషన్ కార్యవర్గానికి ఈ క్రింది వారిని మహాసభ ఎన్నుకున్నది.

డాక్టర్ కె.వి. కృష్ణకుమారి (గౌరవాధ్యక్షురాలు), శ్రీమతి కె. జయప్రద (అధ్యక్షురాలు), శ్రీమతులు కె. నాగేంద్రమ్మ, ఉదయలక్ష్మి, యన్. నాగేంద్రమ్మలు ఉపాధ్యక్షులుగానూ, శ్రీమతి కె. ఆంధ్రభారతి ప్రధాన కార్యదర్శిగానూ, శ్రీమతులు వి. సీతారెడ్డి, వి. హైమావతి, వెంకాయమ్మలు సంయుక్త కార్యదర్శులుగానూ, శ్రీమతి యన్. రాజకుమారి కోశాధికారిగానూ ఎన్నికయ్యారు.

చైతన్య శిఖరం గ్రంథం ఆవిష్కరణ

హైదరాబాదు, మార్చి 17

ఇటీవల ఆంధ్ర సారస్వత పరిషత్తు భవనములో జరిగిన 'నవోదయం' ప్రథమ వార్షికోత్సవ సభకు ముఖ్య అతిథిగా శ్రీ ఓ. చిన్నపరెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా చైతన్యశిఖరం గ్రంథావిష్కరణను శ్రీ బెజవాడ గోపాలరెడ్డి చేశారు. తరువాత డాక్టర్ ఆరిసెరాల విశ్వం, శ్రీ ఉన్నం సత్యనారాయణాచార్యులు శ్రీ సి. నారాయణరెడ్డిని ప్రశంసించారు.

తొలుత సభికులకు, సంస్థ అధ్యక్షుడు డా॥ ఓ.వి. సుబ్రహ్మణ్యం స్వాగతం పలికారు.

సంస్థ ఉపాధ్యక్షులు శ్రీ శ్రీధర వార్షిక నివేదిక చదివారు.

డాక్టరు సి. నారాయణరెడ్డి తాను చైతన్యశిఖరమునకు చేరుకునే యాత్రలో ఉన్నానని, నా మతం స్వాప్నికవాదం అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ దేవులపల్లి రామానుజరావు సంస్థ కృషిని అభినందించారు.

సంస్థ సంయుక్త కార్యదర్శి శ్రీ రాజా వందన సమర్పణతో కార్యక్రమము ముగిసినది.

మెంటల్ ఆసుపత్రి యూనియన్ మహాసభ

హైదరాబాదు, మార్చి 17

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్‌కు చెందిన మెంటల్ ఆసుపత్రి మెడికల్ ఎంప్లాయీస్ ఐదవ మహాసభ అక్కడ శ్రీ రామ్‌సింగ్ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా యూనియన్ జెండాను యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ డి. వసవయ్య ఎగురవేశారు.

మహాసభను శ్రీ జి. రామచందర్ ప్రారంభించారు.

ఆసుపత్రిలో పరిస్థితి మెరుగుపడి రోగులకు సౌకర్యాలు కల్గించాలని మహాసభ తీర్మానించింది. మహాసభ కార్యవర్గానికి 23 మందిని ఎన్నుకొన్నది. ఈ క్రిందివారు ఆఫీసు బేరర్లుగా ఎన్నికయ్యారు.

శ్రీ టి. యన్. సామ్యుల్ అధ్యక్షులుగానూ, శ్రీయుతులు యం. డి. యాకూబ్, జంగిరెడ్డి, జాన్సి, వసంతకోసేలు ఉపాధ్యక్షులుగాను, శ్రీ రామ్‌సింగ్ కార్యదర్శిగాను, శ్రీయుతులు యం. ఎ. ఖాదర్, యం. డి. యూసఫ్, అబ్దుల్ వహీద్, సత్యనారాయణలు సహాయ కార్యదర్శులుగాను, శ్రీ ఖాజా మొయినుద్దీన్ కోశాధికారిగా ఎన్నికయ్యారు.

వ్యవసాయకార్మిక, రైతుసంఘసభ్యత్వం

హుజూరాబాదు, మార్చి 17

కరీంనగర్ జిల్లా హుజూరాబాదు తాలూకాలోని, ఎలుగులగుట్ట ప్రాంతం మరియు సిరిసేడు వగైరా గ్రామాలలో కరీంనగరం జిల్లా రైతు సంఘ కన్వీనర్ శ్రీ డి. మల్లయ్య ఈమాసములో పర్యటించి రైతు, కూలీల సమావేశము జరిపారు.

రైతులు, కూలీలు అతి ఉత్సాహముతో ముందుకు వచ్చి ప్రజాసంఘాల సభ్యత్వం స్వీకరించారు. అప్పటికప్పుడే పై రెండు గ్రామాలలో 500 రైతుసంఘ సభ్యత్వం, 500 వ్యవసాయ కార్మికసంఘ సభ్యత్వం పూర్తి అయింది.

చేనేత వస్త్రాల అమ్మకం రిబేటు రద్దు చేయవద్దు

వరంగల్, మార్చి 18

చేనేత వస్త్రాల అమ్మకంపై రిబేటు మంజూరుచేసే విధానాన్ని ప్రభుత్వం రద్దు పరుస్తున్నదని ఇటీవల శాసనసభలో చేనేత పద్దుపై చర్చకు సమాధానమిస్తూ చేనేత శాఖామంత్రి ప్రకటించారు. చేనేత పరిశ్రమ సంక్షోభ ప్రత్యామ్నాయంగా ఒక పథకం రూపొందించబడేవరకు ఈ రిబేటును మంజూరుచేసే విధానాన్ని రద్దు పరచరాదు. చేనేత సహకార సంఘాల నిర్వహణకు ఒక విధానం కల్పించటమే కాగలదు రిబేటు స్కీము మన రాష్ట్రానికి మాత్రమే పరిమితమైనది కాదు.

ప్రత్యామ్నాయమైన స్కీం అమలులోకి వచ్చేవరకు ఈ రిబేటు విధానం రద్దు పరచరాదని చింతపట్టు వరకూ మరియు షెడ్యూలు చేనేత సహకార సంఘ మహాసభను ప్రారంభిస్తూ జిల్లా చేనేత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బూరెడ రాజలింగం కోరారు.

గత సంవత్సరం హైదరాబాద్‌లో జరిగిన ఒక సమావేశంలో టెక్స్‌టైల్స్ కమీషనర్ కూడా ఈ రిబేటు విధానాన్ని ఆలిండియా స్కీం అని, దీనిని కేంద్రస్థాయిలో అలా చింతపట్టుతూ యుంటుందని చెప్పటాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

ఈ సభకు సంఘాధ్యక్షులు శ్రీ కొడుముల్ల కోటయ్య అధ్యక్షత వహించారు.

తెలంగాణా చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఈగ శ్రీహరి హ్యాండ్లూమ్ ఆఫీసర్ యస్. వెంకటస్వామి, హసన్‌పర్తి చేనేత సంఘ కార్యదర్శి శ్రీ బత్తుల సోమయ్య మాట్లాడుతూ, సంఘాలలో ఉత్పత్తి హెచ్చుగా తయారుచేయించాలని ప్రజల అభిరుచికి అనుగుణంగా నాణ్యతగల వస్త్రాలు, నవారు ఉత్పత్తి చేయాలని, కార్యకర్తలు నిజాయితీతో సక్రమంగా సంస్థల నిర్వహణ చేయాలన్నారు.

సమ్మయ్య శ్రీ [illegible] కార్యదర్శి నివేదిక, 1973-74 సం. బడ్జెట్‌ను 1974-75 సంవత్సరం అంచనా బడ్జెట్‌ను మహాసభ వాదోపవాదాల మోదించారు. సంఘ పక్షంగా హైకోర్టు శ్రీ కొడుముల్ల రాజలింగం, జిల్లా సహకార బ్యాంకుకు శ్రీ కొడుముల్ల మల్లయ్య ఎన్నుకోబడ్డారు. శ్రీ మల్లయ్య వందన సమర్పణతో సభ ముగించబడినది.

సామిల్లు వర్కర్సు యూనియన్ మహాసభ

రాజమండ్రి, మార్చి 17

స్థానిక ప్రభుత్వ సామిల్లు వర్కర్స్ యూనియన్ ఆరవ మహాసభ ఇటీవల జరిగింది. మహాసభకు శ్రీ పి. అప్పారావు అధ్యక్షత వహించారు.

కార్మికుల సమస్యలపై యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ దాసరి భాస్కరరావు ప్రసంగిస్తూ సామిల్లు కార్మికులకు చట్ట ప్రకారం బోనస్ చెల్లించవలసి వున్నప్పటికీ సెక్షన్ 34 క్రింద బోనస్ రాదని యాజమాన్యం తిరస్కరిస్తున్నదని, కార్మికులకు బోనస్ చెల్లించేట్లు చూసేందుకు ప్రభుత్వం వెంటనే పూనుకోవాలని కోరారు.

గత సమ్మెలో పెట్టిన కార్మికుల డిమాండ్లపై ప్రభుత్వం అంగీకరించినట్లు ఎట్టి చర్య తీసుకోనందున కార్మికులు ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకోవాలని అన్నారు.

కార్యదర్శి నివేదికను, జమా ఖర్చుల నివేదికను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శ్రీ ఎ. వి. రమణయ్య, శ్రీ దాసరి భాస్కరరావులు తిరిగి ఎన్నికయ్యారు.

మహాసభ ప్రారంభంలో దొంతగాని పోలీసు కాల్పులలో మరణించినవారికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది.

టీచర్ గ్రాంట్లకు ప్రత్యేక రద్దు

మున్సిపల్ టీచర్లకు నూటికి నూరు పాళ్ళ గ్రాంట్లు ఇస్తూ జారీచేసిన ఉత్తర్వులో ప్రత్యేక పద్దు ఏర్పరచాలని. మున్సిపల్ ఎడ్యుకేషన్ నిధులను మినహాయించి ప్రస్తుతం గ్రాంటు ఇవ్వబడుతున్నాయని, అలాకాకుండా మున్సిపల్ ఎడ్యుకేషన్ నిధులను ప్రభుత్వానికి జమకట్టి పూర్తి గ్రాంటు ఇవ్వాలని శాసనమండలి సభ్యులు శ్రీ దండు శివరామరాజు ఒక ప్రకటనలో కోరారు.

ఎయిడెడ్ సెకండరీ స్కూళ్ళలో నాన్ టీచింగ్ సిబ్బందికి పరీక్ష శ్రద్ధతో అర్హతలున్న వారిని తీసుకోవాలని ఆయన కోరారు.

ఎయిడెడ్ మేనేజ్‌మెంట్ క్రిందగల విద్యా సంస్థలలో పనిచేసేవారికి బదిలీ చేసినప్పుడు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి టి.ఎ.లు ఇవ్వటంలేదు. కొన్ని సంస్థలు ఇతర జిల్లాలకు కూడా బదిలీ చేస్తున్నాయి. డి.ఇ.ఓ. అనుమతితో జిల్లా ట్రాన్స్‌ఫరు డి.పి.ఐ. అనుమతితో ఇతర జిల్లాల ట్రాన్స్‌ఫరు జరిపే వారికి టి.ఎ.లు ఇవ్వాలని కోరారు.

ఆయన రాజమండ్రి వచ్చిన సందర్భంగా స్థానిక ఉపాధ్యాయులు విందు చేశారు.

తిర్మల్ రెడ్డి స్మారక సభ

జనగామ, మార్చి 17

1948లో పోలీసు చర్య అనంతరం పై విఖ్యాతి కాల్చివేయబడిన గంగసాని తిర్మల్‌రెడ్డి స్మారక సభ ఈ నెల 9న గబ్బెట గ్రామంలో జరిగింది.

తొలుత 300 మందితో ఊరేగింపు తరువాత బహిరంగసభ జరిగింది.

శ్రీ చిర్రావూర్ రెడ్డి జెండాను ఎగురవేశారు. శ్రీ రామనర్సు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. సభలో శ్రీయుతులు వి. సర్వారెడ్డి, పి. అప్పలాచారి, డి. రామస్వామి, కుమ్మరరామస్వామిలు ప్రసంగించారు.

గిద్దలూరు సమితిలో అవకతవకలు

నెలల తరబడి టీచర్లకు వేతనాలు ఇవ్వని స్థితి

గిద్దలూరు, మార్చి 18

ప్రకాశంజిల్లా గిద్దలూరు పంచాయతీ సమితిలో 160 ప్రాథమిక పాఠశాలల్లో 452 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. సకాలంలో జీతాలు బట్వాడా జరగనందున 100 కి పది రూపాయల వడ్డీతో అప్పులు తెచ్చుకుని బ్రతుకవలసిన దుస్థితి పట్టింది.

సమితి సిబ్బంది హెచ్చుమంది రాజకీయ బంధువులు కావటంవల్ల ఏకాలంలో ఏ సమస్యా పరిష్కారం కావటం లేదు. ఎందరు బి.డి.ఓ.లు మారినప్పటికీ ఈ సిబ్బందిపై క్రమశిక్షణ పెట్టడానికి అధికారం లేదు. అందువల్ల 10-15 సంవత్సరముల నుండి సమస్యలు పేరుకొని పోయాయి.

విపరీత జాప్యం

విద్యా పాలనలో అన్ని కలగూరగంప చేస్తున్నారు. అందువల్ల విద్యావిధులలో సాటునచ్చి ఉపాధ్యాయులకు సక్రమంగా జీతాలు అందడం లేదు. జనవరి, ఫిబ్రవరి రెండు మాసములకు జీతాలు రావడంలేదని ప్రతి ఉపాధ్యాయుడు రు. 3,000లు పోస్టు ముడుపులు చెల్లించుకొని జిల్లా విద్యాశాఖ ఎడ్యుకేషన్ ఆఫీసరును, బి.డి.ఓ.ను, గుమాస్తాలను సంప్రదిస్తున్నారు. ఏంతో అవసరంలో ఫిబ్రవరిలో యాత్రలు నడిపారు. కాని లెక్కలు తేలేదు మార్చి ఆఖరుకు తేల్చుతామని సమితి అధ్యక్షుల హామీ మీద కొద్దిగా విరమించారు. ఈ నెల 6వ తేదీనుండి 12వ తేదీవరకూ జనవరి, ఫిబ్రవరి నెలల జీతాలు బట్వాడా చేశారు.

1968 నుండి పరిష్కారం కాని అరియర్స్ ఇంక్రిమెంట్లు అనేకం ఉన్నాయి. 1973 నవంబరు, డిసెంబరు, జనవరి నెలల అరియర్స్ పరిష్కారం కాలేదు.

1974 సంవత్సరం 4 నెలల ఇంక్రిమెంటు అనవసర్యంగానే యున్నది.

గత జనవరి నుండి పెంచిన కరువు భత్యము ఇవ్వలేదు, ఫారిస్టు సమితి అధికారులు జీతములలో కలిపి తీసుకున్నారు. కాని టీచర్లకు మాత్రం జీతములో కలిపి కానీ ఒక చెల్లించక పోవటం సమితి అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు.

దీనితోపాటు ప్రావిడెంటు ఫండు వీరి కటిన ఖాతాలు వీరికి పంపే లెక్కలు పక్క తేలక సతమతమవుతున్నారు. ఒకరి కట్టిన ప్రావిడెంటు ఫండు మరొకరికి జమకట్టిన సంఘటనలు కూడా కలవు. ఒక పేరా టీచరు ఏడుసంవత్సరాలు ప్రావిడెంటు ఫండు కట్టలేకపోయినప్పటికీ అలాగే జమకట్టినట్లు ఈ మధ్యనే గుర్తించారు.

ఇన్సూరెన్సు కటిన వారికి లెక్కలు తేల్చలేదు. వారి ఇన్సూరెన్సు మొత్తాలు వారికి ఇవ్వలేదు. జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాలను పంపినప్పటికీ వారికి ఇవ్వబడలేదు. వీటన్నిటికి ప్రధాన కారణం సమితి సిబ్బంది నిర్లక్ష్యం, బి.డి.ఓ. ఉదాసీనత అని చెప్పుకుంటున్నారు. కాని వీటి అన్నిటిని పరిష్కరించే శ్రద్ధ కలిగివుండి లెక్కలు తేల్చడం, ప్రతి నెల 4, 5 తేదీలలో జీతాలు బట్వాడా చేయడం, నెలల తరబడి ఉపాధ్యాయులను తిప్పడం, వారిని నానా దుర్భాషలాడటం కట్టిపెట్టి ప్రతిరోజూ ఒక ఫిర్కా ఉపాధ్యాయులకు, మూడు రోజులలో 3 ఫిర్కాలవారికి బట్వాడా చేయడం, ఇంక్రిమెంట్లు, అరియర్సు, పెరిగిన కరువుభత్యం త్వరగా పరిష్కరించడం, ప్రావిడెంటుఫండు, ఇన్సూరెన్సు లెక్కలు సక్రమ పద్ధతిలో పెట్టించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

మంగళగిరి మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రథమ మహాసభ

మంగళగిరి, మార్చి 18

మంగళగిరి మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రథమ మహాసభ ఇటీవల అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది.

యూనియన్ అధ్యక్షులు శ్రీ చిమ్మన నాగభూషణం పతాకావిష్కరణ చేసి సభకు అధ్యక్షత వహించారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ బిట్రా సూర్యనారాయణ నాయకులకు స్వాగతంచెప్పి ఆహ్వానించిన అనంతరం సభలో రాష్ట్ర మున్సిపల్ వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ ఎ. కోటేశ్వరరావు ఉపాధ్యక్షులు శ్రీయుతులు ఎ. చిన్నముని, కె. ఎ. రాఘవులు, విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ యమ్. పోతరాజుగార్లు సంవత్సర కాలంలో యూనియన్ సాధించిన అభివృద్ధిని తెలుసుకొని యూనియన్ రాష్ట్రంలోనే ఆదర్శంగా వున్నదని ప్రశంసించి విజయవాడలో జరిగిన రాష్ట్ర యూనియన్ కార్యవర్గ నిర్ణయాలు తెలియచేశారు.

పనిహీనులు నెలకు క్రింద మార్క్సిస్టు నాయకత్వం క్రిందవున్న ఈ యూనియన్ సభ్యులు అధిక వడ్డీ వ్యాపారులకు నాలుగు వేల రూపాయలు బాకీపడి నెలకు నూటికి యిరవై ఐదు వంతున ప్రతినెలా వడ్డీ క్రింద వెయ్యిరూపాయలు చెల్లించుచూ వచ్చారు. జీతం వడ్డీ వ్యాపారుల చేతిలో పెట్టి నెలంతా వడ్డీ వ్యాపారుల దయాభిక్షమీదనే బ్రతికే దుర్భర పరిస్థితిలో వున్న కార్మికులను కమ్యూనిస్టు పార్టీ జోక్యం చేసుకొని వడ్డీ వ్యాపారుల దోపిడీని అరికట్టి వడ్డీ వ్యాపారుల బాకీలు తీర్పించి, యూనియన్ బాధ్యతమీదనే నియ్యం తెప్పించి కార్మికులకు పరపతిచేసి కార్మికుల డబ్బు పద్దెనిమిది వందలు నిల్వచేయటం జరిగింది, లాభం క్రింద మిగిలిన ఈ మొత్తంనుంచి యూనియన్ సభ్యులైన వర్కర్సు అందరికీ మగ వారికి షర్టు పీసు, స్త్రీ కార్మికులకు చీరె జాకెట్టు పంచి ఇవ్వగలిగిందని కార్యదర్శి నివేదికలో తెలిపారు.

యూనియన్ కృషిని అభినందిస్తూ భారత్ స్టీల్ ఎంటర్‌ప్రైజెస్ రోలింగ్ మిల్లు ఎంప్లాయీస్ యూనియన్ సహాయ కార్యదర్శి శ్రీ కె. ఎ. రత్నం, బేల్దారు వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ కంచె వెంకటేశ్వర్లు, మాజీ పంచాయతి సర్పంచ్ శ్రీ రామవరపు కోటేశ్వరరావు చేనేత కార్మిక సంఘం తరపున శ్రీ సుబ్బరామి వెంకట కోటేశ్వరరావు మున్సిపల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ సుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ షేక్ అహమ్మద్ అలీ, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ కొంకా వెంకటరత్నం, జిల్లా ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఆర్. వీరాంజనేయులు మాట్లాడారు.

నూతన సంవత్సరానికి యూనియన్ అధ్యక్షులుగా శ్రీ చిమ్మన నాగభూషణం, ప్రధాన కార్యదర్శి శ్రీ బిట్రా సూర్యనారాయణ, కోశాధికారిగా శ్రీ కొత్తపల్లి శ్రీరామయ్య కార్యవర్గ సభ్యులుగా ఎనిమిదిమందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వల్లూరు గంగాధరరావు వర్కర్సుకు నూతన వస్త్రాలు యూనియన్ తరపున బహూకరించారు.

మున్సిపల్ వర్కర్సును 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, అందుకొరకు రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 15వ తేదీ జరిగే సమ్మెలో పాల్గొనాలని తీర్మానించారు.

కేంద్ర ప్రభుత్వం విధించిన వేతన స్తంభన చట్టాన్ని రద్దు చేయాలని, వెంటనే భూసంస్కరణలు అమలు జరపాలని, మున్సిపల్ వర్కర్సుకు 10 రోజుల కరువు భత్యం, నిత్యావసర వస్తువులు సప్లై ప్రభుత్వం బాధ్యత వహించాలని, గృహవసతి కల్పించాలని కోరుతూ తీర్మానించారు.

బి. డి. ఓ.కు విన్నపాలు

మంగళగిరి పంచాయతి సమితి ఆవరణలో సమితి అధ్యక్షులు శ్రీ గుజ్జుల గంగాధర రెడ్డి అధ్యక్షతన సమితి బి. డి. ఓ.గా పని చేస్తున్న శ్రీ కె. కోటేశ్వరరావు బదిలీ అయిన సందర్భములో వీడ్కోలు సభ ఏర్పాటైంది. శ్రీ కోటేశ్వరరావు స్థానే వచ్చిన శ్రీ జి. వెంకటరెడ్డికి నూతన స్వాగతం లభించింది. శ్రీ కౌసయ్య (ఎడ్యుకేషనల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు) అతిథిని సభకు పరిచయం చేశారు. శ్రీయుతులు అబ్దుల్ ఖాదర్, సమితి మేనేజరు, పి. వి. రామారెడ్డి (డిప్యూటీ ప్రెసిడెంట్) నందిరాజు నారాయణమూర్తి యం. జె. నారాయణ, శ్రీ కె. కోటేశ్వరరావు నిర్వహించిన బాధ్యతలు, సేవలను పేర్కొన్నారు.

శ్రీ గుజ్జుల గంగాధర రెడ్డి మాట్లాడుతూ పంచాయితీ అభివృద్ధి కార్యక్రమమైన ఓపెన్ ఎయిర్ థియేటరు నిర్మాణం రూ. 40,000/-ల ప్రజా విరాళాలతో మంగళగిరి సమితి ఆవరణలో నెలకొల్పడం ముదావహం అని అన్నారు. త్వరలో పూర్తి కానున్న ఓపెన్ ఎయిర్ థియేటరు సమితిలోని అధికారులంతా శ్రద్ధ వహించి మార్చి చివరినాటికి పూర్తిచేయవలెనని సభలో విజ్ఞప్తి చేశారు.

పెనుమాక గ్రామంలో శ్రీమతి గాదె కాంతమ్మ, భర్త నాగిరెడ్డి జ్ఞాపకార్థం తమ స్వంతఖర్చుతో రు. 10000 లు ఖరీదుగల ఎలిమెంటరీ స్కూలు భవనాన్ని నిర్మించి ఇచ్చిన సహాయాన్ని ప్రశంసించారు. ఆ కొత్త భవనానికి శ్రీ గంగాధర రెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపారు.

సింగరేణి కాలరీస్‌లో ప్రమాదాలు

భద్రతా నియమాలపట్ల అలక్ష్యం

కొత్తగూడెం, మార్చి 17

ఈ మధ్య బొగ్గు ఉత్పత్తి పెరుగుదల నెపంతో సింగరేణి కాలరీస్ మేనేజిమెంటు రక్షణ నియమాలను పూర్తిగా ఉల్లంఘించుటతో పదునాలుగు మంది గని కార్మికులు దుర్మరణంపాలు అయినారు.

కొత్తగూడెంలో 4 గురు, యెల్లందులో ఒకరు, రామగుండంలో 3 గురు బెల్లంపల్లి, మందమర్రి డివిజన్‌లలో 6 గురు ప్రమాదాలలో మరణించారు. గనులలో పై కప్పులకు (రూఫ్) సపోర్టు లేకపు, కావలసిన పనిముట్లు, పరికరాల రక్షణ లేకుండా పోయింది.

దీనివల్ల ఉత్పత్తి క్షీణించడమే కాక, కార్మికులు పనులకు హాజరవటం తగ్గిపోయింది. కార్మికులు భయాందోళనలతో యున్నారు. ప్రమాదాలకు మేనేజిమెంటు వారి పూర్తి నిర్లక్ష్యం అని కార్మికులు భావిస్తున్నారు.

ఈ ప్రమాదాలకు కారణభూతులైన సింగరేణి కాలరీస్ మేనేజిమెంటువారిపై తగు విచారణ జరిపించాలని, ప్రమాదాల నివారణకు గట్టిచర్యలు తీసుకోవాలని, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు గని కార్మికులు విజ్ఞప్తిచేయుచున్నారు.

కృష్ణదేవిపేటలో శాఖా సమావేశాలు

విశాఖపట్నం, మార్చి 17

విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం తాలూకా కృష్ణదేవిపేటలో పార్టీ శాఖ సమావేశం శ్రీ గౌరి నాయుడు అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో జిల్లా సమితి సభ్యులు శ్రీ కోమాకుల నారాయణమూర్తి తాలూకా సమితి సహాయ కార్యదర్శి శ్రీ చుక్కల రాజారావు, తాలూకా సమితి కార్యదర్శి శ్రీ మాకిరెడ్డి దేవుడు, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ మేకా మూర్తిరాజులు ప్రసంగించారు.

పాతకృష్ణదేవిపేటలో

పాత కృష్ణదేవిపేటలో శ్రీ వట్యాల దేవుడు అధ్యక్షతన పార్టీ శాఖ సమావేశం జరిగింది. సమావేశంలో శ్రీ చుక్కల రాజారావు, శ్రీ కోమాకుల నారాయణమూర్తి, శ్రీ మాకిరెడ్డి దేవుడు ప్రసంగించారు.

హోమియో వైద్యసంఘం విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 18

ఆంధ్ర, తెలంగాణా ప్రాంత చట్టాలను సమన్వయపరచాలని, 1964 మార్చిలో వెలువడిన లా కమిషన్ 24వ నివేదికను ప్రకటించి అమలుపరచాలని ఇటీవల శ్రీ యం. వి. యస్. నారాయణరావు అధ్యక్షతన సమావేశమైన ఆంధ్రప్రదేశ్ హోమియోపతి వైద్య సంఘం కోరింది.

హోమియోపతి బోర్డు ఓటర్ల లిస్టును ప్రకటించి ఎన్నికలు జరపాలని, హోమియోకు ప్రత్యేక డైరెక్టరేట్‌ను నెలకొల్పాలని, రిన్యూవల్ ఫీజు 10 రూపాయలకు తగ్గించాలని ఈ సమావేశం కోరింది.

తిరుపతి ప్రభుత్వ హోమియోపతి వైద్య కళాశాలను నిర్మించాలని ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

టేనర్‌పేటలో యువజన గ్రంథాలయం

విజయవాడ, మార్చి 18

స్థానిక టేనర్‌పేట యువజన గ్రంథాలయాన్ని శ్రీ అర్. బసాక్ ప్రారంభించారు.

తొలుత పట్టణ కౌన్సిలర్ సభ్యులు శ్రీ యస్. వెంకటేశ్వరరావు ఎజెండా ఆవిష్కరించారు. అనంతరం శ్రీ మౌలాలీ అధ్యక్షతన జరిగిన సభలో పలువురు వక్తలు ప్రసంగించారు.

సాంకేతికోపాధ్యాయుల సమావేశము

అనకాపల్లి, మార్చి 17

విశాఖ జిల్లా సాంకేతికోపాధ్యాయుల సర్వసభ్య సమావేశము ఇటీవల అనకాపల్లి పెద్దిరాజు పేట అప్పర్ ప్రైమరీ పాఠశాలలో, రాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ కె. రామకోటయ్య అధ్యక్షతన జరిగింది. హైదరాబాదులో జరుగనున్న ప్రథమ మహాసభ సందర్భమున ఆంధ్రప్రదేశ్ క్రాఫ్టు ఉపాధ్యాయులు జిల్లానుండి అత్యధిక సంఖ్యలో పాల్గొనవలెనని యీ సమావేశం నిర్ణయించింది.

సమావేశంలో శ్రీ డి. వి. రామం, శ్రీ యం. సముద్రం ప్రసంగించారు. జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. రాజారావు వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

పిచ్చివాని చేతిలో రాయివల్ల హత్య

హైదరాబాద్, మార్చి 18

ఎర్రగడ్డ పిచ్చాసుపత్రిలో ఒక రోగి ప్రక్కనున్న మరో రోగిని రాయితో కొట్టడంతో అతను మృతి చెందాడు.

మరో రోగి గాయపడగా ఉస్మానియా ఆస్పత్రికి చికిత్సకై పంపినట్లు పోలీసులు నేడు తెలిపారు.

చీరాల, మార్చి 11

[illegible] నుండి దొంగిలించబడిన రు. 16 వేల విలువగల ఆస్తి అమాకి దొంగిలించబడినది ఇటీవల విజయవాడనుండి యిక్కడికి వచ్చిన పోలీసు సిబ్బంది తెలియచేసింది. (ప్ర. వి.)

స్వీకారం

1. కవోష్ణ బాష్పం.
కరుణీయ హాసం
(ఖలీల్ జిబ్రాన్ కథలు)
వెల: రు. 2.50

2. భావుకా చయము
పేరంటాలి
(ఖలీల్ జిబ్రాన్ సూక్తులు)
వెల: రు. 2.50

3. ఎదురుతిరిగిన ఆత్మలు
(1. శ్రీమతి రోజ్ హసను)
గోరింగోడు
(ఖలీల్ జిబ్రాన్ కథలు)
వెల: రు. 2.50
అనువాదం 'భరతవరం'
అనువదించిన పై మూడు పుస్తకాలు: చతుర్వేదుల పార్థసారథి
గుంటూరు-4.

మానవ శరీర ధర్మశాస్త్రము
(Human Phyziology
సామవేదం శ్రీరామమూర్తి
వెల: రు. 3.00
వివేకానంద పబ్లిషర్స్,
కస్తూరిబాయిపేట, విజయవాడ-10.

చేతన

రాజకీయ, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక
సచిత్ర మాసపత్రిక
విడిప్రతి: 0.50
సంవత్సర చందా: రు. 25/-
అర్ధ సంవత్సర చందా: రు. 13/-
సర్క్యులేషన్ మేనేజరు, చేతన,
5-8-356 చిరాగ్ అలీ లేన్,
హైదరాబాదు-500001.

టుప్రమీలు

గీతాలు: మల్లిక్: చిత్రాలు: మోహన్, టి.వి.
వెల: రు. 1.50

1. ప్రతులకు: హైదరాబాదు అభ్యుదయ రచయితల సంఘం, సుల్తాన్‌మార్గ్ హైదరాబాదు-500029
2. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ-2
3. విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్ బజారు, హైదరాబాదు

రేడియో

శుక్రవారం మార్చి 21
శక 1896 ఫాల్గుణ 30

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలో సైకిల్స్)

6.00 వందేమాతరం; 6.10 భక్తిరంజని, స్వాతితిరునాళ్, శ్యామ నరసింహదాస్, సదాశివబ్రహ్మేంద్ర కీర్తనలు; 7.15 గాంధీ మార్గం; 7.25 సంగీతసుధ, కె. పి. అంజనాదేవి - నాదస్వరం; 7.45 చిత్రసీమ; 8.00 హిందీ పాఠం; 12.05 కె. రామలక్ష్మి; 1.10 చిత్రసీమ; 5.30 ఎ. వలి; 7.45 ఎం.పీ.ము; 8.30 లలిత సంగీతం - కనకవల్లి - ఇందిర; 8.45 నాటిక; 9.30 దక్షిణ ప్రాంత సంగీత సభ, [illegible] మల్లికార్జునశర్మ - వయొలిన్ [illegible] వెంకటేశ్వరరావు - మృదంగం; 10.30 వాతావరణ సూచన - ప్రసారసమాప్తి.

విజయవాడ

457.1 మీ. (840 కిలో సైకిల్స్)

6.00 వందేమాతరం; - [illegible]; ప్రసార విశేషాలు; 6.05 [illegible] కీర్తనలు; [illegible] దేవీస్తుతి, నాద లహరి; 7.15 గాంధీ మార్గం; 7.40 సంగీత శిక్షణ [illegible]; 11.45 చిత్రతరంగిణి; 12.00 ఎ. వరలక్ష్మి - వేణువు; 1.00 చిత్రతరంగిణి - [illegible]; 1.30 [illegible]; 2.10 చిత్రతరంగిణి; 5.30 వి. [illegible] - వేణువు; 6.20 చిత్రతరంగిణి - [illegible]; 6.30 ధర్మజ్యోతి; [illegible]; 7.45 యువవాణి; 8.15 పురపాలిక; 8.30 యువవాణి; 8.33 ఈరోజు పార్లమెంటులో; 9.30 దక్షిణ ప్రాంత సంగీత సభ [illegible]; 10.30 ప్రసార సమాప్తి

మహా విజయగాథ నేర్పుతున్న పాఠాలు

ఆండ్రి గ్రెచ్‌కో

సోవియట్ యూనియను లేకుండా, నాజీ సాయుధ బలాలు సర్వదిశలా ఎదుర్కొంటూ కృషి చేయకుండా యూరప్‌ను ఫాసిజం పెత్తనం నుండి విముక్తి చేయడం అసంభవమని చెప్పడానికి ఎన్నో నిదర్శనాలు ఉన్నాయని మార్షల్ ఆఫ్ సోవియట్ యూనియన్, సోవియట్ రక్షణమంత్రి ఆండ్రీ గ్రెచ్‌కో 'మహా విజయగాథ నేర్పుతున్న పాఠాలు' అనే వ్యాసంలో ఉద్ఘాటించారు.

సోవియట్ విజయానికి ఉండే అంతర్జాతీయ ప్రాముఖ్యాన్ని కొంచెపరిచేందుకు చరిత్రను వక్రీకరిస్తున్న నేటి బూర్జువా చరిత్రకారులను సోవియట్ రక్షణమంత్రి ఈ వ్యాసంలో విమర్శించారు.

కాదనుటకు వీలులేని యథార్థాలను కూడా తోసిపుచ్చి వారు నాజీ జర్మనీ ఓటమిలో సోవియట్ నిర్వహించిన నిర్ణయాత్మక పాత్రను నిరాకరిస్తున్నారన్నారు. రెండో ప్రపంచ యుద్ధం గురించిన చారిత్రిక సత్యం బూర్జువా సాహిత్యంలో వక్రీకరించబడుతూ ఉంది. సోవియట్-జర్మన్ యుద్ధరంగం యొక్క, సోవియట్ ప్రజల సమష్టి పోరాటం యొక్క ప్రాముఖ్యాన్ని కొంచెపరుస్తూ యీ సాహిత్యం ఇదీ, సోవియట్ సైన్యాల యుద్ధ తంత్ర స్వభావాన్ని అసత్యంగా చిత్రిస్తుంది. హిట్లరు జర్మనీమీది విజయాన్ని నిర్దిష్టం చేసిన విషయాలను విస్మరిస్తుంది.

ఈ నాటికీ కూడా సోవియట్‌పై జర్మనీ దాడి విఫలం కావడానికి ఏవేవో కారణాలను బూర్జువా చరిత్రకారులు కల్పిస్తూనే వున్నారు. "అసాధారణమైన ప్రాకృతిక కారణాలు" వాతావరణం విశాల భూభాగాలు ప్రత్యేకంగా పేర్కొంటూ, ప్రస్ఫుటముగా పేర్కొంటున్నారు. ఇతరులు వ్యక్తి ప్రత్యయాత్మక కారణాలను (అర్థం లేని నాయకుల విధానాలు, కార్యక్రమాలలో హిట్లరు అగ్రగామిత్వం జోక్యం చేసుకోవడమో, లేక "అంతుదొరకని రష్యన్ జాతీయ లక్షణాలో") ముందుకుతెస్తున్నారు. మాస్కో, స్టాలిన్‌గ్రాడ్, కుర్స్క్, బెర్లిన్ యుద్ధాలతో నాజీ జర్మనీ మీద నిర్ణయాత్మకములైన విజయాలు లభించాయని ఒప్పుకోక, వారు అట్లాంటిక్ యుద్ధం, ఉత్తరాఫ్రికా, మధ్యధరా సముద్రయుద్ధాలు ఉత్తర ఫ్రాన్సులో మిత్రరాజ్య సేనల ప్రవేశం వంటివే నిర్ణయాత్మక విజయాలు కలిగించాయని చెప్తుంటారు.

ఫాసిస్టు వ్యతిరేక పోరాటం ప్రపంచ పరివ్యాప్తం కావడానికి అమెరికా యుద్ధంలో చేరడం కీలక పాత్ర వహించిందని కొందరు రచయితలు చెప్తుంటారన్నారు గ్రెచ్‌కో.

కానివాస్తవం మరోపక్కం. ఏ విధంగా చూసినా రెండో ప్రపంచయుద్ధంలో సోవియట్-జర్మన్ రంగమే ప్రధాన యుద్ధరంగం. రంగ విస్తృతి, ఇరు పక్షాల పాల్గొన్న సైన్యాలు, యుద్ధ తీవ్రత, కాలవ్యాప్తి యుద్ధాల అంతిమ పర్యవసానం. యుద్ధకాలం అంతలో శత్రు సైన్యాలను సాధన సామగ్రిని అత్యధికంగా నష్టపరిచినది సోవియట్-జర్మన్ యుద్ధరంగం. నాజీ జర్మనీ, దాని అనుబంధ రాజ్యాల సైన్యాల మొత్తం 607 డివిజనులు ఈ రంగంలో ఓడింపబడి ధ్వంసం చేయబడినాయి. ఉత్తరాఫ్రికా, ఇటలీ యూరోప్‌లలో అమెరికన్, బ్రిటిష్ సైన్యాలు పటుకొన్నవి, విధ్వంసం చేసినది 176 డివిజనులు. అదీ యుద్ధం చివరి భాగంలో నాజీ జర్మనీ పరాజయం తథ్యమని తేలిపోయినాక.

యుద్ధం తీవ్రతను ప్రధానంగా భరించినది సోవియట్ ప్రజలేనని మిత్రులు అంగీకరిస్తూ వచ్చారని అన్నారు మంత్రి. కాని, ఫాసిజాన్ని ఓడించడంలో తమ దేశము, తమ సైన్యాలు నిర్వహించిన నిర్ణయాత్మక పాత్రను ఉద్ఘాటిస్తూనే సోవియట్ ప్రజలు ఎన్నడూ కూడా ఇది ప్రపంచమంతటిలోని స్వేచ్ఛాకాముక ప్రజలందరి ఉమ్మడి విజయమని ఎప్పుడూ చెప్పుతూ వచ్చారు. ఇప్పుడూ చెప్పుతున్నారు. 30 సంవత్సరాలనాడు తమపక్కనే సోవియట్ సైన్యంతో భుజం భుజం కలిపి పోరాటంలో పాల్గొన్న పోలిష్ సైన్యాల, చెకొస్లోవాక్ దళాల వీరత్వాన్ని విస్మరించలేము. నాజీ జర్మనీని ఓడించి, విజయాన్ని సాధించడంలో హిట్లర్ వ్యతిరేక కూటమిలోని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, తదితర మొదలైన దేశాల ప్రజలు చేసిన సహాయాన్ని ఘనంగా మెచ్చుకొంటున్నారు 'నార్మండీ-నీమెన్' రెజిమెంట్‌లోని ఫ్రెంచి పైలట్లు సోవియట్ భూమిమీద అనుపమ పోరాటం జరిపారు. ఫాసిస్టు వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నవారందరికీ స్లోవాక్ జాతీయ విప్లవ వీరులకు, వార్సా, ప్రాగ్, బల్గేరియా రుమేనియా తిరుగుబాటు వీరులకు, యుగోస్లావియా ప్రజా విమోచన యోధులకు, హంగేరీలోని ఫాసిస్టు వ్యతిరేక దేశభక్త యోధులకు భయానక హింసాకాండ సాగుతున్న పరిస్థితులలో స్వేచ్ఛ కోసం పోరాడిన జర్మనీ ప్రజాస్వామ్యవాదులకు సోవియట్ ప్రజ జోహారు అర్పిస్తుంది. ఫాసిస్టులు ఆక్రమించిన దేశాలలో హిట్లరిజానికి వ్యతిరేకంగా పోరాడిన ప్రతిఘటనోద్యమ వీరుల త్యాగాన్ని మేము మన్నిస్తున్నాము ప్రస్తుతిస్తున్నాము

సభలు-సమావేశాలు

ఒంగోలులో కళ్యాణ మంటపములో మార్క్సిస్టు ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యాన ఈ నెల 23న జరిగే సమావేశంలో "మార్క్సిజం, అతివాద మితవాద పెడధోరణులు" అనే అంశంపై శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ ప్రసంగిస్తారు. సమావేశం మధ్యాహ్నం రెండు గంటల నుండి ప్రారంభమౌతుంది.

ఫ్రీ కంటెస్ట్ ఎంట్రీఫీలేదు. మీరు బహుమతి గెలవండి

సహాయం కొరకు 51 గల నమూనా.

16	15	20
21	17	13
14	19	18

మొదటిబహుమతి: ఒకదావామోహాల్ సైకిల్ లేక ఒక టెలివిజన్ సెట్. 2వ బహుమతి: 1 టేపురికార్డర్ లేక ఆటోమేటిక్ కెమేరా. 3వ బహుమతి: (300) రు.275/- విలువ జపాన్ మోడల్ 3 బాండ్ ఆల్ వరల్డు ట్రాన్సిస్టర్ వగైరాలు. ప్రమోటర్ల నిర్ణయమే చివరిది. 14 (పదునాల్గు) నుండి 24 (ఇరువదినాలుగు) వరకుగల అంకెలను ఉపయోగించి ఖాళీగళ్ళలో మూలగా, నిలువుగా, అడ్డంగా ఎటు కూడినా మొత్తం 51 (ఏబది ఒకటి) వచ్చునట్లు, ఒక అంకె ఒకసారి మాత్రమే ఉపయోగించి పూర్తిచేయాలి. ఎంట్రీలకు సాదా కాగితం వాడాలి. గెలుపొందినవారు పోస్టేజి, ప్యాకింగ్, లైసెన్స్ ఫీ వారే చెల్లించాలి. ఫలితాలకు 45 పైసల స్టాంపులు చెల్లించాలి. క్లోజింగ్ తేది: 4-4-75.

GEM SALES (VA)
Arjun Nagar, Yusaf Sarai, NEW DELHI-15.

ANDHRA UNIVERSITY

Notification

Following are the dates for the commencement of undermentioned Examinations. Candidates who have applied for the Examinations have to proceed to the centres selected by them five days before the commencement of the respective Examinations and obtain their hall tickets and time-table copies in person from the Chief Superintendent of the Centres concerned, producing proper identification certificates. Requisitions for the supply of time-table copies will not be entertained in the office of the Registrar. However, candidates residing outside Andhra Pradesh may obtain copies of time-tables direct from the University Office 15 days before the date of commencement of the concerned Examination by sending a self addressed and stamped envelope.

NON SEMESTER EXAMINATIONS

M. A. (All Branches) and M. Com. (Previous)	30—6—1975
M. A. All Branches and M. Com. (Final)	2—6—1975
M. B. A. (All Branches)	2—6—1975
Bachelor of Library Science	[illegible]—6—1975

UNIVERSITY OFFICE,
WALTAIR,
dt/ —3—1975

CH. SRIRAMA MURTI,
(Controller of Examinations)

జె. పి. అతివాద పోజు వెనక దాగిన వాస్తవం

మార్చి 6 వ తేదీ జయప్రకాశ్ నారాయణ్ ఢిల్లీ మీటింగులో ఒక దీర్ఘమైన ప్రకటనను విడుదల చేశారు. జె.పి. చేస్తున్న వాటిలో అది ఒకటి. "ప్రజా సాంఘిక, ఆర్థిక హక్కుల సాధన" అన్న శీర్షిక కింద గల ప్రణాళికను [illegible] జె.పి. అతివాద నాయకులే తయారై [illegible] డిమాండు చేస్తున్నారే అన్న అభిప్రాయం కలగక మానదు.

ఆ ప్రకటన ప్రస్తుత ప్రభుత్వ విధానాలపై దాడి చేస్తూ ఇలా పేర్కొంది: "ప్రభుత్వ ఆర్థిక విధానాల ఫలితంగా ఆర్థిక అసమానత, ఘోరంగా పెరిగే దారిద్ర్యం, చుక్కలనంటుతున్న ధరలు, నానాటికీ అధికమవుతున్న నిరుద్యోగాలు బాధిస్తున్నాయి. బలహీన వర్గాలకు చెందిన వారి జీవితాలలో జీవితావసర వస్తువుల కొరత అన్నది శాశ్వత లక్షణమైపోయింది. జనాభాలో 80 శాతం దాకా వస్తువులతో అలమటిస్తున్నారు. అటువంటి ఆర్థిక పరిస్థితి మరింత ఆందోళనకరంగా పెరుగుతోంది. సాంఘిక అసమానతలు వృద్ధి చెందుతున్నాయి."

అది ఇంకా ఇలా పేర్కొంది:

'ప్రజల సాంఘిక, ఆర్థిక హక్కుల్లో కొన్నింటినైనా తక్షణమే సాధించాల్సి వుంది. అందుకోసం యీ క్రింది చర్యలను చేపట్టాల్సి వుంది.'

పత్రంలోని 7 డిమాండ్లు

1. జనాభాలోని బలహీన వర్గాలకు, ప్రత్యేకించి మరీ పేదలైన 60 శాతం మందికి అత్యవసర వస్తువులను అందుబాటులోకి తేవాలి.

2. అత్యవసర వస్తువుల ధరలకూ, ఉత్పత్తి ఖర్చులకూ మధ్య, పారిశ్రామిక వ్యావసాయిక వస్తువులకూ మధ్య సహేతుకమైన సంబంధం కల్పించాలి. ధరలు స్థిరీకరించాలి. జాతీయాదాయంలో పెరుగుదలకు మించి ధరలు పెరగకుండా వుండాలి.

3. జీవనావసరాల ప్రాతిపదికపై, కనీస వేతనాలు, ఆదాయం విషయంలో అందరికీ హామీ ఉండాలి.

4. ఆర్థిక అసమానతలు తగ్గించాలి. అవి 1 : 10 మధ్యన ఉండేలా చూడాలి.

5. పటిష్టమైన భూసంస్కరణలు అమలు జరిపి, భూములు పునఃపంపిణీ జరగాలి. దున్నేవాడికే భూమి అన్న సూత్రంపై కౌలుదారులకు రక్షణ కల్పించాలి. భూములేని పేదలకు, తాము నివాసముంటున్న ఇళ్ల స్థలాలపై యాజమాన్య హక్కు కల్పించాలి. వ్యవసాయ కార్మికులకు న్యాయమైన వేతనం దొరికే హామీ కల్పించాలి. దారిద్ర్య [illegible] వస్తు రూపంలో ముట్టేలా చూడాలి.

6. పూర్తికాలం ఉద్యోగ హామీ ఉండాలి. వ్యవసాయాభివృద్ధికి, అందుకు తగిన సాంకేతిక సహాయ కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ప్రాతిపదికపై ఏర్పాటు జరగాలి. పారిశ్రామికీకరణ పథకాలు వేసేటప్పుడు అత్యధిక సంఖ్యాక ప్రజానీకానికి ఉపయోగపడే పద్ధతిలో అవి జరగాలి.

7. జాతీయ ఆదాయం, సంపదలు కేంద్రీకృతం కాకుండా [illegible] విలాస వస్తువుల దిగుమతిపైనా, దేశంలో వాటి ఉత్పత్తిపైనా నిషేధం విధించాలి".

ఒక పెద్దదిగా ఈ దిశలో "సంపూర్ణ విప్లవం" తెస్తానంటూ పూనిన జె.పి. మొట్టమొదటివారిగా యీ డిమాండ్లను పేర్కొన్నారు. అసలు కీలకమైన ప్రశ్న ఏమిటంటే, ఏ రకమైన తీవ్ర సంస్కరణ అయినా హిందూ ఛాందస భారతీయ లోక్ దళ్, జనసంఘ్ వంటి పార్టీల తోడ్పాటు, జె.పి.కి లభించడం.

ఉదాహరణకు, బి.ఎల్.డి.కి చెందిన చరణ్ సింగ్ ను పైన పేర్కొన్న కౌలుదారుల రక్షణ, దున్నేవాడికి భూమి, గుడిసె స్థలంపై హక్కు, వ్యవసాయ కార్మికులకు న్యాయమైన వేతనం అన్న సూత్రం ఎప్పుడూ గిట్టలేదు. ఇప్పుడూ గిట్టదు కదా! జనసంఘ్ కూడా భూస్వాములనూ, గ్రామీణ వడ్డీ వ్యాపారస్తులనూ ఎప్పుడూ బలపరుస్తోంది కదా! 1966 లో బీహారులో భూసంస్కరణల అంశంపై జనసంఘ్ నాయకుల, చరణ్ సింగ్ [illegible] ఎవరూ మరచిపోలేదు కదా!

1974 నుండి చూస్తుంటే జె.పి. యీ డిమాండ్లను గురించి ఎన్నడూ మాట్లాడి ఎరుగడు. [illegible] అంతే కాదు, వారి భావన ఆయనకీ వాదం [illegible] తీవ్రవాద పైకి రావడం ఆయన తోడ్పాటు దానికి [illegible] వున్న వారిని యీ విషయంపై అత్యంత బాధ్యత [illegible] కారణమేమిటి?

జె.పి. ప్రకటనలోని సాంఘిక, ఆర్థిక డిమాండ్లు ప్రజల మధ్య పెట్టడానికి ఉద్దేశించబడ్డాయన్నది మొదటి అంశం. రెండో: "సంపూర్ణ విప్లవం" వినడానికి మార్క్సిస్టుపార్టీ ఎస్ సోషలిస్టు [illegible] కల్పించడానికి ఉద్దేశించబడ్డాయి. జె.పి. దాయాదులైన వారు ఉద్యమాన్ని "అతివాద" ఉద్యమంగా చూపిస్తామంటూ వచ్చారు. వాళ్ళ కళ్ళకింటి పెనుబలాలను కల్పించి జె.పి. సౌదార్యం ప్రదర్శించారు.

ఒక్క మార్క్సిస్టు పార్టీనే కాదు, ఆర్థిక అసమానతలు "1 : 10 వంటి సహేతుకమైన పరిధి"లో ఉంచాలని కోరే సోషలిస్టు మేధావులు కూడా సృష్టి పరచా అన్న ప్రయత్నం కూడా జె.పి. పత్రంలో కలిపి వుంది. పోతే, సోషలిస్టు భావన్నే, అయిన విజ్ఞానపు ఆయుధాల దృష్టిలో తన ప్రతిష్ఠను పెంచుకోవడానికిగాను, పేదవారి వరుసలో చేర్చి 6, 7 అంశాలను చేర్చారు.

జె.పి. దృష్టిలో స్వావలంబన

జె.పి. దయచేసి గాంధీజీ ఆయుధాలుగా [illegible]

అంటే, దేశం పెట్టుబడిదారీ బాటన పయనించాలనే నిర్ణయంపై పెట్టుబడిదారీ వ్యవస్థను తగిన విధంగా చేసుకోకుండా భారతదేశం యీ రెండింటిలో ఏ ఒక్కటి అమలు జరపడమూ జె.పి. కోరుకోరు. కాగా సమాజాన్ని మరింత [illegible] కోవడం:

భారత - సోవియట్ మైత్రి గురించి మాట్లాడుతూ జె.పి. ఇలా అన్నారు: "మన ఆర్థికాభివృద్ధి అవసరాలను తీర్చగల స్థితిలో సోవియట్ యూనియన్ లేదన్న విషయం నా దృష్టిలో వుంది." అందువల్ల "భారత దేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశం పశ్చిమ యూరపియన్ దేశాలతో, జపాన్, అమెరికాలతో తన సంబంధాలను పటిష్టం చేసుకోవాలి, తద్వారా ఆర్థిక విషయాల్లో, అది, తన స్వావలంబనను పటిష్ఠం చేసుకోవాలి" (హిమ్మత్ పత్రికకు యిచ్చిన ఇంటర్వ్యూ).

దీన్నిబట్టి భారతదేశం ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థలో అంతర్భాగంగా ఉండాలనీ, పశ్చిమ యూరపియన్ రాజ్యాలు, జపాన్, అమెరికా, చైనాల సహాయంతో అది, "అభివృద్ధి చెందాలనీ ఎక్కడ్నుంచి చౌకగా ఆహారపదార్థాలూ, సైన్యానికి ఆయుధాలూ లభిస్తాయో (పైన పేర్కొన్నవి) అటువంటి నూతన ప్రపంచాన్ని సృష్టించాలనుకుంటున్నది జె.పి. కావిస్తున్నట్లు స్పష్టపడుతుంది. సోవియట్ యూనియన్, తదితర సోషలిస్టు దేశాల ప్రపంచ శిబిరం, మొత్తం ప్రపంచ ప్రగతిశీల శక్తులకు వ్యతిరేకంగా ఉంటున్నట్లు గమనార్హం.

జె.పి. పత్రం, ధరల స్థిరంగా ఉంచాలనీ, ధరల పెరుగుదల, జాతీయాదాయం పెరుగుదల రేటును మించరాదనీ డిమాండ్ చేస్తోంది. అంతే, దీర్ఘకాలికంగా ఉత్పత్తి పెరగాలి. ఉత్పత్తి పెరుగుదలకు గల అవరోధాలన్నీ తొలగించబడాలన్న మాట. పారిశ్రామిక, వ్యావసాయిక రంగాలు రెండింటిలోనూ కూడా పారిశ్రామిక సంబంధాలే ప్రగతికి అన్నిటికన్నా పెద్ద అవరోధాలుగా ఉన్నాయన్న సంగతి అందరికీ బాగా తెలిసినదే.

పారిశ్రామిక వర్గాల ఉత్పత్తిలో బుద్ధిపూర్వకంగా కోతపెట్టబడింది. వరకుల కొరతను అలాగే వుంచి, విదేశీ మారకపు సీక్రెట్ ఖాతాలను ప్రభుత్వాన్ని బెదిరించడమే యీ ప్రయత్నంలో పెట్టుబడిదారుల ఉద్దేశ్యం. అందువల్ల, గుత్తపెట్టుబడిదారీ సంస్థలను జాతీయం చెయ్యాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. వస్త్రాలు, వంటనూనెలు, ఔషధాలు, వనస్పతి మొదలైన ప్రజావసర వస్తువులను ఉత్పత్తి చేసే పరిశ్రమలను వెంటనే జాతీయం చెయ్యాలి.

దీనికితోడు, ప్రజావసర వస్తువుల పంపిణీపై ప్రభుత్వ అజమాయిషీ ఉండాలి.

అంతే. జె.పి.కి యివేమీ పట్టవు. బాకాలు బిర్లాలు, గోయెంకాలు, సాహూజైను వంటి గుత్త పెట్టుబడిదారులపై తీవ్రమైన చర్యలను వ్యతిరేకించడం తప్పని సర్దిబాటు జె.పి. కోరుకుంటారు. ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టడంగానీ, ప్రభుత్వ పంపిణీ వ్యవస్థగానీ ఆయన కోరుకోడు.

ప్రభుత్వరంగం, జాతీయకరణ, ప్రత్యక్ష చర్యలను తీవ్రతరం చేస్తామంటూ ఆయన ధరల పెరుగుదలను, కృత్రిమ కొరతలను విరోధించేందుకుగాను ఉత్పత్తిపైనా, పంపిణీపైనా ప్రభుత్వ అదుపు, అజమాయిషీ అను జె.పి. వ్యతిరేకిస్తాడు.

ఆయన అన్న మాటలే చూద్దాం.

"ఈ దేశమంతా ఒకచో అయినప్పుడు ఒకచోట ఒక వస్తువూ, మరో చోట మరో వస్తువూ ఉత్పత్తి అయ్యేటప్పుడు దేశంలో ఏ ఒక వస్తువు మరొక చోటికి రవాణా చెయ్యటానికి అడ్డంకా లేకుండా చూడాలో నాకు బోధపడటం లేదు!" (సంపూర్ణ క్రాంతి, నా జాపి) ఇదే విషయాన్ని వేరే మాటల్లో చెప్పాలంటే ఉత్పత్తినీ, పంపిణీనీ వ్యక్తుల చేతులలో వదలెయ్యాలన్నమాట.

ప్రైవేటు రంగంలో జె.పి.కి ఒక కీలక్యం కోసం తపిస్తోంది. ఆయన ఇలా సెలవిచ్చారు: "ప్రైవేటు రంగంలో వచ్చే లాభాలలో ఎక్కువభాగం కార్మికులకు కాకుండా [illegible] వ్యక్తుల చేతులలోకి పోతోందంటూ అంతేకదా" (అదే పత్రం.)

టాటాలను, బిర్లాలను, గోయెంకాలను దాల్మియా జైనులను, తదితరులను సమాజానికి "ధర్మకర్తలు"గా ప్రకటించడం ద్వారా యీ దోషాన్ని పరిహరించవచ్చునంటాడాయన. జె.పి. యీ విషయంలో ఏమంటున్నాడో చిత్తగించండి: "మహాత్మాజీ ధర్మకర్తృత్వ సిద్ధాంతం పెట్టుబడిదారీ విధానాన్నిదాటి ఎంతో ముందుకెళ్ళిందన్నది నా అభిప్రాయం. అంతేకాదు. అది సోషలిజంకన్నా, కమ్యూనిజం కన్నా కూడా మరింత ప్రగతిశీలమైనది."

జాతీయకరణకు వ్యతిరేకత

జాతీయకరణకు బద్ధ వ్యతిరేకత తెలియజేస్తూ ఆయన ఇలా అన్నాడు: "ఈనాడు మనమెదుర్కొంటోన్న సమస్య జాతీయకరణ ఎందుకంటే, జాతీయకరణ అన్నది ఆ ప్రత్యామ్నాయాలనన్నిటిని వెయ్యిదోకి కొత్త అవకాశాలను పూడుస్తుంది. జాతీయకరణ, జాతీయకరణ అంటూ నినాదాలు వల్లిస్తూ కూర్చుంటే లాభమేమిటి? గోధుమ టోకు వ్యాపార జాతీయకరణ కూడా జరిగింది. మిగిలిన చిల్లరగింజల జాతీయకరణ విషయంలో కూడా ఉన్నాయి సొంతంగా నాయి. అయితే పరిశ్రమల్ని, వ్యాపారంలోను క్రమశిక్షణ ఎలా కలుస్తుంది అన్న విషయంలో ఇక్కడ ఎవరూ అలా

కొనసాగుతున్నట్టు లేదు." (అందులోనే)

అంటే దీన్నిబట్టి లోకనాయకులవారు బ్లాక్ మార్కెటింగుకి, అధికలాభార్జన పరులకు, వ్యాపారులకు, సరకుల కొరతలకు ప్రభుత్వమే కారణమని ఎంచుతున్నారన్నమాట. ఈ విషయంలో ఆయన ఏమంటున్నారో చూడండి: "బీహారులో ఎంత ఇబ్బందుందో, ఎంత దొంగసరుకు దాచుకోండి. అయితేనేం, దొంగ రవాణా చెయ్యబడి నప్పటినుంచి ఖాదీ దుస్తులు ధరించి దానికి జాలకి దొంగ నిల్వల్ని కానివ్వడంలేదు. ధరలు చూద్దామా అనుకొన్నంతా ఉం. ఈ పరిస్థితిలో ప్రజలేం చెయ్యగలరు!" (అందులోనే).

గత సంవత్సరం ఏం జరిగిందో ఒకసారి జ్ఞాపకం చేసుకొందాం. భారత కమ్యూనిస్టు పార్టీ బ్రహ్మాండమైన సరకుల వెలికితీత ఉద్యమాన్ని ప్రారంభించింది. తన అనుయాయులు బ్లాక్ మార్కెట్లో మునిగితేలుతున్న కారణంగా జనసంఘ్ ఆ ఉద్యమాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. అప్పుడు జె.పి.గారేం చేశారు? దొంగ నిల్వదారులకు వ్యతిరేకంగా ఏ చర్యా చేపట్టలేదు. కేవలం లైసెన్సులు, బ్రోకర్లు, బడావ్యాపారస్థుల దార్లకు మధ్య జాతీ సంఘర్షణ గురించి ఆయన ప్రబోధించడం ఆరంభించారు.

ట్రేడ్ యూనియన్లపై బాధ్యతనెట్టే ప్రయత్నం!

జె.పి. పత్రం అవసర ప్రాతిపదికపై కనీస వేతననిర్ణయం జరగాలని పేర్కొంది. అందుకాయన ఒకసారి నాలుగు పేర్కొన్నారు. మరేంకాదు ట్రేడ్ యూనియన్లను రద్దు చెయ్యడం.

జె.పి.గారి ఉద్దేశంలో ప్రభుత్వరంగ సంస్థలు సక్రమంగా పనిచెయ్యకపోవడానికి బాధ్యత చాలావరకు ట్రేడ్ యూనియనదే. ప్రభుత్వరంగ పరిశ్రమలన్నీ ట్రేడ్ యూనియన్ల అదుపులో ఉండటమన్నది చాలా సీరియస్ విషయం. వేరే మాటల్లో

శ్రీ గిరీష్ మిశ్రా

చెప్పాలంటే, ప్రభుత్వ రంగంలో మనం చూస్తున్న పేదీల పరిమాణంలో ఫోరిస్తే ప్రైవేటు రంగంలో అవి లేవని చెప్పాల్సి వుంటుంది. దుర్గాపూర్ లో 6 యూనియన్లు, దుర్గాపూర్ లో 7, 8 యూనియన్లు ఉండటం గమనార్హం." (అందులోనే)

ఇంతకీ జె.పి. గారు కోరేదేమిటంటే ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటు రంగానికి కట్టబెట్టాలని. ఆయనమాటల్లోనే చూద్దాం: "ఉత్పత్తి పెంచాలనీ, అందుగాను పెట్టుబడి పోగుపడాలనీ, ఏటి మినహాయింపూ లేకుండా ఆర్థిక వేత్తలందరూ అమోదిస్తారు. ప్రభుత్వరంగం ఉత్పత్తి పెరుగుదలకు తోడ్పడటం లేదు. ఒకానొక కొన్ని ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలన్న ప్రతిపాదన కూడా వుంది. ఈ అంశాన్ని శ్రీమతి గాంధీ కూడా యిప్పుడు గ్రహించింది. ప్రజల ప్రయోజనాలు, ప్రజల మంచి — యివే ప్రధానాంశాలుగా ఉండాలిగానీ, సిద్ధాంతపరమైన కళ్ళగంతలు కాదు!" (స్టేట్స్ మన్, 1974 జూన్ 1). ఆయన యింకో విషయం కూడా పేర్కొన్నాడు: ఇందిరాగాంధీ ప్రభుత్వరంగాన్ని పటిష్ఠ ప్రేమాడుకున్నది అది తాదుల ఒత్తిడి కారణంగా నట!

సోషలిజం అన్నది 'రాజకీయవేత్తలకు, అధికారులకు మాత్రమే' మేలు చేసేదిగా సుందిగానీ, సామాన్య ప్రజలకు ఎటువంటి మేళ్ళూ కలిగించదని జె.పి. భావన (సంపూర్ణ క్రాంతి).

సంపూర్ణ విప్లవ యోధునికి ఆర్థిక ప్రణాళికారచనకూ, పరిపుష్టమైన బలమైన ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికీ వ్యతిరేకి. ఈ పనులు ఎవరికైనా ఏమైనా అనుమానముంటే, 1974 ఆగస్టు 26 వ తేదీ హిందూస్తాన్ టైమ్స్ ను తిరగేయ్యాల్సి ఆయన వ్యంగ్యం ఒలికిస్తూ అందులో యిలా రాశారు: మీ పెద్దపెద్ద రాకాసి ఫ్యాక్టరీల మూలంగా ప్రజలలో పేదరికమూ, నిరుద్యోగమూ రూపు మాసిపోతాయా తండ్రులారా!" (సంపూర్ణ క్రాంతి). బీహారు దారిద్ర్యానికి పెరిగిపోతున్న పేదరికానికి ప్రధాన కారణం భారీ పరిశ్రమలేనంటూ దాయన తీర్మానించగా, భారీ పరిశ్రమలు కాకుండా చిన్నతరహా పరిశ్రమలే వున్న వంకాయల రాష్ట్రం సంపత్సౌభాగ్యాలతో తులతూగుతోందన్నారు.

జె.పి. గారు పలికిస్తున్న యీ విషయం కొత్తదేమీ కాదు. మౌలిక పరిశ్రమలూ, భారీ పరిశ్రమలూ భారతదేశానికి పనికిరావని అమెరికను 1950 నుండి చెప్తున్న విషయమే యిది!

పులిసీ మెతుని ఒక రేవులో నీళ్ళు తాగిస్తారట!

ధరల పెరుగుదలకు జె.పి. రెండు కారణాలు చెబుతున్నారు: ప్రస్తుత పరిస్థితులలోనే రెండోది: వనరుల ఉత్పత్తి సంపదలో ప్రభుత్వ జోక్యమూ, ప్లానింగు మొదలైనవీ నట!

మరి, "సంపూర్ణ విప్లవం" తర్వాత ఏంచేస్తారట! జె.పి. పిచుంటారో చందాం: "సంపూర్ణ విప్లవానంతరం సర్దుబాటును, ఉత్పత్తిదారులను కూర్చోబెట్టి, వాళ్ళలో మానసిక పరివర్తన కలిగేందుకు ప్రయత్నిస్తాం. ఆ పద్ధతి విఫలమైతే, శాంతియుత సత్యాగ్రహానికి సంబంధించిన వివిధ రూపాలను అమలు చేస్తాం" (అందులోనే).

జె.పి. "ప్రజాస్వామ్యం ఏమిటంటే ప్రతివాడు తన అవసరాలు మేరకు ప్రతిఫలం పొందాలి. ప్రతివాడూ తన శక్తికొద్దీ సమాజంకోసం పనిచెయ్యాలి" (దానిలోనే).

గుత్త పెట్టుబడిదారులు (టాటా, బిర్లా తదితరులు) అనబడేవారు పెత్తనం చేసే సమాజంలో, దీని అర్థం ఏంటో బోధపడుతుందంటే కార్మికులు తమ శక్తికొద్దీ శ్రమించి ఉత్పత్తి చెయ్యాలి, ఉత్పత్తిలో మాత్రం కనీస భాగాన్ని పొందాలి. వేరే మాటల్లో చెప్పాలంటే, దోపిడీ స్థానంలో, అలాగే అధికమవు విలువ రేటునూ పెంచే పూర్తి స్వాతంత్ర్యాన్ని గుత్తపెట్టుబడిదారులకలిగి వుంటారు.

తలకిందులు చెయ్యబడిన ప్రాధాన్యతలు

"సంపూర్ణ విప్లవ"పు ఆర్థిక కార్యక్రమాన్ని గురించి వివరిస్తూ జె.పి. ఇలా అంటారు:

"ఇందులో వ్యావసాయికాభివృద్ధికి ప్రాధాన్యమివ్వబడుతుంది. సాంద్రత, శ్రమ వినియోగ సాధనాలవంటి మేలిరకమైన సాంకేతిక పద్ధతుల వినియోగానికి, గోబర్ గ్యాస్, గ్రామ ఉత్పాదక యూనిట్ల స్థాపనకు మరింత ఎక్కువ ప్రాధాన్యం చూపడుతుంది. కుటీర చిన్నతరహా పరిశ్రమలకు, ప్రాంతీయాభివృద్ధి ప్రణాళికలకు, వతి [illegible] కాలాలు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది" (అందులోనే).

బీహారులో జె.పి. ఉద్యమ ప్రధానంగా భూస్వాములే కావడం కారణంగా అయ్యుండవచ్చు. భూసంస్కరణలను గురించి గానీ, వారి భూములకు కౌలు హక్కులు రక్షణ విషయంలోగానీ జె.పి. నోరువిప్పి మాట్లాడలేదు. బీహారులో కౌలుదారులను వాళ్ళ సాగుచేసే భూముల నుండి గెంటివెయ్యడం గూర్చిగానీ, వాళ్ళని హత్యచెయ్యడం గూర్చిగానీ, జె.పి. ఎన్నడూ ఖండించిన పాపానికి లేదు. యీ సమస్యా పరిష్కారానికి ఆయన సూచించిన చిట్కా: గ్రామదానం. గ్రామదానమన్నదొక ఫార్సు అన్న విషయం ఎన్నడో రుజువైంది. గ్రామదానాలు, జిల్లాదానాలు ఎన్ని జరిగినా బీహారులో మార్పేమీ రాలేదు.

భూమిమందుల పట్ల అధికార్లు ఆయన సలహా ఇస్తున్నారు. భూసంస్కరణల కోసం ఆందోళన చెయ్యొద్దనీ, వరకట్నం రద్దుకోసం ఆందోళన జరపమనీను!

జె.పి. అంతేవాసుల్లో ఒకడైన త్రిపురారి శరణ్ అనే ఆయన "బీహార్ కా ఎంకట్ చార్ ఉపాయ్ వార్" అన్న కరపత్రమొకటి రాశారు. అందులో ఆయనగారు బీహారు ఆర్థిక సమస్యలను గురించి చర్చిస్తూ, భూమి సమస్యను గురించిగానీ, సంక్రమణ భూసంపద సమస్యను గురించిగానీ కొత్తగా ఎత్తుకోలేదు. అది, అలా ఎందుకు జరిగిందో మనం తెలిగ్గా ఊహించవచ్చు. "సంపూర్ణ విప్లవ" పతాకధారులైన బీహారు భూస్వాములను సంతోషపరచడానికేనని వేరే చెప్ప నక్కర లేదు.

పాట్నా విశ్వవిద్యాలయ అధ్యాపకుల సంఘం, 1974 ఏప్రిల్ 26న బీహారు ముఖ్యమంత్రికి ఒక మెమొరాండం సమర్పించింది. అందులో "ధరలను, అవినీతిని, నానాటికీ పెరుగుతున్న నిరుద్యోగాన్ని అదుపులో పెట్టడానికి సూచనలు" చెయ్యబడ్డాయి.

ధరల పెరుగుదల మొదలైన వాటిని అదుపు చెయ్యడానికి అందులో యీ క్రింది సూచనలు చెయ్యబడ్డాయి: ఆహార ధాన్యాల సేకరణనూ, ఉత్పత్తినీ, అలాగే పారిశ్రామిక వాణిజ్య వస్తువుల, ఎరువుల సేకరణనూ, పంపిణీని ప్రభుత్వం చేపట్టాలంది, కల్తీ నిరోధక ఉద్యమాన్ని, గుత్త వ్యతిరేక చర్యలను చేపట్టాలంది. అందుకుగాను పరిశీలన్యాయ కమిటీలను నియమించాలంది. విదేశీ బ్యాంకులు దేశీయ బ్యాంకులను నిషేధించాలంది. యాజమాన్యంతో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలంది. ఉత్పత్తిని ఉద్దేశపూర్వకంగా తగ్గించేస్తున్న పరిశ్రమలను జాతీయం చెయ్యాలంది.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రయత్నం

ఒక ప్రత్యేక నాయకుడిద్వారా ఈ మెమొరాండం ప్రభుత్వానికి పంపబడ్డాయి. అందులో సూచించబడిన చర్యలను అమలు జరిపించేందుకుగాను ఆందోళనోద్యమాన్ని నిర్మించే విషయంలో ఆయన అభిప్రాయాలూ, మార్గదర్శకత్వం అర్థించబడ్డాయి. అయితే, లోకనాయకులవారు అటువంటి ఎటి పెట్టుకోకుండా కిమ్మన్నాస్తిగా ఉండిపోయారు.

దీన్నిబట్టి జె.పి.కిగాని, ఆయన మిత్రులకుగాని, పత్రంలో పొందుపరచబడిన డిమాండ్ల విషయంలో చిత్తశుద్ధి లేదన్న విషయం స్పష్టపడుతోంది. ప్రజాపక్షపాతంగల వాళ్ళు ఎందుకు చేపట్టాలనుకుంటున్నారంటే ప్రజల్ని తమ వైపుకి తిప్పుకోవడానికి మాత్రమే. పరిగణలోనికి తీసుకోవాల్సిన దృష్టిలో పెట్టుకోవాలి. జె.పి. రెండు నాలుకల విధం. పాకిస్తానుకు అమెరికా ఆయుధాల సప్లయిని, అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని ఖండిస్తూ ఒక సందేశం పంపాడు. ఈ సంవత్సరంగా పాకిస్తాను, డిగోగార్షియా నౌకా స్థావరాన్ని గురించి జె.పి. ఇన్నాళ్ళు పల్లెత్తు మాట మాట్లాడలేదన్న సంగతిని, సామ్రాజ్యవాద దేశాలతో భారతదేశాన్ని ముడిపెట్టాలని వాదిస్తున్నాడన్న సంగతినీ గుర్తుంచుకోవడం అవసరం. జె.పి., ఆయన పరివారం యిలా తమ ప్రజాహితం మాటలు చెబుతూనే, సోషలిజం మరింత మొరటుగా వ్యవహరిస్తున్నారనీ, తమ్మెంతగానో బలంగా చూరంగా ప్రజాదరణ పొందుతున్నారనీ గ్రహించడం అవసరం.

(న్యూఏజ్ 1975 మార్చి 16)

సాధారణ బడ్జెట్ పై చర్చ కొనసాగింపు

న్యూఢిల్లీ, మార్చి 18

1975-76 సాధారణ బడ్జెటు పై జరిగిన చర్చ నేడు రాజ్యసభలో కొనసాగింది. ఆదాయపు పన్నును పెంచటంలో ప్రభుత్వం విఫలం చెందిందని శ్రీ లోక్ నాథ్ మిశ్రా (బి.ఎల్.డి.) అన్నారు.

కొత్త ప్రతిపాదనల వల్ల ముందు ప్రకటిత కార్యక్రమాలను అమలు జరపాలని శ్రీ ఎం.టి. ఖులకర్ణి (కాం) ప్రభుత్వాన్ని కోరారు.

ఈ బడ్జెట్ సంపన్నవర్గాలకోసం పథకం, పేదప్రజలకు మరో భారం అని డా॥ కె. మాథ్యూకురియన్ (మార్క్సిస్టు) అన్నారు.

పెరుగుతున్న అసమానతలను పరిష్కరించగలిగేదిగా యీ బడ్జెట్ లేదని శ్రీ చంద్రశేఖరన్ (ఎస్.పి.) అన్నారు.

స్వయంసామర్థ్య ప్రయోజనాల దృష్ట్యా తయారైనదానికి ఇలా వివాదం పరిష్కరించాలని శ్రీ బలరామ్ దాస్ (కాం) అన్నారు.

భారత్ ఎగుమతులు 26 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ, మార్చి 18

1973-74 లో రు. 2481 కోట్ల విలువగల ఎగుమతులు జరిగాయని, 1972-73 లో ఎగుమతులతో పోల్చితే అవి రు. 612 కోట్లు (26 శాతం) పెరిగాయని వాణిజ్యశాఖ మంత్రి శ్రీ డి.పి. ఛటోపాధ్యాయ నేడు రాజ్యసభలో తెలిపారు.

సాంప్రదాయేతర వస్తువుల, ఇంజనీరింగ్ సామాగ్రి గురించి భారత్ ప్రముఖ స్థానం పొందిందని ప్రకాశ్ వీర్ శాస్త్రికి మంత్రి సమాధానమిచ్చారు.

విదేశీ మార్కెట్లలో చేనేతబట్టల పోటీ వల్ల దీని పటిష్టం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

రూబుల్-రూపాయి నిష్పత్తి సోవియట్ యూనియన్ తో మన వాణిజ్య లావాదేవీలకు భంగం కలిగించదని శ్రీ హెచ్. డి. మాలవ్యా మంత్రి సమాధానమిచ్చారు.

కొత్త రైల్వేలైన్లకై డిమాండ్
రైల్వేబడ్జెట్ పై చర్చ కొనసాగింపు

న్యూఢిల్లీ, మార్చి 18

ప్రత్యేకించి వెనుకబడిన ప్రాంతాల్లో కొత్త రైల్వేలైను మీటర్ గేజ్ లైన్లు బ్రాడ్ గేజ్ కి మార్చి కొన్ని స్టేషన్లలో రైళ్ళు ఆపడం వేడు లోక్ సభలో రైల్వే బడ్జెటుపై జరిగిన చర్చలో సభ్యులు డిమాండ్ చేశారు.

తమ తమ నియోజకవర్గాలలో కొత్త రైల్వేలైన్ల విషయంలో ప్రతిపక్ష సభ్యులతో పాటు కాంగ్రెస్ సభ్యులు కూడా డిమాండ్ చేశారు.

మహారాష్ట్రలోని వెనుకబడిన కొంకణ ప్రాంతానికి రైల్వేలైను నిర్మాణం అవసరమని శ్రీ పి.జి. మవలంకార్ కోరారు. భోపాల్, జబల్ పూర్, అల్లాహాబాద్ మీదుగా అహ్మదాబాద్, వారణాసి మధ్య ఒక రైలు వేయాలని కోరారు.

కలకత్తా భూగర్భ రైల్వే ప్రాజెక్టు విషయాన్ని ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించటం లేదని శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ (మార్క్సిస్టు) అన్నారు.

ఎన్నికల సంస్కరణలకు అన్ని పక్షాలతోడ్పాటు
లోక్ సభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 18

ఎన్నికల సంస్కరణలు, ఎన్నికల ఖర్చు తగ్గింపు డిమాండ్ కు ఉభయపక్షాల మంది తోడ్పాటు న్నట్లు నేడు లోక్ సభలో వ్యక్తమైంది.

న్యాయశాఖ స్టేట్ మంత్రి శ్రీమతి సరోజినీ మహిషి సభ్యప్రశ్నలకు సమాధానమిస్తూ పార్లమెంటులో రాష్ట్రపతి తన ప్రసంగంలో కూడా ఎన్నికల సంస్కరణలు జరగాలని సూచించారన్నారు.

సంప్రదింపులు జరుగుతాయని, అయితే రాజకీయపార్టీలతో చర్చలకు యింకా తేదీ నిర్ణయం కాలేదని ఆమె అన్నారు.

ఎన్నికల సంస్కరణలపై జాయింట్ సెలక్టు కమిటీ నివేదికను పరిశీలించిన తర్వాత బిల్లు సభ ముందుంచబడిందని. యింకా యితర మంచి సూచనలను కూడా ప్రభుత్వం ఆమోదిస్తుందని ఆమె అన్నారు.

ఎన్నికల చట్టాలలో మార్పులు చేసినదాని మాత్రానే అనుకొదిన లక్ష్యాలు సాధించబడవని శ్రీ పి.కె. పూర్ణానందపై నుండి అన్నారు.

మే నాటికి నియోజక వర్గాల పునర్విభజన
శ్రీ గోఖలే వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 18

ఈ సంవత్సరం మే మాసానికి నియోజకవర్గాల పునర్విభజన పని పూర్తి అవుతుందని భావించబడుతున్నట్లు న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే నేడు లోక్ సభలో తెలిపారు.

నియోజకవర్గాల పునర్విభజన పని పూర్తి కాకుండా ఎన్నికలు జరిపే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలించటంలేదని ఆయన శ్రీ జ్ఞానేశ్వర మిశ్రాకు తెలియజేశారు.

మహాడు రాజకీయపార్టీల నిషేధం
పోర్చుగీస్ ప్రభుత్వం చే

లిస్బన్, మార్చి 18

పోర్చుగీస్ ప్రభుత్వం నేడు దేశంలోని రాజకీయ పార్టీలలో మూడింటిని నిషేధించింది.

నిషేధించబడిన పార్టీలలో క్రిస్టియన్ డెమోక్రాట్స్ (పి.డి.సి.), మూవ్ మెంట్ ఫర్ ది రీఆర్గనైజేషన్ ఆఫ్ ది ప్రొలెటేరియట్ (యం.ఆర్.పి.పి.), వర్కర్స్ అండ్ పెజెంట్స్ అలయన్స్ (ఎ.ఒ.సి.) లు వున్నాయి.

ప్రభుత్వం పై మేరకు డిక్రీ జారీ చేసింది.

బీహారు శాసనసభ 20 నిమిషాలు వాయిదా

పాట్నా, మార్చి 18

పశ్చిమబెంగాల్ కు 'రిజర్వు' పోలీసు దళాలపై ప్రతిపక్ష, పాలకపక్షాల మధ్య తలెత్తిన గందరగోళంతో బీహారు శాసనసభ నేడు 20 నిమిషాల పాటు వాయిదా పడింది.

రెండు గంటలపాటు జరిగిన ప్రత్యేక చర్చలో అనేకమంది సభ్యులు తాత్కాలికమైన యీ సమస్య బీహారుకు శాశ్వత సందిగ్ధ పరిణామం పడగలదని, రాష్ట్రానికి తీరని నష్టం కలుగుతుందని, ఈ సమస్యపై స్పీకర్ నాయకత్వాన సభా కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు.

అలాంటి సభాకమిటీ అనవసరమని ముఖ్యమంత్రి అనగానే సభ్యులు తీవ్ర అభ్యంతరం చెప్పారు. దాంతో స్పీకర్ జోక్యం చేసుకొని యీ విషయం చర్చించేందుకు ముఖ్యమంత్రి, యితర సభ్యులను కలుస్తామన్నారు. కానీ వెంటనే ఒక వర్గ సభ్యులు నిరసన తెలిపి వచ్చేశారు. స్పీకర్ సభను 20 నిమిషాల వాయిదా వేశారు.

తిరిగి సమావేశం కాగానే పార్లమెంటు వ్యవహారాల మంత్రి శ్రీ చంద్రశేఖర్ సింగ్ మాట్లాడుతూ స్పీకర్ హాలులో యీ విషయం సభ్యులతో చర్చించబడినప్పటికీ, సభా కమిటీ నియామకానికి ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు.

ప్రజాస్వామ్యం నిలవాలంటే....
శ్రీ జయప్రకాశ్ ప్రబోధం

పాట్నా, మార్చి 18

దేశంలో ప్రజాస్వామ్యం నిలవాలంటే ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకం కావాలని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నేడిక్కడ అన్నారు.

రాష్ట్ర శాసనసభ వద్దకు తన ఆధ్వర్యాన ప్రదర్శన జరిగిన తర్వాత గాంధీ మైదాన్ లో బహిరంగసభలో మాట్లాడుతూ ఒకే పార్టీగా ప్రతిపక్షాలన్నీ కలవకపోయినా, కనీసం వచ్చే ఎన్నికల్లో తమతరపున ఒకే అభ్యర్థిని పెట్టేందుకైనా అంగీకరించాలని అభ్యర్థించారు.

కొన్ని పార్టీలు తమ తమ ప్రత్యేక గుర్తింపును ఉద్యమంలో ఏకీకృతం చెయ్యాల్సివుందిపోయిందని, విద్యార్థి, ప్రజా కార్యాచరణ కమిటీ నిర్మాణంలో పై చేయి కావాలని ప్రయత్నిస్తున్నాయని చెప్పారు.

ఇతర రాష్ట్రాల్లో ఉద్యమం విస్తృతం కావాలన్న ఆకాంక్షను వ్యక్తం చేస్తూ బీహారు తరహా ఉద్యమం ముందు ఉత్తర ప్రదేశ్ లో తర్వాత మధ్యప్రదేశ్ లో ప్రారంభం మవుతుందని ఆయన చెప్పుకున్నారు.

చిరునోముల ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

ఖమ్మం, మార్చి 17

ఖమ్మంజిల్లా చిరునోముల బిలా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవము ఈనెల 13న శ్రీ రావిళ్ళ రామచంద్ర జాతీయ పతాకా విష్కరణతో ప్రారంభమైంది. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎ. హెచ్. ప్రకాశరావు స్కౌటు సభ్యులు పతాకమును ఎగుర వేశారు. పాఠశాల చిత్ర వస్తు ప్రదర్శనలను స్వాతంత్ర్యయోధులు శ్రీ కాకుమాని నారాయణ ప్రారంభోత్సవము గావించిరి.

శ్రీ యస్. ఆనందరావు "క్విజ్ మాష్టరు"గా విద్యార్థులకు క్విజ్ పోటీని నిర్వహించారు. శ్రీ పొదపాటి నారాయణ గారు సభాపతిగా యుండి "మాక్ పార్లమెంటు"ను జయప్రదముగా నిర్వహించిరి. సాయంత్రం 6 గంటలకు ఖమ్మంజిల్లా బాలభటసంఘ కార్యదర్శి శ్రీ వీరభద్రయ్య బాలభటులకు పెండరు పుట్ పతకములను బహూకరించిరి.

రాత్రి 8 గంటలకు బహిరంగసభకు శ్రీ కాకుమాని నారాయణ అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయులు ఎ. హెచ్. ప్రకాశరావు బి. వెంకటేశ్వర్లు (విద్యార్థి) జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ జి. భువనమోహనరెడ్డి, ఇన్ స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ శ్రీ ఎ. రామకోటేశ్వరరావులు ప్రసంగించారు.

ఈ సంవత్సరము పేరెంట్సు కమిటీ ఉపాధ్యక్షులు వ. దాయకి అధ్యక్షులైన శ్రీ బోడేపూడి వెంకయ్య రూ. 1,000 పనిని చైర్మన్ గారికి సమర్పించి

శ్రీ [illegible] యల్. నర్సింహారావుగారు శ్రీ పొదపాటి నారాయణగారు, శ్రీ రావెళ్ళ జానకిరామయ్య సందేశమిచ్చారు. [illegible] విజేతలయినవారికి శ్రీ ఎ. రామకోటేశ్వరరావు బహుమతులు పంచిపెట్టిరి. శ్రీ కిం

రాష్ట్ర చెడుగుడు టీం
పెదకొత్తపల్లిలో ఏప్రిల్ 17 నుండి 20 వరకు

ఒంగోలు, మార్చి 17

ప్రకాశంజిల్లా ఒంగోలు తాలూకా పెదకొత్తపల్లి గ్రామంలో ఆంధ్రరాష్ట్ర చెడుగుడు పోటీలు ఏప్రిల్ 17 నుండి 20 వరకు నిర్వహించబడతాయి.

టీములు ప్రవేశ రుసుము రు. 10 లు ఆయా టీములవారు తమ పేర్లతో సహా టీము రుసుము ఏప్రియల్ 8 వ తేదీ లోపల పంపవలెను.

డ్రా ఏప్రియల్ 10 వ తేదీ వేయబడును. క్రీడాకారుల ప్రోత్సాహము కొరకు విన్నర్స్ కు రూ. 50 లు, రన్నర్స్ కు రూ. 25 లు విలువగల వెండికప్పు బహుమతిగా ఇవ్వబడును.

వివరములకు సెక్రటరీ, గ్రామ యువజన సమాఖ్య, పెదకొత్తపల్లి అను చిరునామాకు వ్రాయవలెను.

మొగల్తూరు సమితిలో సాంఘిక సంక్షేమ కార్యకలాపాలు

నర్సాపురం, మార్చి 17

పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు సమితికి చెందిన చించినాడ అంబపాలెంలో 19 మంది హరిజన కుటుంబాలకు 4 సెంట్ల చొప్పున ఇళ్ళ స్థలాలు పంపిణీ జరిగింది. 47 హరిజన కుటుంబాలకు, అదే వద్ద జొన్నలగరువులో 67 హరిజన కుటుంబాలకు 3 సెంట్ల చొప్పున ఇళ్ళ స్థలాలకు పట్టాలు ఇవ్వబడ్డాయి. జొన్నలగరువులో వారికి ఒక్కొక్కరికి రు. 100/- చొప్పున మొత్తం రు. 6700/- లు గృహనిర్మాణానికి ఇవ్వబడింది.

ఇంకను మరికొన్ని గ్రామాలకు ఇళ్ళస్థలాలకై ఏర్పాటు చేయబడింది. మొగల్తూరు, పడమటిపాలెం, యాతమందిలి, దొడ్డిపట్ల, కొమ్మరేవుపాలెం, గ్రామాలలో హరిజనులకు పర్మనెంటు హాస్టల్స్ ఏర్పాటు చేయబడ్డాయి.

పూర్తి పన్నుల వసూలు

1974-75 సంవత్సరానికి మొగల్తూరు పంచాయితీలోని అన్ని రకాల పన్నులు ఈనెల 10 వ తేదీ నాటికి వసూలు చేయబడ్డాయి. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ కె. కృష్ణమూర్తి, సర్పంచ్ శ్రీ కొట్లాని అప్పారావు తదితర సిబ్బంది ప్రత్యేకంగా కృషిచేశారు. (వి. వి)

ఆయుర్వేద వైద్యానికి ఘనస్వాగతం

తెనాలి, మార్చి 17

తెనాలి తాలూకా శృంగారపురంలో ఇటీవల ప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు శ్రీ నాగేశ్వరం శివప్రసాదును పురజనులు సన్మానించారు.

సన్మాన సభకు డాక్టర్ సముద్రాల శేట్టి కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

సన్మానసభలో రాజ్యసభ సభ్యులు శ్రీ వెలిశెట్టి సత్యనారాయణరావు శ్రీ శివప్రసాదుకు పురజనుల తరపున సువర్ణ హస్త ఘంటాకంకణం బహూకరించారు.

సన్మాన సభలో ఆంధ్రరాష్ట్ర అర్బక కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ టి. రామాచార్యులు, డాక్టర్ యస్. రమేష్ బాబు, డాక్టర్ తుమ్మూరి కృష్ణమోహనరావు ప్రభృతులు ప్రసంగించారు. (వి. వి.

పెద్దాపురం వార్తలు

జట్టుకార్మికుల సమావేశం

పెద్దాపురం, మార్చి 18

పెద్దాపురం జట్టుకార్మికులు కలకాలంగా ఒక సంఘమంటూ లేని యజమానుల దుర్మార్గపు దోపిడీకి అంతటినీ సహించేవారు. జట్టు యూనియన్ ను నెలకొల్పేందుకు కమ్యూనిస్టుపార్టీ దారా తొలిసారిగా ప్రయత్నిస్తూ వచ్చింది.

తాలూకా రైతు సమితి కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ పెద్దాపురం వచ్చినట్లు తెలుసుకొని పట్టణంలోని మొత్తం 200 మంది కార్మికులకుగాను 70 మంది స్థానిక అర్బన్ బ్యాంక్ వద్ద ఈనెల 16 న సమావేశమయ్యారు.

సమావేశంలో శ్రీ సూర్యనారాయణ ప్రసంగిస్తూ రాజమండ్రిలో జట్టుకార్మికులు పొందుతున్న సౌకర్యాలను వివరించి, మన సంఘం పెట్టుకుంటే రాజమండ్రి మండి జట్టుకార్మిక నాయకులే వస్తారు అన్నారు.

సమావేశంలో శ్రీయుతులు కె. కాశారావు, పి. అప్పారావు, వి. అప్పారావు, వి. హెచ్. తదితరులు ప్రసంగించారు.

లైన్స్ క్లబ్ సమావేశం

పెద్దాపురం లైన్స్ క్లబ్ సమావేశం ఈనెల 14 న పెద్దాపురం కో ఆపరేటివ్ డిప్యూటీ రిజిష్ట్రార్ శ్రీ కె.వి. శంకరరావు అధ్యక్షతన జరిగింది.

క్లబ్ అధ్యక్షులు శ్రీ టి. కృష్ణ పెద్దాపురంలో సూపర్ బజారు పెట్టడం గురించి వివరాలు అడిగారు.

శ్రీ శంకర్ రావు ప్రసంగిస్తూ పెద్దాపురం తాలూకాకు ఒక సెంట్రల్ స్టోర్స్ స్థాపించుటకు ప్రభుత్వం అనుమతించిందని, సూపర్ బజార్ ను స్థాపించాలని నిర్ణయం తీసుకోబడిందని తెలిపారు. ఎవరైనా షేరు ఒకటికి రు. 25 ప్రవేశ రుసుము ఒక రూపాయి కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో కట్టవచ్చునన్నారు.

క్లబ్ కార్యదర్శి శ్రీ టి. సూర్యనారాయణ మాట్లాడుతూ పెంటపాడులో జరిగిన లైన్స్ క్లబ్ నిర్ణయాలను వివరించారు. ప్రతి శనివారం చంటిపిల్లలకు లైన్స్ క్లబ్ వారు పోలియో 'డ్రాప్స్' వేస్తున్నారు.

పిచ్చికుక్కల బెడద

పెద్దాపురం మున్సిపల్ ఏరియాలో పిచ్చికుక్కలు విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజలను విపరీతముగా కరుస్తున్నవి. మున్సిపల్ కమీషనర్ ఆఫీసరు వెంటనే ఈ పిచ్చికుక్కలను అరికట్టవలసిందిగా శ్రీ ఇళ్ళ అప్పారావు కోరినారు. పిచ్చికుక్కలను వెంటనే పట్టించే ఏర్పాట్లుచేస్తామని శానిటరీ ఆఫీసరు శ్రీ యల్. వెంకటేశ్వరరావు తెలిపారు.

8-3-75 న పెద్దాపురంలో ఒక్కరోజున 15 మందిని పిచ్చికుక్కలు కరిచింది. పెద్దాపురం గవర్నమెంటు ఆసుపత్రికి వెళ్ళితే పిచ్చికుక్కల మందు నిల్వలేదని తెప్పించుటకు కాంట్రాక్ట్ డబ్బులేదని డాక్టరు అంటున్నారు. యిదివరలో పిచ్చికుక్క కరచిన శ్రీ గౌరు సోమరాజు ఈ నెల 10న చనిపోయినారు. అందువల్ల పిచ్చికుక్క కరచిన వారంతా భీతి చెందుతున్నారు. ప్రభుత్వంవారు వెంటనే పెద్దాపురం ఆసుపత్రికి పిచ్చికుక్కల మందులు తెప్పించే ఏర్పాటు చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

పెదపూడి గ్రామంలో హత్య

కాకినాడ తాలూకా పెదపూడి గ్రామంలో ఈనెల 5 న ఎ. సూరాంమ్మ అను 35 సంవత్సరాల మహిళను అబ్బాయి అనే వ్యక్తి కత్తితో పొడిచి చంపాడు. ఈ విషయం తెలియగానే పోలీసువారికి రిపోర్టుచేయగా వారు వచ్చి శవ పంచాయితీ చేసి పోస్టుమార్టం కు కాకినాడ పంపారు.

మరుసటి రోజున నేరస్తుడు పోలీస్ స్టేషన్ లో లొంగి పోయాడు. పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

రూఫింగ్ టైల్స్ పై ఎక్సైజ్ డ్యూటీ రద్దుకు విజ్ఞప్తి: ఉత్పత్తిదార్ల సంఘం చే

పెద్దాపురం మార్చి 18

అనేక ఇబ్బందులతో కుటీరపరిశ్రమగా రాష్ట్రంలో నడుపబడుతున్న రూఫింగ్ టైల్స్ పై కొత్తగా విధించిన సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీని రద్దుచేయవలసిందిగా యిటీవల యిక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ రూఫింగ్ టైల్స్ ఉత్పత్తిదార్ల సంఘ సమావేశం విజ్ఞప్తి చేసింది.

సామర్లకోటలో శ్రీ ఎటిటి సత్యనారాయణ అధ్యక్షతన సమావేశము జరిగింది. నూతన ప్రెసిడెంటుగా శ్రీ కొమ్మూరి కృష్ణారావు (కొత్తపల్లి) వైస్ ప్రెసిడెంటుగా శ్రీ తులా సత్యారావు (జగ్గంపేట) సెక్రటరీగా శ్రీ ఆర్.వి.వి. సూర్యనారాయణ (తుని) కోశాధికారిగా శ్రీ గోలి వీర్రాజు (జగ్గంపేట) జాయింటు సెక్రటరీగా శ్రీ టిటిసాల కాశారావు (సామర్లకోట) కార్యవర్గ సభ్యులుగా మొత్తం 15 మందిని ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు.

రాష్ట్రం మొత్తంగా సుమారు 80 వరకు టైల్సు ఫ్యాక్టరీలు వున్నవి.

వీటిలో పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాలలో సుమారు 3000 మంది సభ్యులు పనిచేస్తున్నారు. యీ పరిశ్రమ పూర్తిగా మట్టితో ఆధారపడి బంగాళాపెంకు తయారు చేయుచున్నవి. ఈ పెంకు ఇళ్ళపై కప్పుటకు చాలా ఉపయోగపడుతున్నది. ఇది చౌకైనదిగాని, అగ్నికిగాని తట్టుకోగలదు. ఈ పరిశ్రమపై ఈ సంవత్సరం ప్రభుత్వం సెంట్రల్ ఎక్సైజు డ్యూటీ విధించియున్నది. ఇందువలన యీ పరిశ్రమ చాలా ఇబ్బందులకు గురియగుచున్నది, అధికారులు యూనిటీ రేటు ప్రస్తుతం, వున్న ధరంకు దాదాపు 4 రెట్లు అదనముగా విధించి వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం రోజూ కరెంటు ఎప్పుడు వస్తుందో కూడా తెలియుటలేదు.

ఇన్ని బాధలు పడుచూ ఈ పరిశ్రమను నడుపబడుతున్నదని, ఈ కుటీర పరిశ్రమపై ఎక్సైజు డ్యూటీ విధించుట అన్యాయమని, రద్దు చేయవలసిందిగాను ఏకగ్రీవముగా కేంద్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

శ్రీయుతులు ఏటిటి సత్యరాజు, సీహెచ్. కాశారావు, రెడ్డి వెంకటరావు ప్రభృతులు మాట్లాడారు. (సం [illegible]

మల్లారెడ్డి దర్శకత్వమున బాలికలచే 'లాంతరు' బాలురచే 'అరదండాలు' నాటకాలు ప్రదర్శించబడ్డాయి. శ్రీ కె. శివరావుగారి ఏర్పాట్లు, ఉపాధ్యాయులు పవిత్రతో సభ ముగిసినది. శ్రీ మల్లారెడ్డి వందన సమర్పణతో సభ ముగిసినది.

పట్టాలు తప్పిన ఇంజను, బోగి
గుంటూరులో

గుంటూరు, మార్చి 19

గుంటూరు రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారం వద్ద నిన్న మధ్యాహ్నం రేపల్లె-గుంటూరు ప్యాసింజరు ఇంజను ఒక బోగి పట్టాలు తప్పింది.

ఈ ప్రమాదంవల్ల రాత్రంతా తెనాలి-గుంటూరు, విజయవాడ-గుంటూరు, గుంటూరు-తెనాలి, గుంటూరు-విజయవాడ, గుంటూరు-మచిలీపట్నం ప్యాసింజర్లన్నీ రద్దుచేయబడ్డాయి.

ప్రమాదం జరిగిన స్థలాన్ని రైల్వే అధికారులు పరిశీలించి దర్యాప్తు జరుపుతున్నారు.

ఆర్. ఎస్. ఎస్. పై ఆంక్షకు 50 మంది ఎం.పిల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 19

ఆర్. ఎస్. ఎస్., ఆనంద్ మార్గ్, విద్యార్థి పరిషత్‌లు మత, ఫాసిస్టు సంస్థలని వాటిపై ఆంక్ష విధించాలని గత మార్చిలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి 50 మంది పార్లమెంటు సభ్యులు ఒక మెమొరాండాన్ని సమర్పించారని నేడు లోక్‌సభలో హోం శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఓమ్‌మెహతా లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

మెమొరాండంలో సంతకాలు చేసిన వారిలో కాంగ్రెస్ కమ్యూనిస్టు సభ్యులు ఉన్నారని హోం మంత్రి తెలిపారు.

ఏప్రిల్ 6న "నిర్బంధ వ్యతిరేక" దినం పాటింపు

విజయవాడ, మార్చి 19

ఏప్రిల్ 6వ తేదీన జయప్రకాశ్ ఉద్యమ సంస్థలు జరుపుతున్న "నిర్బంధ వ్యతిరేకదినం" పాటించటానికి కొన్ని ప్రతిపక్షాలు నిర్ణయించాయి.

గతరాత్రి ఆ పార్టీలు పై మేరకు సంయుక్త పత్రికా ప్రకటన విడుదల చేశాయి.

శ్రీయుతులు తిమ్మేటి విశ్వనాథం (ప్రజా పార్టీ), మోటూరు హనుమంతరావు (మా), తుమ్మల చౌదరి (సోషలిస్టు), జి. ఎ. కొండయ్య, ముంతం సత్యనారాయణ (బి. ఎల్. డి.), ఉద్దరాజు రామం (మార్క్సిస్టు, పార్టీ రైతుసంఘం,) కృష్ణమోహన్‌రావు (జనసంఘం) లు ప్రకటనపై సంతకాలు చేశారు.

కొల్లూరు గ్రామ పంచాయితీ కార్యాలయము
Roc. No. 31/75-A1 తేది 18-3-1975
వేలం మరియు టెండరు నోటీసు

గుంటూరుజిల్లా, తెనాలి తాలూకా కొల్లూరు గ్రామపంచాయితీ కార్యాలయమునకు క్రింద వివరించిన 1, 2, 3, 4 అంశములు వేలంపాటలు ది 27-3-75 గురువారం ఉదయం 11.00 గంటల నుండి జరుపబడును, మరియు 5వ అంశముకు అదేరోజు సాయంత్రం 3.00 గంటల వరకు పంచాయితీ కార్యనిర్వహణాధికారిచే సీల్డు టెండర్లు స్వీకరించబడును. వచ్చిన టెండర్లు అదేరోజు సాయంత్రం 4.00 గంటలకు హాజరైన టెండరుదార్ల ఎదుట తెరువబడును. షరతులు, మరియు ఇతర వివరములు ఆఫీసు పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

క.నెం.	వివరము	ధరావతు
1.	1975-76 సంవత్సరమునకు కొల్లూరు గ్రామపంచాయితీ ఏరియాలో మార్కెట్ రుసుము వసూలు చేసుకొనే హక్కు	రూ 300/-
2.	1975-76 సంవత్సరమునకు పశు వధశాల రుసుము వసూలు చేసుకొనే హక్కు	60/-
3.	1974-75 సంవత్సరము [illegible] కంపోస్టు వేలం	45/-
4.	1974-75 సంవత్సరము తాలూకా పాత [illegible] వేలం	25/-
5.	1975-76 సంవత్సరమునకు పంచాయితీ [illegible] సప్లయి	100/-

యం. నాగేశ్వరరావు, బి.కాం.
కార్యనిర్వహణాధికారి.

టెండరు నోటీసు
అటవీశాఖ, నంద్యాల

నంద్యాల డివిజనుయొక్క గాజులపల్లె, వెలుగోడు గవర్నమెంటు డిపోలలోని వంటచెరకు కొనుటకు 22-3-1975 తేది సాయంత్రము 3 గంటలవరకు టెండరులు కోరబడినవి. టెండరు ఫారములు వ్రాతముగా నంద్యాల డివిజనల్ అటవీ శాఖాధికారి వద్దనుండి లేదా ఆ డివిజనులోని అటవీ రేంజి కార్యాలయములనుండిగాని పొందవచ్చును. అందుకు సంబంధించిన ఇతర వివరములను ఆయా కార్యాలయముల అధికారులనుండి సేకరించవచ్చును. మార్చి 1 తరువాత 200 Cmt ల కు తక్కువ లేకుండా టెండరులు పంపుకొనవలయును.

షెడ్యూలు

	వంటచెరకు
1. గవర్నమెంటు టింబరుడిపో గాజులపల్లె	2000 Cmts
2. గవర్నమెంటు టింబరుడిపో వెలుగోడు	4000 Cmts

కార్యాలయము, నంద్యాల, తేది 6-3-75. (సం.) సి. భాస్కరరావు
No. 360/Advt/5/11-3-75 డివిజనల్ అటవీ శాఖాధికారి, నంద్యాల.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, పశు సంవర్ధక శాఖ
సూపరింటెండెంటు, గవర్నమెంటు డైరీఫారం, విశాఖపట్నం
టెండరు నోటీసు

1975-76 (1-4-75 నుండి 31-3-76 వరకు) పశువుల కోళ్ళ ఆహారముకొరకై గవర్నమెంటు డైరీఫారం, విశాఖపట్నం పౌల్ట్రీ మార్కెటింగ్ సెంటరు, సెంట్రల్ సెమెన్ బ్యాంకు సెంటరు, రీజనల్ పౌల్ట్రీ డెమాన్‌స్ట్రేషన్ అండ్ రిసెర్చ్‌ఫారం, విశాఖపట్నం గవర్నమెంటు లైవ్‌స్టాక్ ఫారము, చింతపల్లి. ఈ దిగువ తెలుపబడిన పశువుల కోళ్ళ ఆహారము సప్లయి చేయుటకుగాను సూపరింటెండెంటు, గవర్నమెంటు డైరీఫారం, విశాఖపట్నం వారిచే సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

		కావలసిన పశువుల, కోళ్ళ ఆహారము సుమారు మెట్రిక్ టన్నులలో)
1	మొక్కజొన్నలు	328
2.	పచ్చ లేక తెల్లజొన్నలు	260
3.	గంటెలు	80
4	వేరుశనగ పిండి	330
5.	నూనె తీసిన వేరుశనగపిండి	40
6.	నువ్వుల పిండి	40
7	పత్తిగింజల పిండి	60
8	గుగ్గిళ్ళ పొడి	30
9	[illegible]	30
10	తవుడు	300
11	నూనె తీసిన తవుడు	350
12	గోధుమ తవుడు	68
13	మాంసపు పొడి	4
14	చేపల పొడి	61
15	[illegible] పెంకులము పిప్పిపొడి (మొలటి రకము)	80
16	ఉప్పు	8.4
17	ఎండు పరిగడ్డి	400

టెండరు ఫారము మరియు షరతులు టెండరుఫారము ఒక్కొక్కటి రూ 5-21 (అక్షరాల ఐదురూపాయల ఇరువది ఒక పైసలు మాత్రము) చెల్లించి సూపరింటెండెంటు గవర్నమెంటు డైరీఫారం విశాఖపట్నంవారి కార్యాలయమునుండి పొందవచ్చును.

సీలువేసిన టెండరు దాఖలు చేయుటకు ఆఖరు తేదీ 25-3-75 సాయంత్రము గం. 3-00 ల వరకు. తిరిగి అదేరోజు సాయంత్రము గం 3-30 ని. లకు టెండరు తెరువబడును.

టెండరు ఫారములు దాఖలుచేయునపుడు టెండరు పంపెడు కవరు పై "1975-76 సంవత్సరం పశువుల కోళ్ళ ఆహారము సప్లయి చేయుట కొరకు టెండరు" అని వ్రాయవలెను.

తేది 25-3-75 సాయంత్రము గం. 3-00 ల తరువాత వచ్చిన టెండరులు స్వీకరించబడవు.

(సం.) సి. గాంధీదాస్,
సూపరింటెండెంటు, గవర్నమెంటు డైరీఫారం
No. 315/Advt/75 Dt 4-3-75. విశాఖపట్నం-10.

పెద్దమండవలో అగ్ని ప్రమాదం

గోకినేపల్లి, మార్చి 18

ఇక్కడకు సుమారు 10 మైళ్ళ దూరంలో ఉన్న పెదమండవ గ్రామంలో సంభవించిన అగ్నిప్రమాదంలో 200 ఇళ్ళు దగ్ధం అయినాయి. మొత్తం నష్టం రూ. 5 లక్షలు వుంటుందని అంచనా. ఈ గృహాలు అన్నీ చిన్న తరగతి రైతులు, ఇతర వెనుకబడిన వర్గాలకు చెందినవి. గ్రామం రెండు రోజులపాటు కాలింది. ధాన్యం, కందులు, మిర్చి, ఇతర ధాన్యాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. గ్రామంలో బావులు తక్కువగా వున్నాయి. తీవ్రంగా గాలి వీచింది. విపరీతమైన గాలి వుండుటచే మంటలను కంట్రోల్ చేయుటం కష్టమైంది. ఖమ్మం నుండి బయలుదేరిన అగ్నిమాపక దళం సరియైన రహదారి లేని కారణంగా గోగినేపల్లి-చెరువు మాదారం మీదుగా వెళ్ళవలసి వచ్చింది. ఒక గృహంలో అగ్నిప్రమాదం కారణంగా మంటలు లేచాయి. గ్రామంలో 1200 పైగా ఇళ్ళు ఇందు వున్నట్లు అధికారి ఒకరు చెప్పారు. జగ్గయ్యపేట ఖమ్మం అగ్నిమాపక దళాలు మంటలు చల్లార్చటంలో మంచి కృషిచేసినట్లు చెపుతున్నారు. ఎలాంటి ప్రాణహాని జరుగలేదు.

నందిగామ బి. డి. ఓ. అరెస్టు

నందిగామ, మార్చి 19

నందిగామ బి. డి. ఓ. శ్రీ యం. ప్రకాశం రూ. 100 లంచం తీసుకుంటుండగా ఆయన ఆఫీసు గదిలో ఈనెల 18న అవినీతి నిరోధకశాఖ అధికారులు అరెస్టు చేశారు.

బి. డి. ఓ. అధీనంనుండి గుర్తు పెట్టిన రూ. 100 కరెన్సీ స్వాధీనం చేసుకున్నారు.

కాంట్రాక్టరు శ్రీ అన్నపురెడ్డి అచ్చిరెడ్డికి తిరిగివ్వవలసిన డిపాజిట్ మొత్తం చెల్లింపుకుగాను ఈ లంచం అడిగినట్లు తెలిసింది. అవినీతి నిరోధకశాఖ అధికారి శ్రీ డి. నారాయణరావు దేశముఖ్, (విజయవాడ) సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ పి. వి. సుబ్బారావు, శ్రీ కె. సోమేశ్వరరావుల సహాయంతో వలపన్ని అరెస్టు చేశారు.

టెండరు నోటీసు

ఉండరపల్లి గ్రామపంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారు ది 24-3-75 తేదీ సోమవారము మధ్యాహ్నం 3 గంటల వరకు [illegible] సప్లయి చేయుటకు గాను సీలు వేసిన టెండరు తీసుకొనబడి పోను టెండరుదారు సమక్షమున విప్పబడును. ఇతర వివరములు ఆఫీసు పనివేళల కార్యాలయమునందు తెలిసికొనవచ్చును.

డిపాజిట్టు రూ 20/-

(సం)కె.వి.ఎస్.ఎస్. ప్రహ్లాదరావు B.A.,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

తంతి తపాల శాఖ

వెంకటగిరి టౌన్ 644 32 గ టెలిఫోన్ ఎక్స్ఛేంజి బిల్డింగు ఇంటర్నల్ మరియు ఎక్స్‌టర్నల్ ఎలక్ట్రిఫికేషన్‌తో పాటు నిర్మించుటకు సీలువేసిన ఐటంరేటు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ డివిజన్ (పి&టి) హెచ్ నెం. 3-4-847 బరకత్‌పుర, హైదరాబాదు 500027 (ఎ. పి.) వారిచే 4-4-75 సాయంత్రం 3.00 గంటల వరకు కోరబడుచున్నవి. ఎస్టిమేటెడ్ మొత్తం రూ 34,381/- ఎర్నెస్ట్ మనీ రూ 44/- కాలం 2 నెలలు. షరతులు టెండరు ఫారము కొరకు రూ 5+3¼ తిరిగి ఇవ్వబడని, 4.4.75 సాయంత్రం 3 గంటల వరకు చెల్లించి ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేటు మరియు ఎన్‌లిస్ట్‌మెంట్ ప్రూఫు దాఖలుచేసి పొందవచ్చును. వివరాలకు 19.3.75 నాటి ఇండియన్ ఎక్స్‌ప్రెస్ చూడండి.

davp 710 (899) 74.

రాయలసీమ
(1వ పేజీ తరువాయి)

శ్రీశైలం ప్రాజెక్టుద్వారా కృష్ణా జలాలను మళ్ళించాలి

స్వాతంత్ర్యానికి పూర్వమే చేపట్టబడిన తుంగభద్ర ఎగువ కాలువ పనిని సత్వరం పూర్తిచేయాలి

పులివెందుల ప్రాజెక్టు, పులివెందుల కాలువ ప్రాజెక్టులు శైశవదశలో ఉన్నాయి. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోనే దర్యాప్తు నిర్మాణాలు పూర్తియైన రాజోలి బండ కాలువ పని ఇంకా ప్రారంభం కాలేదు. ఇంకా కొన్ని ఇరిగేషన్ ప్రాజెక్టుల ఇన్వెస్టిగేషను [illegible] ఇంకా జరగలేదు.

ఈ పరిస్థితుల దృష్ట్యా నిత్యం కరువుకు గురయ్యే రాయలసీమ ప్రాంత ప్రజల ఇబ్బందులను తొలగించటానికి, పైన చెప్పిన ప్రాజెక్టుల పరిపూర్తికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగినన్ని నిధులు మంజూరు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది.

బెరైటీస్, కాల్షియం, ఇనుము, సిమెంటు ముడిపదార్థం ఈ ప్రాంతంలో పుష్కలంగా లభిస్తాయి కాబట్టి ఆయా ఖనిజాల ప్రాతిపదికపై రాష్ట్రప్రభుత్వం పరిశ్రమలు ప్రారంభించాలని సమావేశం కోరింది.

కె. సి. కెనాల్ ప్రాంతంలో పంచదార ఫ్యాక్టరీలు, గ్లూకోజ్ ఫ్యాక్టరీ, వనస్పతి సముదాయం వగైరా వ్యవసాయ ప్రాతిపదిక పరిశ్రమలు నెలకొల్పడానికి అవకాశాలున్నాయి.

శాశ్వత మెట్టభూముల ప్రాంతంలో భూగర్భ జలాలను వినియోగించటం జరగాలి. విద్యుత్ సరఫరా పెరగాలి, బావుల తవ్వకం ప్రాజెక్టులు చేపట్టాలని సమావేశం కోరింది.

రాయలసీమ ప్రాంత సర్వతోముఖాభివృద్ధిని డిమాండ్ చేస్తూ ఈ క్రింది కార్యక్రమాన్ని నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది.

కార్యాచరణ

1. శ్రీశైలం ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని కోరుతూ ప్రొద్దుటూరులో మహాసభ జరపాలి.
2. తుంగభద్ర హై లెవెల్ కెనాల్ మొదటి దశ ప్రాజెక్టు పులివెందుల, రాజోలిబండ ప్రాజెక్టులను డిమాండ్ చేస్తూ మహాసభ జరపాలి.
3. చిత్తూరులో థర్మల్ స్టేషన్ స్థాపన డిమాండ్ చేస్తూ మహాసభ జరపాలి.
4. ఈ అభివృద్ధి కార్యక్రమాల సాధనకు జరగబోయే కార్యకలాపాలలో అన్ని రాజకీయ పక్షాలు, ప్రజాసంఘాలు, పాల్గొనాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

పార్టీ నిర్మాణ సమస్యపై

సమావేశంలో పార్టీ నిర్మాణ సమస్యపై చర్చించారు.

భారత కమ్యూనిస్టు పార్టీ స్వర్ణోత్సవాల (1975 డిసెంబరు 26) నాటికి రాయలసీమ ప్రాంతంలో పార్టీ సభ్యత్వాన్ని 10 వేలకు పెంచడానికి నిర్ణయించారు.

అధిక ధరలకు, వ్యతిరేకంగానూ అత్యవసర వస్తువులను ప్రభుత్వంచే పంపిణీ చేయించటానికి పోరాటం కొనసాగించాలని నిర్ణయించారు.

రాయలసీమ ప్రాంతంలో వ్యవసాయ, పారిశ్రామిక అభివృద్ధిని సాధించడానికి ఆందోళన జరపడానికి నిర్ణయించారు.

యువజన సమాఖ్య రాష్ట్ర మహాసభను అనంతపురంలో జరపడానికి, అద్భుతంగా వేలాది యువజన విద్యార్థులను సమీకరించడానికి విద్యార్థి, యువజన పోరాటాల్ని ముందుకు తీసుకుపోవడానికి సమావేశం నిర్ణయించింది.

గంగప్ప కేబుల్స్ ప్రవేశం

హైదరాబాద్, మార్చి 19

షేరు రూ 10/-లు ఒకటి చేసి 1,41,750 ఈక్విటీషేర్లు, షేరు రూ 100/-లు ఒకటిచేసి 7500 ప్రిఫరెన్సు షేర్లు కలిగి రూ. 24.67 లక్షలతో ఎనామిల్డ్ వైండింగ్ వైరు ఉత్పత్తిచేసే గంగప్ప కేబుల్స్ లిమిటెడ్ రేపటినుండి మార్కెట్‌లో ప్రవేశిస్తోంది. కంపెనీ వాటా ధనాన్ని షేరు ప్రకారం [illegible] రూ 18.75 లక్షల పెరిగిన దృష్ట్యా పెట్టుబడి పెట్టదలచుకున్నవారికి ఎక్కువ వృద్ధి గిట్టుబాటు అవుతుంది.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్‌తో కలిసి సంయుక్త రంగంలో యీ కంపెనీ నెలకొల్పబడింది. ఐదవ ప్రణాళికాకాలం 1968లో యీ ఎనామిల్ వైరు ఉత్పత్తి ప్రారంభించింది. ఐదవ ప్రణాళిక అంతానికి విద్యుదుత్పాదక శక్తి 18.5 లక్షల కిలోవాట్ల నుండి 430 లక్షల కిలోవాట్లకు పెంచాలని కార్యక్రమం రూపొందించిన దృష్ట్యా విద్యుచ్ఛక్తి ఎంపిణీ, వినియోగానికి అనుగుణంగా ఉత్పత్తి చేయవలసిన ఎనామిల్ వైరు [illegible] పెరిగిపోతుంది.

ఈ కంపెనీ ప్రస్తుతం విద్యుచ్ఛక్తి రంగాల అవసరమైన అన్ని రకాల ఎనామిల్ వైర్లను ఉత్పత్తి చేస్తోంది. [illegible] అవసరమైన డిమాండ్ పైన ఉత్పత్తి యీ కంపెనీకి [illegible]. 1974 ఆర్థిక సంవత్సరంలో యీ కంపెనీ రూ 2.14 కోట్ల వ్యాపారం చేస్తూ డి. పి. ఇ. తో కలుపుకుని రూ. 28.31 లక్షల నికరలాభం వచ్చింది. వచ్చే సంవత్సరానికి కంపెనీకి రూ 21.20 లక్షల [illegible] అది కాకుండా రూ. 24.23 లక్షలు చెల్లించబడిన ఈక్విటీ పెట్టుబడి వుంది. యీ కంపెనీ రానున్న సంవత్సరాలలో కూడా గణనీయంగా డివిడెండ్లు ప్రకటించగలదని ఆశిస్తోంది.

సమితుల పునర్వ్యవస్థీకరణ
ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని మంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 19

పంచాయతీ సమితి, తాలూకా హద్దులను ఒకే పరిధిలో వుంచే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు నేడు శాసనసభలో తెలిపారు. కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎం. నాగిరెడ్డి ప్రశ్నకు సమాధానంగా ఆయన పై విషయం వెల్లడించారు.

వెంగళరావు కమిటీ చేసిన పై ప్రతిపాదనను కూడా పంచాయతీ ప్రాంతీయ సమావేశాలు చర్చించాయని సమావేశాలలో ప్రతిపాదనపట్ల అంగీకారం వ్యక్తమైందని మంత్రి అన్నారు.

ఈ ప్రతిపాదనను వచ్చే సవరణ బిల్లులో చేర్చి ఈ ప్రాతిపదికపైనే ఎన్నికలు జరపాలని శ్రీ వేముల్లపల్లి శ్రీకృష్ణ కోరారు.

బిల్లును సెలెక్టు కమిటీముందు వుంచి సభ్యులు ఈ విషయాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి జోక్యం చేసుకుంటూ తెలిపారు.

సరిహద్దులు, ఆర్థికం వగైరా సమస్యల పరిశీలనకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు అవసరమన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 192 తాలూకాలు, 321 పంచాయతీ సమితులు వున్నాయని ముఖ్యమంత్రి అన్నారు.

వచ్చే ఎన్నికలను ఈ ప్రాతిపదికపై జరపడానికి వీలుండే విధంగా కమిటీని వెంటనే ఏర్పాటుచేయాలని శ్రీ వంకా సత్యనారాయణ కోరారు.

ఆ విషయమై ఇప్పుడే హామీ ఇవ్వజాలనని ముఖ్యమంత్రి అన్నారు.

రాయలసీమలో తోళ్ళ పరిశ్రమ కేంద్రం; శ్రీ వంకా డిమాండ్

రాయలసీమ ప్రాంతంలో తోళ్ళ పరిశ్రమ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ నేడు శాసన సభ ప్రశ్నోత్తర సమయంలో డిమాండ్ చేశారు.

తోళ్ళ పరిశ్రమ కేంద్రాన్ని ఆ ప్రాంతంలో ఏర్పాటుచేయవలసిన అవసరం గురించి రాష్ట్రం కేంద్రానికి తెలియచేయాలని కోరారు. ఆ ప్రాంతంలోని నిరుద్యోగ సమస్యను [illegible] ఆ పరిశ్రమ అవసరమన్నారు.

ఇతర రాష్ట్రాలలో వాణిజ్యం దెబ్బతింటున్నదన్న వాదనతో కేంద్రం రాష్ట్ర ప్రతిపాదనను తిరస్కరించిందని పరిశ్రమల మంత్రి బసిరెడ్డి తెలిపారు. కేంద్రం తన విధానాన్ని యిలాగే కొనసాగిస్తే వెనుకబడిన రాష్ట్రాలు వెనకబడే వుండిపోతాయని తెలుపుతూ రాష్ట్రం తిరిగి కేంద్రానికి లేఖ వ్రాస్తుందన్నారు.

శ్రీ ఎం. నాగిరెడ్డి అడిగిన ప్రధాన ప్రశ్నకు మంత్రి శ్రీ బసిరెడ్డి సమాధానమిస్తూ అన్ని జిల్లాల్లోను తోళ్ళ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి తోళ్ళ పరిశ్రమ అభివృద్ధి కార్పొరేషన్ పథకం రూపొందించిందని తెలిపారు.

అన్ని జిల్లాల్లోను శిక్షణా కేంద్రాలను ఏర్పాటుచేయడం అవసరమన్నారు.

ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, కడపలలో ఈ కేంద్రాలు పనిచేస్తున్నాయన్నారు.

కర్నూలు, భద్రాచలంలో పేపరు ఫ్యాక్టరీలు

కర్నూలు, భద్రాచలంలో పేపరు ఫ్యాక్టరీలు నెలకొల్పుతున్నామని పరిశ్రమల మంత్రి శ్రీ బసిరెడ్డి శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు.

కర్నూలు పేపరుమిల్లుకు సంబంధించిన డైరెక్టర్లబోర్డులో టి. జి. విశ్వనాథగుప్తా, వి. భీమయ్య శెట్టి, కె. కోటేశ్వరమ్మ [illegible] డైరెక్టర్లుగా వున్నారన్నారు.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ యీ పేపర్ మిల్లులో 26 లక్షల ఈక్విటీ పెట్టుబడి పెడుతుందన్నారు.

ఈమిల్లులో ఏటా 33 వేల టన్నుల వైట్ పేపరు, ప్రింటింగ్ పేపరు ఉత్పత్తి అవుతుందని అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ మంత్రి తెలిపారు.

పేపర్ మిల్లు మొత్తం పెట్టుబడి 38 కోట్లమేరకు వుంటుంది. 5 వేల మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు.

భద్రాచలం పేపర్‌మిల్లును స్థాపించుటకు ఆ ఉద్దేశముతో ఇండియన్ టుబాకో కంపెనీకి అనుమతి పత్రం లభించిందని దాని పెట్టుబడి రూ 54 కోట్లమేరకు వుంటుందని శ్రీ బసిరెడ్డి అన్నారు.

బినామి లైసెన్సుతో
[illegible]

హైదరాబాద్ నగరంలోని ఒక ప్రైవేటు

విమర్శలకు అబ్దుల్లా జవాబు

జమ్మూ, మార్చి 18

భారత్ మ్యాప్‌పై జమ్మూ-కాశ్మీర్‌ను తెచ్చిపెట్టింది తానేనని నేడు ఇక్కడ జరిగిన సభలో జమ్మూ-కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా అన్నారు.

భారత్‌లో జమ్మూ-కాశ్మీర్ విలీనానికి ఎదురు తిరిగినందుకు షేక్ అబ్దుల్లా తొలగించబడ్డారన్న కొందరు విమర్శకుల అభిప్రాయమును తెలుపుతూ ఆయన పై సమాధానమిచ్చారు.

నర్సింగ్‌హోంలు, [illegible] నిర్వహిస్తున్నట్లు శ్రీ యం. నాగిరెడ్డి ప్రశ్నకు జవాబుగా ఆరోగ్యశాఖ మంత్రి శ్రీరామమునిరెడ్డి చెప్పారు.

ఇందులో [illegible] అధికారులు [illegible] వున్నారని ఒక అనుబంధ ప్రశ్నకు, ఇద్దరు [illegible] సస్పెన్షన్లో వున్నారని, మిగిలిన వారిపై విచారణ చేస్తున్నారని ఆయన చెప్పారు.

గోకినేపల్లి విద్యార్థుల సమ్మె

గోకినేపల్లి, మార్చి 19

గోకినేపల్లి జూనియర్ కళాశాల విద్యార్థులు తరగతులను బహిష్కరించి సమ్మె చేశారు. విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీ దావా వెంకటేశ్వరరావు ఒక ప్రకటన చేస్తూ సంవత్సరాంత ఫీజు రద్దు తెలంగాణా స్టూడెంట్స్ ఫ్రంట్ వారు కోరిన ఉత్తర్వు ప్రకారం సమ్మె జరిగినట్లు తెలిపారు. ఫోరమ్ ముఖ్యనాయకుడు శ్రీ నారుపల్లి ఆనంద్ మాట్లాడుతూ ప్రభుత్వం మొదటి తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఏ సంవత్సరానికి ఆ సంవత్సరమే పరీక్షలు జరపాలని ఉచిత విద్యా అవకాశాలు ప్రతి పేద విద్యార్థికి కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సంతాన్ హాస్పిటల్

డా॥ కె. ఎస్. సైని
M A. MS. పంజాబ్

స్త్రీ పురుషుల సంతాన ప్రాప్తి విషయాల్లో స్పెషలిస్టు

మా సలహాద్వారా దేశం అంతటా సంతానంలేని వేల జంటలు లాభపడిరి

స్త్రీలకు చికిత్సలో వారికి లేడీ డాక్టరు చంపా సైని, M A., MS. (పంజాబ్) మరియు నర్సులు సాయపడుతున్నారు. మీ పట్టణంలో మమ్ములను సంప్రదించి ఈ అవకాశం ఉపయోగించుకోండి.

కార్యక్రమం

హైదరాబాద్
గాయి శ్రీనివాస నిలయము హబ్సిగుడ సికింద్రాబాద్ ఉప్పల్ రోడ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ లేదా యన్. జి. ఆర్. ఐ. కాలనీ. బస్‌రూట్ 18 సికింద్రాబాదు రైల్వే స్టేషన్ 92 కోటినుండి ఆర్ ఆర్. లాడ్జి
10-3-75 నుండి 21-3-75
24-4-75 నుండి 30-4-75

విజయవాడ
శ్రీ రాజరాజేశ్వరి నిలయం, పోస్టాఫీస్ రోడ్, రామచంద్రనగర్, మేరిస్టెల్లా స్త్రీల కళాశాలకు ఎదురుగా పటమట, విజయవాడ-8
24-3-75 నుండి 1-4-75
30-5-75 నుండి 17-5-75

నెల్లూరు
[illegible] నెం. 23/445, [illegible] మద్రాసు బస్‌స్టాండు వద్ద నెల్లూరు-1.
5-4-75 నుండి 10-4-75
21-5-75 నుండి 25-5-75

ఢిల్లీ (ఆఫీసు)
40-బి. ప్రహ్లాద్ మార్కెట్, కరోల్‌బాగ్, ఢిల్లీ-5, ఫోన్ 565132
13-4-75 నుండి 20-4-75
4-7-75 నుండి 14-7-75

రాజమండ్రి
సంతాన్ హాస్పిటల్, ఇంటి నెం. 12-3 గాంధీపురం, నెం 1, పోస్టాఫీసువద్ద
4-5-75 నుండి 9-5-75
10-6-75 నుండి 15-6-75

పని వేళలు ఉ॥ 10 నుండి సా॥ 4
అన్ని కేంద్రాలు [illegible] చేయబడును

RAVINDIAIN



మామిడి తోటలో
మల్లెల వేళలో
తుంటరి గాలిలో
వంటిగ నేనుంటే
సింగార మొగుడౌ
బంగారు బొమ్మా!
మనసు చేతికిచ్చి
ఏమండీ మనపెళ్ళెప్పుడంటే
ఆగమంటాను
తొందరపడగమంటాను!

తండ్రికి
భయపడే
కొడుకుగా. కృష్ణ
మిమ్మల్ని కడుపుబ్బ
నవ్విస్తాడు!

త్రిమూర్తి ప్రొడక్షన్సు వారి
అభిమానవతి

రేపల్లె మున్సిపాలిటీ
ప్రకటన

1965 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల చట్టములోని 81(2) సెక్షను ప్రొవిజన్ ననుసరించి ఇండ్ల పన్నులరేట్లు పెంపుదల చేయు ఉద్దేశ్యము గురించి ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది యేమనగా 1965 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘము చట్టములోని సెక్షను 81 ననుసరించి 7-3-75 తేది కౌన్సిల్ వారి తీర్మానము నెం. 217లో రేపల్లె పురపాలక సంఘమువారు ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల చట్టములోని షెడ్యూలు IX రూలు 12 ప్రకారం వసూలు చేయబడుచున్న ఇండ్ల పన్నుల రేట్లు యీ క్రింది షెడ్యూలులో చూపిన విధముగా పెంచి వసూలు చేయుటకు ఉద్దేశించియున్నారు. ఈ పన్నులరేట్ల పెంపుదల నిర్ణయము ప్రకటన తేదీనుండి ఒకమాసములోపు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల చట్టము ప్రకారము అభ్యంతరములు వున్నయెడల మున్సిపల్ కమీషనరు వారికి లిఖితపూర్వకముగా దాఖలు చేయవలయును. గడువులోగా వచ్చిన అభ్యంతరములు మాత్రమే పరిశీలించబడును.

షెడ్యూలు

(ప్రస్తుతము అమలులో వున్న పన్నుల రేట్లు)

అర్ధ సంవత్సరమునకు ఇండ్లు మరియు ఇతర కట్టడములు			1-4-1975 తేదీ నుండి పెంపుదల చేసిన రేట్లు	
జనరల్ పర్పస్	5%	(కాలము) ప్రతి అర్ధ సంవత్సరమునకు సంవత్సరపు అద్దె విలువలో	8%	(కాలము) ప్రతి అర్ధసంవత్సరమునకు సంవత్సర అద్దె విలువలో
లైటింగు టాక్సు	3%	డిటో	4%	డిటో
స్కావెంజింగు టాక్సు	[illegible]%	డిటో	[illegible]%	డిటో
మొత్తము	10%		మొత్తము [illegible]%	

1/7వ వంతు విద్యా పన్ను మరియు ప్రతి రూపాయి పన్నుమీద రూ 0.04 లైబ్రరీ సెస్సు అదనముగా వసూలు చేయబడును

(సం.) కె. బదరీనారాయణ
కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్
రేపల్లె మునిసిపాలిటీ
రేపల్లె తేది 7-3-75



టెక్స్‌మో ఇండస్ట్రీస్
జ్ఞానాంబికా మిల్స్‌పోస్టు • కోయంబత్తూరు 641029

పార్కు రోడ్, విజయవాడ-1.

VSK TI,701,TE.

నేటినుండి.....
శ్రీ విజయవాడ శ్రీనివాస లో..
70 వరోజు
శ్రీ లక్ష్మీనారాయణ ఫిలింస్
శ్రీ రామాంజనేయ యుద్ధం
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం బాపు
మాటలు ఎన్.ఎస్.మూర్తి
నిర్మాతలు పోట్లూరి వెంకటనారాయణరావు, ఎన్.బి.కె. ఉమామహేశ్వరరావు

సామ్యవాదంథా ప్రాముఖ్యత

బ్రెజ్నెవ్ ప్రసంగం

బుడాపెస్ట్, మార్చి 18

విభిన్న సామాజిక వ్యవస్థలుగల దేశాల మధ్య శాంతియుత సహజీవనం సహకారాలకు సోవియట్ యూనియన్ విశేష ప్రాముఖ్యం ఇస్తున్నదని సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి బ్రెజ్నెవ్ అన్నారు.

హంగరీ సోషలిస్టు వర్కర్స్ పార్టీ మహాసభలో ప్రసంగిస్తూ [illegible] సామ్యవాద [illegible] వంటి ప్రాధాన్యతను [illegible] ఉంచారు.

సోవియట్ యూనియన్ [illegible] దేశాలు ముడి పదార్థాల సరఫరా, ఇంధనం, [illegible] లాంటి ఆర్థిక సమస్యలను [illegible] పరిష్కరించుకొనేందుకు [illegible] యన్నారు.

యూరప్ భద్రతా మహాసభను త్వరగా ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నదని [illegible] ద్వారా ఒప్పందం దేశాలు [illegible] కృషి చేస్తున్నాయని బ్రెజ్నెవ్ అన్నారు.

హర్కాలి పిల్లలకు సోవియట్ లాండ్ నెహ్రూ అవార్డులు

హైదరాబాదు, మార్చి 19

గోల్కొండలోని కేంద్రీయ విద్యాలయంలో చదువుతున్న [illegible] కుమారి [illegible] సోవియట్ లాండ్ నెహ్రూ అవార్డులు మద్రాసులోని సోవియట్ దౌత్య కార్యాలయ సమాచారశాఖ విభాగ అధిపతి [illegible] ఈనెల 17న అందజేశారు.


వీనస్ మహీజా పిక్చర్స్
యశోద కృష్ణ
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: సి.హెచ్. ప్రకాశరావు
దర్శకత్వం: సి.యస్.రావు, B.A.(Lit)
నవయుగ
అవును! నేను రాక్షసుడనే! పూర్వజన్మలో సర్పాలో కాలను కల్లోల పరిచిన కాలనేమిని!
7 వ వారం
శ్రీనివాసుని కళ్యాణ రహస్యం ఏమిటి? చూడండి!

నేడే విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం!
తన కుటుంబం, భర్త మంచితనంతో వంచనకు బలియై పోగా అకుంఠిత దీక్షతో శ్రమించి పోరాడి విజయాన్ని సాధించిన ఒక ఉత్తమ ఇల్లాలిగాధ!
రవి ఆర్ట్ థియేటర్స్
భాగస్థులు
VEEKAV

దర్శకత్వం: ఎ.భీమ్‌సింగ్ నిర్మాతలు: సి.హెచ్.రాఘవరావు - కె.బసవయ్య మాటలు: భమిడిపాటి సంగీతం: కీ॥శే॥ ఎస్.పి.కోదండపాణి, ముత్తు
కెమెరా: విఠల్ కూర్పు: పాల్ దురైసింగం కళ: భాస్కరరాజు అసోసియేట్ డైరెక్టర్: రమణ సోల్ డిస్ట్రిబ్యూటర్స్: అనిత ప్రొడక్షన్ ఎంటర్‌ప్రైజస్ నవయుగ

* కృష్ణాజిల్లాకు హక్కుదార్లు: బి. నాగేశ్వరరావు & కో; - విజయవాడ; * తూర్పుగోదావరిజిల్లాకు హక్కుదార్లు: శ్రీ వెంకటరమణా పిక్చర్స్ - కాకినాడ.

విశాలాంధ్ర [illegible]